# దీపావళి ప్రత్యేక సంచిక

## మీ అభిమాన రచయిత(త్రు)లు

దీపావళికి ముందుగానే అన్ని హంగులతో, అనేకానేక ఆకర్షణలతో మీ అభిమాన రచయిత (త్రు)లు యద్దనపూడి సులోచనారాణి, పోల్కంపల్లి శాంతాదేవి, పవని నిర్మల ప్రభావతి, ఐ. వి. యస్. అచ్యుతవల్లి, వాసిరెడ్డి కాశీరత్నం, తురగా జానకీరాణి, ఆచంట శారదాదేవి, బీనాదేవీ, మాదిరెడ్డి సులోచన, డి. కామేశ్వరి, కొడవటిగంటి కుటుంబరావు, పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి, మధురాంతకం రాజారాం, యం. రామకోటి చలసాని ప్రసాదరావు, అవసరాల రామకృష్ణరావు, ద్విభాష్యం రాజేశ్వరరావు, చందు సోంబాబు, డి. వెంకట్రామయ్య, యర్రంశెట్టి శాయి, గణేష్ పాత్రో, శివల జగన్నాధరావు, వి. రాజారామ మోహనరావు, అరిగే రామారావు గొల్లపూడి మారుతీరావు, బలివాడ కాంతారావు, హితశ్రీ, భమిడిపాటి రామగోపాలం, పర్వతనేని గంగాధర రావు, త్రిపురనేని రమేష్, కొల్లి కుదురు రాజశేఖర రెడ్డి రచనలతో వెలువడుతుంది.

1972 దీపావళి ప్రత్యేక సంచిక సర్వాంగ సుందరంగా వెలువడుతూంది. మీ కాపీ నేడే రిజర్వు చేసుకోండి.

విడి ప్రతి వెల రూ 4/-

వివరాలకు :

మేనేజర్

''జ్యోతి''

7-ఎ, శివాజీస్ట్రీట్,

# తొలిమాట

మా పాఠకులకు, రచయిత (త్రు) లకూ, ఏజంట్లకు, ప్రకటనదారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాం.

* * *

డిశంబర్ సంచికనుంచే శ్రీ బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావుగారి 'మనిషి చేసిన మేలు' పెద్ద కథ ప్రారంభమవుతుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.

* * *

పాఠకుల ఆదరాభిమానాలు పొందిన శ్రీ యర్రంశెట్టి శాయిగారి 'హనీమూన్' పెద్ద కథ, డా॥ మహీధర నళినీమోహన్‌గారి 'తూనికలూ-కొలతలు' శీర్షిక ఈ సంచికతో ముగిశాయి.

# ఉత్తరాలు

ఎడిటర్ గార్కి—

అక్టోబర్ సంచిక చదివాను. 'సమర్థుడు' కథలో చివర నరసింహం నరరూప రాక్షసుడుగా గోచరించి నప్పటికి, తన సమర్థతను చూపించుకో గలిగాడు. నిజానికి పిరికివాడు ఎప్పుడూ చస్తాడు-చస్తుంటాడు అనే సూత్రం చావులో గోచరిస్తుంది. సినిమాలు చూసినంత మాత్రానికే. కన్నీళ్ళు కార్చినంత మాత్రానికే మనిషిలోని 'దయా' గుణం మరుగున పడదు. కన్నీళ్ళు కార్చే వారందరు దయాత్ములు కారు. 'పైడిపాల' గారి కథ మాతృత్వానికే మచ్చుతునక!

—గుంటుక వాసుదేవ్, బాంబే-25

* • *

అక్టోబర్ జ్యోతిలో శ్రీతురగా కృష్ణ మోహన్‌గారి 'తద్దినాల సుబ్బారావు' కథ చదివి పొట్ట చెక్కలయేలా నవ్వుకొన్నాను. రచన సాంతం ముగిశాక మరో రెండు పేజీలు....రచయిత వ్రాసేస్తే....ఆయన సొమ్మేం పోయిందనిపించింది—మనస్సులో! ఈ కథలో ప్రతి పేరా ఒక పెద్ద 'జోక్' అని చెప్పాలి! ఇంకా ఆర్. మాధవీలతగారి "పతిత అంటే ఎవరూ!" (సశేషం) లో విశేషం కల్పించింది! ఇంకా వి.రాజారామ మోహన్‌గారి 'నిజం' శ్రీ తిపురనేని రామ గోపాల్" చావు కథానికలు గూడా నాకు బాగానచ్చాయి. నెలనెలా శ్రీ చలసాని అందించే "కబుర్లు"లో మసాలాఘాటు బాగావస్తోంది! సంచిక చివరి పేజీలో కృష్ణవేణిగారు తెలియని రాచకీయా లెన్నిటినో తెల్పు తున్నారు. వారికి నా ప్రత్యేక అభివందనలు.

—వి. ఆర్. శేఖర్. చేబ్రోలు.

* • *

అక్టోబరు నెల జ్యోతి మాసపత్రిక చదివాను నాకు చాల నచ్చినది. మరో ప్రేమకథ నా హృదయానికి ఎంతో అంకితము చేసింది. పతిత అంటే ఎవరూ అనే కథ చాలా బాగా వున్నది. ఆర్. మాధవీలతకు నాయొక్క అభివందనములు తెల్పుచున్నాను. మూడో మనిషి సీరియల్ చాల ఆనందముగా వున్నది. కె. రామలక్ష్మికి నా యొక్క నమస్కారములు తెలుపగలరు. చావు అనే కథ చాల బాగుగా వున్నది. కబుర్లు చాల బాగుగా వున్నవి. మనుషులు మారాలి! చాల బాగుగా వున్నది. నా హృదయానికి ఎంతో బాధ కలిగించింది.

—బి. ఆర్. శివలింగం, కరీంనగర్

• * •

"సరాగమాల పాటల పోటీలు" చాలా సరదాగా, కుతూహలంగా, ప్రయోజ నాత్మకంగా వున్నాయి. సంగీత జ్ఞానమే లేని వారికూడా శాస్త్ర సంగీత గంధా న్నలముతోంది. వి. ఎ. కె. రంగారావుకీ "జ్యోతి"కీ ధన్యవాదాలు.

కార్టూన్లు క్రొత్తవిగా బాగుగావున్నాయి. గేయాలు మరీను. సీరియల్సు బిగువుగా వున్నాయి.

—మీరాప్రభు,
మద్రాసు-6

♦ ♦ ♦

అక్టోబర్ జ్యోతిలో "తద్దినాల సుబ్బా రావు కథ" మమ్మల్ని కడుపుబ్బ నవ్వించినది. పతిత అంటే ఎవరూ. గూర్చి ఆర్. మాధవీలతగారు చక్కగా వ్రాశారు. 'మూడో మనిషి' సీరియల్ చాలా ఇంట రెస్టింగ్‌గా సాగుతున్నది. "పనికిరాని పరిజ్ఞానం" ద్వారా మాకు తెలియనివి ఏవో తెలుసుకున్నాము.

—కె. హరిగోపాలకృష్ణ,
హైదరాబాదు-27.

♦ ♦ ♦

నేను ఇంతవరకు ఏ పత్రికలో 'సమర్థుడు' లాంటి కథ చదవ లేదు.చూళ్లేదు. క్రొత్త పంథాలో కథలు అందిస్తున్న "జ్యోతి"కి నా అభినందనలు.

—పూతి ఇల్లపరెడ్డి,
సికింద్రాబాద్-3

♦ ♦ ♦

అక్టోబరు "జ్యోతి" లోని "సమర్థుడు". "చావు" కథలు చదివిన తర్వాత నా అభిప్రాయం తెలుపక ఉండలేక వ్రాస్తున్నా. ప్రస్తుతము "సమర్థుడు" కథలోలాగ ఈ దేశములో ప్రతిచోట మనిషిని మనిషి పీక్కుతినే సంఘటనలు చూస్తున్నాము. ఈ స్వార్థం ఎప్పుడు నశిస్తుందో అప్పుడే సుఖశాంతులు ఈ దేశంలో చూస్తాము.

"నిజం" కధ చాలా ఇంటరెస్టుగా వుంది. "పతిత" ముందుగానే ఇంత ఆతృతగా ఉంటే ముందు ముందు ఇంకా బాగుంటుందని ఆశిస్తున్నా.

రామలక్ష్మిగారి "మూడో మనిషి". గణేష్‌పాత్రో సీరియల్ "మరో ప్రేమ కథ" జ్యోతికి వన్నెతెస్తున్నాయి.

"దీపావళి" సంచిక అన్నిటికంటే బాగుంటుందని ఎదురు చూస్తున్నా.

—కొత్తపల్లి గంగరాజు,
సిమిల్‌గూడా (కోరాపుట్.)

♦ ♦ ♦

అక్టోబరు నెల జ్యోతి "పాపం పసివాడు"లో రంగారావు ముఖచిత్రంతో అత్యంత రమణీయంగా వుంది "మరో ప్రేమ కథ" సీరియల్ చాలా ఇంట్రెస్ట్‌గా సాగుతూంది. "మూడో మనిషి" సీరియల్ క్రొత్తమలుపు తిరిగింది. కథలన్నీ చాలా బావున్నాయి. ముఖ్యంగా "తద్దినాల సుబ్బారావు", "సంస్కారం" "చావు" కథలు బావున్నాయి. ప్రత్యేక దీపావళి సంచికకోసం ఎదురు చూస్తున్నాము. జోక్సన్నీ బావున్నాయి.

—పుప్పాల చిట్టిసాయిబాబు, బాపట్ల.



ఆంధ్ర రాష్ట్రం కంటె ఎంతో చిన్నదైన ఉత్తర వియత్నాం. అమెరికాకు అయిదువేల మైళ్ళ దూరంలో వుంది. అది అమెరికాకు ఏ అపకారమూ చెయ్యలేదు. అయినా అమెరికా పదేళ్ళయి తన బలాన్నంతా ఉపయోగించి వియత్నాం మీద యుద్ధం చేస్తూంటే ప్రపంచమంతా తెల్లమొహం వేసుకు చూస్తూంది. తన స్వాతంత్ర్య పరిరక్షణకోసం వియత్‌నామ్ ప్రజలు ప్రాణాలకు తెగించి, ఎనలేని త్యాగాలు చేస్తూ అమెరికాలాంటి మహా శక్తిని ఎదిరించి నిలబడింది. దాని మిత్ర దేశాలు దానికి ఆయుధాలు ఆహారపదార్థాలు యివ్వడం మినహా ప్రత్యక్షంగా అమెరికాలాగా వచ్చి యుద్ధంలో పాల్గొనలేదు. అయినా వియత్‌నామ్ ధైర్యంగా నిలబడింది.

ఉత్తర వియత్‌నామ్ సేనలు, దక్షిణ వియత్‌నామ్ మీద దాడిజరుపడం మానే వరకూ అమెరికా ఉత్తర వియత్‌నామ్ మీద బాంబులు వేయడం, ఉత్తర వియత్‌నామ్ రేవులలో మైన్స్ వేయడం కొనసాగిస్తూందని అధ్యక్షుడు నిక్సన్ బస్తీమే సవాల్‌చేసి చెబుతున్నాడు. అరంగుళాల కత్తి పట్టుకుని నడిరోడ్డుమీద తిరిగే రౌడీని చూసి జనమంతా తిడతారు. కాని అందరికీ భయమే. ఎవరూ తెగించి ముందుకు రారు. కాని అమెరికా అనాగరికమైన రౌడీలా కాకుండా నాగరికమైన రౌడీలా మర్యాదగా మాట్లాడుతుంది. ఈ నాటి నాగరికమైన రాజకీయాలలో మాటలు మాత్రం మర్యాదగా వుంటే చాలు. చేతలెలా వున్నా ఫరవాలేదు. మాటలకీ చేతలకీ సంబంధం ఉండక్కర లేదు. ఎందుకంటే, అమెరికావారు వియత్‌నామ్ మీద బాంబులు వేస్తాం, వేస్తున్నాం, నిజమే. కాని మేము సైనిక శిబిరాలమీద, సైనిక లక్ష్యాల మీద మాత్రమే బాంబులు వేస్తున్నాం. అంటూ ధర్మ వచనాలు పలికారు. కాని ఆచరణలో మాత్రం అమాయకులూ నిరాయుధులూ అయిన సామాన్య ప్రజల మీద, వారి ఇళ్ళమీద పంటపొలాల మీద, పరిశ్రమలమీద బాంబుల వర్షం కురిపిస్తున్నారు. జన నష్టం కలిగిస్తు

న్నారు. ఇందుకు ఇటీవల ఉదాహరణ అమెరికన్ విమానాలు హనాయ్ నగరం మీదబాంబులు వెయ్యడం. ఈబాంబులుపడి ఫ్రెంచి రాయబార కార్యాలయం ధ్వంసమైంది. ఫ్రెంచి రాయబారి గాయపడ్డాడు. భారత రాయబార కార్యాలయానికి కూడా కొంత నష్టం కలిగింది. భారత ప్రభుత్వం యిందుకు నిరసన తెలియజేసింది కూడాను.

అయితే తమాషా ఏమిటంటే, అమెరికన్ రక్షణ మంత్రి లయార్డ్, ఫ్రెంచి రాయబార కార్యాలయం మీద పడిన బాంబులు అమెరికన్ బాంబులే అని కచ్చితంగా చెప్పలేమన్నారు. ఉత్తర వియత్నామ్ సేనలు పంపిన రాకెట్లు పడి ఆ భవనం ధ్వంసం అయి వుండవచ్చు అన్నారు. ఇంకోవేపు అమెరికన్ అధ్యక్షుడు నిక్సన్ ఫ్రెంచి ప్రభుత్వానికి క్షమాపణ తెలియజేశాడు. మరి ఉత్తర వియట్నామ్ రాకెట్లవల్ల ఫ్రెంచివారికి నష్టం జరిగితే అమెరికన్ అధ్యక్షుడు క్షమాపణ ఎందుకు చెప్పుకోవాలి? బాంబులు వేసింది అమెరికన్ విమానాలేననీ, అది పొరపాటు వల్ల కాక, కావాలని వేసిన బాంబులేననీ కెనేడియన్ టెలివిజన్ విలేఖరి వ్రాశాడు. ఇదంతా చూస్తే అమెరికన్ రక్షణ మంత్రి అబద్దమాడేడని అర్థం. అమెరికా బాంబులేస్తేనే సహించే ప్రపంచం అబద్ధలాడితే సహించలేదా?

♦ ♦ ♦

ఈ మధ్య కేంద్ర, రాష్ట్రీయ పోలీసు ప్రత్యేక శాఖోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి, పరిపాలనా యంత్రాంగంలో అవినీతి వ్యాపించిందనీ దానిని అరికట్టక పోయినట్లయితే అది జాతి జీవశక్తినే హరించివేసి, భావి తరాలకు కూడా హాని కలిగిస్తుందనీ అన్నారు. ప్రజలు అవినీతి పరులైన ఉద్యోగులను వెలి వెయ్యాలని సలహా యిచ్చారు.

ఈ సలహా ఎంతవరకు ఆచరణ సాధ్యమో తెలీదు సామాన్య మానవుడు లంచాలిస్తున్నాడంటే సరదాకు ఇవ్వడం లేదు. డబ్బు పోగొట్టుకోవడం సరదా అని చెప్పలేం. లంచం యివ్వక పోతే పని జరగదనీ కనీసం సకాలంలో జరగదనీ తెలిసి గత్యంతరం లేక లంచమిస్తున్నాడు. కాబట్టి ప్రజలకని ప్రయోజనం లేదు, ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించి, లంచగొండి ఉద్యోగులకు కఠిన శిక్ష విధించినట్లయితే పరిస్థితి మెరుగవుతుంది.


—కృష్ణవేణి

# నవ్య దీపావళి

ఇంటింట దీపాలు
ఇలను దరహాసాలు
కోటిప్రభలై వెలుగు
కొంగ్రొత్త రూపాలు
పుడమి పులకించేటి
పువ్వుల మతాబాలు
కాళరాత్రివిపట్టి
కబళించు జ్వాలలు ॥ఇంటింట॥
సంఘాన్ని పీడించు
దుష్టుల మదమ్మడచి
శాంతికాంతుల మునక
లాడేటి పండుగిది ॥ఇంటింట॥
నాటి నరకాసురులు
నేటి పరిపాలకులు
చెప్పేవి వేరైన
చేసేవి సరితూగు ॥ఇంటింట॥
మానవత్వమ్ము నే
ప్రమిదగా మలుచుకొని
సత్యమ్మునేపిండి
చమురుగా పోసుకొని
శాంతి. ధర్మం పేని
వత్తిగావించుకొని
ప్రేమ దీప్తిని పంచు
జ్యోతి వెలిగించాలి ॥ఇంటింట॥
కర్తవ్య నిర్వహణ
కార్య రంగమునందు
భారతీయులు మేరు
ధీరులై నిలవగా
కష్ట జీవుల శ్రమల
హారతుల వందించు
నవభారతావనికి
నవ్య దీపావళిది ॥ఇంటింట॥

—వి. తోలేటి.

# చలి-చీకటి-అబ్బాయి



వల్లూరి విజయకుమార్

రమా మహలుకి కాస్తంత దూరంలో రిక్షా ఆపాడు రంగడు. రాత్రిపదికావస్తున్నాది. మరికాస్సేపట్లో మొదటి ఆట విడిచిపెడతారు. రోడ్డుమీదజనం అట్టే లేరు. చలిగా వుంది.

రిక్షాలో ముణగ దీసుకొని కూర్చున్నాడు రంగడు. చలి కాలం ప్రారంభమయింది. బీడీ తాగితే బావుణ్ణు వెచ్చగా. బద్ధకంగా లేచి నిల్చున్నాడు. ఇందాక కాల్చి ఆర్పేసిన సగం

బీడీ ముక్క చెవిలోంచి తొంగి చూస్తోంది. అగ్గిపెట్టె కోసం చెయ్యి జేబులో తడుము లాడింది.

అగ్గిపెట్టెకి అగ్గిపుల్లకి పొత్తు కుదరడం కష్టంగా వుంది. అగ్గిపెట్టె నెమ్ము కుంది.

"ఛ ఎదవ సన్నాసి. దీనికేంరోగం" విసుక్కున్నాడు రంగడు. ఈసారి చిర చిరలాడింది అగ్గిపుల్ల? అగ్గిమంటలో రంగడి బీడీముక్క ఎర్రబడిగుప్పుమంది.

"అబ్బ! పానం చల్లగుంది" చల్లటి చలిలో రంగడి వేడి నిట్టూర్పు కలిసి పోయింది.

ఆట విడిచిపెట్టాక ఆఖరి బేరం చూసుకుని గుడిసెకెలిపోవాలి. అచ్చెమ్మ కూడు తినకుండా కూర్చునుంటుంది.

అచ్చెమ్మకోసం మూరెడు జాజిపూలు కొన్నాడు రంగడు. సీటుకింద పెట్టెలో తాటాకు పొట్లంలో దాచాడు దండని. చీకట్లో అచ్చెమ్మ కొప్పులో జాజులు ఘుమఘుమలాడితే చాలు. పావురాయిలా సందిట్లో ఒదిగిపోతుంది అచ్చెమ్మ.

"దానికి నేనంటే పాణం" అచ్చెమ్మ ఊహలు రంగడిని తొందర చేస్తున్నాయి. ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి

ఆటయిపో వచ్చినట్టుంది. హాల్లోంచి జెండాపాట వినిపిస్తున్నాది. ఈ లోగానే చాలా మంది వచ్చేస్తున్నారు గేటుతోసుకుని.

సినిమా పాతదవటంవల్ల జనం అట్టే లేరు.

రండి బాబూ...రండి. గేటు ముందు రిక్షావాళ్ళు గొణుగుతున్నారు గట్టిగా. అప్పుడప్పుడు ఇనప బెల్లుని తా[illegible]గి రంగు రంగు మనిపిస్తున్నారు.

"గరమ్ గరమ్ మసాలా అటుకులు గొంతు చించుకుంటున్నాడు బండివాడు అటుకుల కుప్పమీద బొగ్గులారిపోయిన చిల్లి కుండని యిటూ అటూ కదుపుతూ.

తనని దాటుకుపోతున్న వాళ్ళ వైపు ఆశగా చూస్తూ పిలుస్తున్నాడు రంగడు.

మరో రెండునిముషాల్లో వయసులో వున్న వోజంట గేటుదాటింది.

రండి బాబూ....రండి రిక్షావాళ్ళు పిలుస్తున్నారు. ఆ జంట మెల్లిగా. హుందాగా ముందుకి సాగిపోతున్నాది.

అబ్బాయికి మహావుంటే ఇరవై ఏళ్ళుంటాయి. బిగువయిన పాంటు....పంట్లంలో కూలిన బొమ్మల రంగుల చొక్కా.... ముక్కద్దాల మీద నల్లటిజుత్తు విరబోసుకుంది. అతని చెయ్యి ఆ అమ్మాయి చేతిని గట్టిగా పట్టుకుంది. మరో చెయ్యి అప్పుడప్పుడు జుత్తుని చెవుల మీదకినదుతున్నాది.

"భాస్కర్, చాలా అలస్యం అయి

పోయింది. ఇంట్లో యెదురు చూస్తుంటారు.''

అతను అవున్నట్టు తలూపాడు. "రిక్షాలో వెళ్దాం. విన్ను మీ ఇంటి దగ్గర దిగ పెట్టి నేను హాస్టల్‌కి వెళ్ళిపోతాను" అన్నాడు.

ఆ అమ్మాయి నవ్వింది. తననీ దాదాపు అతని వయస్సె బత్తాయి రంగు చీరె అదే రంగు జాకెట్టు

''ఏయ్ రిక్షా'' అతను పిలిచాడు.

''బాబూ''

అప్పుడే అతను రిక్షావాడి వునికొని గుర్తించినట్టు వులిక్కిపడ్డాడు.

''ఏం చిరాగా చూసాడు.

ఆ అమ్మాయి బిగదీసుకు కూర్చుంది రంగడికి దంతా అలవాటే.

మహారాజులు రిక్షా లెక్కి తిరుగుతాడు, ఎవరన్నా చూస్తే మాత్రం పితాకయి పోతారు.

అగ్గి పెట్టిస్పించండయ్యా ... లైటె

---

ప్రేమికురాలు ప్రక్కనున్నంతసేపూ తన మనస్సంతా ప్రేమ సామ్రాజ్యమయం అని వర్ణిస్తూ ఆమె దూరమవగానే పరాయి శరీరాలకోసం ప్రాకులాడేవాడూ ఒక ప్రేమికుడేనా? భర్తగా తన కర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించగలడు?!

---

"రండి బాబూ'' అవసరం లేకపోయినా సీటు దులిపాడు రంగడు.

''పద్మా, యెక్కు'' అన్నాడు భాస్కర్ బేరమాడకుండానే.

రంగడు రిక్షాకి టాప్ వేసాడు. విమ్ముకున్న గుడ్డలోంచి మెతక వాసన వేస్తున్నాది. భాస్కర్ చొక్కాకి పులుము కొన్న సెంటు గుబాళిస్తూంది.

అతను చిరాగ్గా జేబులోంచి సిగరెట్టు పెట్టె తీసాడు. అందులోవున్న ఒక్క సిగరెట్టూ అతని పెదాల కతుక్కుపోయించి. అగ్గిపుల్ల యెర్రబడింది.

లిగించుకోవాల రంగడి దోపిట్లో అగ్గిపుల్ల వెలిగింది. దీపం వెలిగించుకుంటూ వోరగా చూసాడు రంగడు. గూట్లో గువ్వల్లా కూర్చున్నారిద్దరూ. అతగాడి చెయ్యి ఆమె నడుంచుట్టూ బిగుసుకుంది. పక్కన మరో మనిషికి చోటొది లేపి అతడి నానుకుందా అమ్మాయి పల్లటి చీకట్లో వెచ్చగా.

రంగడు రిక్షాని నాలుగయిదడుగుల దూరంతోశాడు. దాంతోపాటే పరుగులాంటి అంగలు వేశాడు. కాస్త వేగం పుంజుకోగానే సీటుమీదున్నాడు రంగడు

హెచ్.... బెల్లు తంగుమంది. రోడ్డు మధ్యన వానన చూస్తున్న నల్లకుక్క కంయ్‌మంది. వెనక్కిచూస్తూ పక్కకి పరిగెత్తింది.

"గాంధీ చౌక్ వైపు పోనీ!"

రంగడు బేరం అడగనూ లేదు. అతను చెప్పనూ లేదు ఇలాంటి మారాజులతో బేరాలాడకూడదు. వాళ్ళే తోచి నంతిస్తారు. అది పుచ్చుకుంటే చాలు. సాధారణంగా మారాజులకి యెక్కువే యివ్వాలని తోస్తుంది.

రంగడికి తన సర్వీసులో యింత చక్కటి జంట నెక్కించుకున్నట్టు జ్ఞాపకం లేదు. రిక్షా వెనక చక్రానికి తగిలించిన రెండు మువ్వలు ఘల్లుమంటున్నాయి.

"పద్మా!" అస్పష్టంగా వినిపించింది రిక్షాలోంచి.

"ఊఁ...."

రంగడికి ఆ అమ్మాయి గొంతు వింటూంటే లచ్చమ్మ కంఠంలాగేవుంది.

లచ్చి కాస్త నల్లగుంటుంది కానీ ఈ పిల్లకెందులో తీసిపోద్ది....?"

అయితే తను?— అదే. ఆ అమ్మాయితో లచ్చిని పోల్చుకుంటే బాగానే వుంది రంగడికి. కానీ ఆ అమ్మాయి పక్కనున్న అబ్బాయితో తన్ని పోల్చుకుందుకే మనసొప్పడం లేదు.

చదువుకున్న బాబు.... రాజాలా వున్నాడు. ఆ పాంటూ షొక్కా అలా బోళ్ళు తొడిగితేనే అందం. అంతేగానీ...

రిక్షా నెమ్మదిగా సాగిపోతున్నది. వెన కాల కూచున్న యిద్దరూ తెగ కులుకు తున్నారు. గాజులు గల గల మంటూ మువ్వల శబ్దానికి పోటీపడుతున్నాయి.

రంగడు సరకాయించి వింటే వెచ్చని నిట్టూర్పుకూడా వినిపించేది!

"రోజూ ఇలాగే వుంటే ఎంతో బావుంటుంది కదూ బాస్కర్!"


"రోజూనా.... యిలాగే.... యిదే సినిమా చూస్తూ. ఇదే రిక్షాలో యిదే రోడ్డమ్మట వెళితే నాకు మాత్రం బావుం డదనుకో" భాస్కర్ నవ్వేశాడు.

పద్మ మరింత పక్కకి జరిగింది. "నువ్వు తియ్యగా మాట్లాడతావుభాస్కర్ నీ మాటలు వింటూంటే ఇంకా యింకా వినాలనిపిస్తుంది నాకు."

రంగడికి వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపిస్తూనే వున్నాయి.

పెళ్ళయిన కొత్తలో లచ్చమ్మ కూడా ఇలాగే అనేది. పల్లెటూరి లచ్చమ్మవొళ్ళో తలెట్టుకుని బస్తీకబుర్లు చెబుతూవుంటే రంగడికి హాయిగా వుండేది. వాడి మా టలు వింటున్న లచ్చమ్మ కళ్ళు చీకట్లో మిలమిల వెలిగే నక్షత్రాలనిపించేవి.

"మా వాళ్ళ నొప్పించి. నన్ను తొందరగా పెళ్ళి చేసుకో భాస్కర్.నిన్ను




విడిచి నే నెక్కువ కాలం వుండలేను.'' పద్మ అతడి చేతిని గట్టిగా పట్టుకుంది.

రంగడు ఆ క్షణంలో వెనుతిరిగి చూస్తే ఆ అమ్మాయి కళ్ళలో తరుక్కుమనే ఆశకనిపించేది. అతను వెనక్కి తిరగలేదు. వాళ్ళమాటలు వింటున్నాడు. అహ....అవే వినపడుతున్నాయి.

భాస్కర్ పెద్దగా నిట్టూర్చాడు. ''పద్మా నీ కెప్పుడూ తొందరే. యిప్పుడుమాత్రం నాదానివి కావా?''

రంగడికి జవాబు రుచించలేదు.పాపం ఆ అమ్మాయి అంతిదిగా అడుగుతుంటే యిదా జవాబు? 'అట్లాగే' అనొక్కమాటంటే ఆ పిల్లెంత సంతోషించుద్ది?

ఏదో. సదుకున్న బాబులు యిట్టాగే మాట్టాడతారు గాబోలు.

లచ్చమ్మ కూడా తనని గుడిసెకాడి యేపసెట్టు కింద యిలాగే అడిగింది. అప్పుడు తనిలాగే ఊకొట్టి వూరుక్కున్నాడా? లచ్చమ్మని బుజ్జగించాడు. సందిట్లోకి తీసుకుని ముద్దు పెట్టాడు. అమ్మతోడు లచ్చీ, నిన్ను కచ్చితంగా మనువాడతా. నా మాటనుకో' అంటూ లచ్చమ్మ చేతిలో వొట్టెయ్యలేదూ?...

''నా కెందుకో భయంగా వుంది భాస్కర్....'' పద్మ కంఠంలో వణుకు అస్పష్టంగా వుంది.

''ష్.... యెప్పటూ యిదే ఆలోచించ

కూడదు. బీ హేపీ ...'' భాస్కర్ నవ్వాడు. యీ యేశాదితో నా చదువయి పోతుందా. ఆ తర్వాత ఉద్యోగం దొరగ్గానే మా వాళ్ళతో చెప్పి....కొంతకాలం వోపిక పట్టాలి మరి....సమస్యని దూదిలా వూదే సాదతను తేలిగ్గా.

''నన్ను నువ్వు మాత్రం. చాలా అల్లరి పెట్టేస్తున్నావు పద్మా....యిప్పుడు తిన్నగా రూంకి వెళతానా. నిద్దర పట్టదే! ఊహూ....యెంత ప్రయత్నించినా నిద్ర పట్టదు. పోనీ చదువుకుందామని ప్రయత్నిస్తానుకో....అబ్బే లాభం లేదు. అప్పుడూ నీ ఆలోచనలే....భాస్కర్ తనెంతగా పద్మకోసం తపించి పోతున్నాడో వర్ణించాడు.

' బాగానే వుంది అబ్బాయిగారి సంగతి రూంకెళ్ళగానే నిద్రపోవటమా! చదుకోవాలి గానీ....చూడు భాస్కర్. నా కోసం ఈ వొక్క రెండు నెలలూ కష్టపడి చదివితే ఆ తర్వాత నే చెప్పుటూ నీ దాన్నేగా!

'ప్స్.''

రంగడు వులిక్కి పడ్డాడు. ఏమిటది? యేం జరిగింది?

''ష్. ఛీ'' యెంత సిగ్గులేదో పద్మ గుసగుస లాడుతున్నట్టన్నా రంగడీ చెవిలో పడ్డాయి గుసగుసలు.

ఆ అమ్మాయి కొంచెం పక్కకి జరిగినట్టుంది. రిక్షా కుదిపింది.

రంగడి వొళ్ళు జివ్వు మంది.

రిక్షా మరో రెండుగజాలు పరిగెత్తింది ఆనందంగా.

కీచుమంటూ బ్రేకు పడింది. రంగడు రిక్షా ఆగాడు. ఎవడో సైకిల్ మీద వెళ్తున్నాడు. యీల పాట సైకిల్‌తో పాటే కదులు తున్నాది.

''ఏమిటీ?'' రిక్షాలోంచి అతను తొంగి చూస్తాడు.

''రిక్షా చెయిన్ ఊడి పోయిందంతే.... ఒక్క నిముసంలో యేసేస్తాలెండి.'' రంగడు రిక్షా వెనక్కి వెళ్ళాడు.

''ఊ'' త్వరగా కానీ....అతను విసుక్కున్నాడు.

రంగడు చైను సరిగ్గా లాగి పళ్ళ చక్రం మీద పెట్టి రిక్షాని కాస్త ముందుకి తోసాడు, చైను గాడిలో పడింది.

పద్మ దాదాపు భాస్కర్ వొళ్ళో వాలిపోయింది. అతని చేతులు ఆమె నడుం చుటూ వున్నాయి ఆకగాడి ముఖం ఆమె చెంపలని తాకుతున్నట్టు లీలగా అనిపించింది రంగడికి.

సిగ్గుపడ్డాడు రంగడు.

జరజర పాకిపోయింది. రిక్షా...నల్లటి చీకట్లో....అదే రంగురోడ్డు మీద. ప్లాట్ ఫాం మీది ముష్టివాడి దగ్గుని దాటేసింది. లైటారి పోయిన దీపస్తంభానికి కట్టేసున్న గాడిద చెవులు రిక్కించి పక్కకి చూసింది.

''భాస్కర్ .... భాస్కర్ యిక్కడే దిగిపోతా. యీ పక్క సందులోనే మా యిల్లు!

రిక్షా మరికాస్త ముందుకి వెళ్ళి రోడ్డు పక్కగా ఆగింది.

రంగడు మెడతిప్పి వెనక్కిచూశాడు. భాస్కర్ చేతులచుట్టూవున్న ఆఅమ్మాయి నడుం దూరం జరిగింది.

''గుడ్‌నైట్ భాస్కర్!'' ఆమెకిందకి దిగిపోయింది.

అతను గట్టిగా ఆమె అర చెయ్యి నొక్కాడు. గుడ్‌నైట్.... స్వీట్ డ్రీమ్స్!

రిక్షా కదిలింది. ఇంకా గాంధీ చౌక్ రాలేదు. మరో పది నిమిషాలు! రంగడు గబగబా తొక్కుతున్నాడు.

మువ్వలు ఘల్లు ఘల్లు మంటున్నాయి. బిక్కు బిక్కుమంటూ వెలుగు తున్నది ముందున్న నూనె దీపం.

''ఏయ్!''

రంగడు వెనక్కు చూశాడు. రిక్షా లోంచి బాబు యెందుకో పిలుస్తున్నాడు. ఆ పిల్ల ఏదన్నా మర్చిపోయిందేమో! ఉహుం, కాదని తెలిసిపోయింది.

''చలిగా వుంది కదూ!'' అతను నవ్వాడు. ''పక్క సందులోకి పోనీ....''

"గాంధీచౌక్‌కి తిన్నగా యెల్లాలం డయ్యా" రంగడికి బోధపడలేదు.

"తెలుసులేరా.... యేదన్నా మంచి చోటుకి తీసుకెళ్ళు...."

రంగడు ఆశ్చర్యపోయాడు. రిక్షా నెమ్మదిగా కదులుతున్నది.

"బాబూ.... అంటే...."

"అదేరా.... మరో పావలా ఇస్తాలే. నచ్చితే రూపాయిస్తా. మాంఛి చోటుకు తీసుకెళ్ళు" అతను నవ్వాడు.

"ఆరే.... ఆపుతావేం?"

రిక్షా ఆగింది. రంగడు కిందకిదిగాడు అతనికి చాలా బాధగా వుంది. ఎందుకో మాత్రం అర్థంకావడం లేదు. అమాయకంగా ఇందాక రిక్షా దిగిపోయినమ్మాయి రూపం కళ్ళముందు మెదలింది. రిక్షాలో కూర్చున్నతను వికారంగా కనిపిస్తున్నాడు రంగడికి చీకట్లో.

"అట్టాంటివేం నాకు తెలవదు. నేనెప్పుడూ పోలేదులే."

రంగడి జవాబు అతనికి ఆవేశం తెప్పించింది.

"ఏయ్.... ఏమిటా జవాబు!" బింకంగా అరిచాడతను.

రంగడు టాప్ తీశేశాడు. మాట్లాడలేదు. జవాబు చెప్పలేదు. పైగుడ్డతో బరువుగా మొహం తుడుచుకున్నాడు.

"నా కిరాయ్ నాకిచ్చెయ్.... నే పోవాల!" రంగడి మాటల్లో విసుగు. అసహ్యత స్పష్టంగా వున్నాయి.

చలి.... చీకటి.... తనొక్కడు.... అతనికి భయంవేసింది. కిందకి దిగాడు. జేబులోంచి రూపాయనోటు బయటికి వచ్చింది.

""ఇట్లాగే తిన్నగా పడి యెల్లిపో.... యెవురన్నా కనబడితే...."

రంగడు విసుగ్గా బెల్లులాగాడు. రిక్షా కదిలింది.

చీకట్లో అతను మాత్రం మిగిలిపోయాడు.

"ఛీ. థూ" అంటూ పక్కకి వూసాడు రంగడు. ఎదవజనమ. ముదనష్టపోడు. బంగారంలాంటి పిల్లని మాయజేస్తున్నాడు పాడు జనమ!"

ఇంకా నయ్యం ఆ యెదవతో నన్ను పోల్చుకున్నాను కాదు' చిరాగ్గా తృప్తిపడ్డాడు రంగడు.

"లచ్చిమ్మ కూడుతినకుండా కూకోనుంటది. బేగెల్లాల."

రంగడి కళ్ళముందు అంతదూరంలో రెండు నల్లకుక్కలు ఒకదానివెంట ఒకటి పరుగెడుతున్నాయి.

"సీ తెరి.... కుక్కబతుకు" రంగడు తుపుక్కున ఉమ్మేశాడు. రిక్షా కడ్డంపడి పరిగెత్తాయి ఊరకుక్కలు.

# కబుర్లు

## చలసాని ప్రసాదరావు

సీరియల్ నవల అనగానే మన ప్రఖ్యాత రచయిత్రీమణులే గుర్తుకు వస్తున్నట్లు దీపావళి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది సత్యభామ!

శ్రీ కృష్ణుడిని ముప్పుతిప్పలూ పెట్టి చివరికి తలదన్నగల స్టేటస్ సంపాదించుకున్న ఆనాటి సత్యభామలాగే ఈనాటి మన సాహితీ రంగంలోని అపర సత్యభామలూ వారపత్రికల ద్వారా విజృంభించి మగ రచయితల్ని ఓ మూలకు నెట్టేసి తమ తమ కలాల విశ్వరూపాన్ని సహస్ర నవలా కిరణాల్తో ప్రసరింపజేసి పాఠక లోకం కళ్ళు జిగేల్మని, బుర్రలు దిమ్మ దిరిగి పోయేలా చేశారు.

ఈ నాటి పత్రికా ప్రపంచంలోని పెద్ద పీటలూ, సింహాసనాలూ అన్నీ సత్యభామలవే!

ఆనాడు సత్యభామ యుద్ధంలో అలసిపోయి మూర్ఛపోయిన శ్రీకృష్ణుడికి బాసటగా నరకాసురుడితో స్పెషల్ యుద్ధం చేసి వాడిని యమధర్మరాజుకు పెర్మనెంట్ గెస్ట్‌గా పంపేసింది.

నరకాసురుడు చీకటికి చిహ్నమనీ, వాడిని పైలోకానికి టపాకట్టించెయ్యటంతో ఆ చీకట్లు పటాపంచలై లోకమంతా నైట్‌క్లబ్బుల వెలుగులో మెరిసిపోయే న్యూయార్కు నగరంలా వెలిగిపోనారంభించిందనీ. అందుకే సదరు నరకాసుర్రావు తద్దినం ఏటాటా జరుపుకుంటూ దానికి ''దీపావళి'' అని ఓ ముద్దు పేరు తగిలించుకున్నామనీ మన పిలక పండితులు పురాణం చదువుతుంటారు.

సాహిత్య రంగంలోని మన అపర సత్యభామలు చేస్తున్న లోకోద్ధరణ కూడా దాదాపు ఇలాంటిదే!

సాహిత్య శ్రీకృష్ణులెల్లర్నా తెల్లకాగితాల్ని నలుపు చెయ్యటంలో అలసిపోయి దంచిందే దంచటం ఎలాగా అని దిక్కుతోచక చతికిల బడిన చారిత్రాత్మక క్షణాన్న మన సత్యభామలు కొంగులు బిగించి కలమె చలత్ ఖలీనముగ కదన రంగంలోకి దూకి విజృంభించారు.

పత్రికా ప్రభువులు కూడా ఈ నవ నారీ సాహితీ యోధుల సహకారంతో పాఠక ప్రపంచాన్ని మైకంలో ముంచి తేల్చి పత్రికా పాఠకుల, పాఠకురాండ్ర సంఖ్యను అమాంతంగా పెంచిపారేశారు.

తేడా ఏమంటే; అలనాటి సత్యభామ నరకాసురుడిని షలుసులోకి మిగలకుండా సఫాచేసేపి చీకట్లను పారద్రోలింది ఈనాటి సాహితీ సత్యభామల్లో ఏ ఒకరిద్దరో తప్ప మిగిలిన భామలంతరూ ఉన్న చీకటికి మరికాస్త జోడించి, దానికి ఏగిష్ఠాలు చెక్కి షోకుచేసి పాఠక మహాశయులను స్లీపింగ్ పిల్స్‌తో పనిలేకుండానే చల్లగా జోకొట్టి నిద్ర బుచ్చుతున్నారు అసంఖ్యాకంగా చదువరులను తయారు జేసి, వారినిలా బుజ్జగించి బుద్ధావతారాలుగా చేయగలుగుతున్న వీరి ప్రజ్ఞకు విజాళు లెత్తవలసిందే!

ఈనాటి మన సాహిత్య సత్యభామల్ని తిట్టుకొని మనం రచయితగానీ, క్రిటిక్కేళ్వరుడుగానీ లేడు. ఈ రచనలన్నీ పత్రికలూ, లైబ్రరీ బీరువాలూ నిండిపోయి మాలా గుర్తింపు పొందుతున్నాయని వీరంతా సంతోషిస్తుంటారు, అని ఇంకా దొరికితే సందర్భాల్లా "ఆధునికాంధ్ర సాహిత్య ప్రపంచములో రచయిత్రీమణుల ప్రాధాన్య విషాదము—నా విధము"అంటూ వ్యాసాలు కూడా రాసేస్తుంటారు.

నిజంగా ఇప్పుడు వారిలో ఎవరికి వారి కీర్తి ర్లయిన సత్యభామలంతా గర్వకారణమే. బహుశా వాళ్ళే ఖండనలూ, ముండనలూ పెంచుకుని వాళ్ళ దగ్గిర ఉండిపోయి కోసం "మేలనే భామా! సత్యభామా!" అని బతిమాలుకునే టక్కరి కృష్ణుడిపాత్రు చూసి ముసిముసిగా నవ్వుకునే సత్యభామలా నవ్వుకుంటూంటారేమో!

మన సాహితీరంగం ఈ సత్యభామలకు ఎంతైనా ఋణపడి ఉంది. సాహితీ కృష్ణులంతా ఆంగ్లసాహిత్యానికి తెలుగు వేషం వేసే మహత్కార్యంలో అలసిపోయిన సమయాన ఇచ్చి తెలుగు బెంగాలీ నవలల్ని అందించి మన కాలక్షేపానికి లోటు లేకుండా చేసిన ఘనత వీరికే దక్కవలసి ఉంది. ఒకప్పుడు మన లైబ్రరీల్లో రెండు బీరువాలుంటే అందులో ఒకటి సదా ఖాళీగా పడిఉండేది. సత్యభామల పుణ్యమా అని ఈనాడు ఒకటికి పదిబీర్వాలైనా చాలక—

కార్పెంటర్లకు గిరాకీ పెరిగిపోయింది. ప్రెస్సుల వాళ్ళకు, బైండర్లకు, ఆరిసులకు, పబ్లిషర్లకు తీరిక లేకుండా పోయింది.

సినిమా వాళ్ళు కథలు దొరకటం లేదని కలత చెందరూ! కోయంబత్తూరుకూ, కాశీకి పరుగెత్తుతూంటారు గానీ వాళ్ళు మన సత్యభామల దగ్గ నేర్చుకోవాల్సిందెంతేనా ఉంది. ఒకే కథను తిరగా బోర్లావేసి రకరకాల రుచుల్తో కొత్త కొత్తగా వండటంలో సత్యభామలది అందె వేసిన చేయి అని క్రిటిక్కేళ్వరులు సెలవిస్తూంటారు గదా! మరి మన సినిమా వాళ్ళకు కావాల్సింది కూడా సాక్షాత్తూ అలాంటి మేధావి సత్యభామల్ లాయి ఉండగా అయినా ఇంకా కథ కోసం పని పనిగెత్తనేల! పైగా ఈ మధ్య సినిమాలుగా వచ్చిన చెల్లా సత్యభామల నవలా సినిమాలన్నీ సక్సెస్ఫుల్ అయ్యాయి గదా!

పాఠకుల నాడిని సత్యభామలు గ్రహించినంతగా మరెవరూ అర్థం జేసుకుని వ్యాఖ్య చేసుకోలేదేమో! గిట్టని వాళ్లు అంటూంటారు గదా' "ఈ సత్యభామలు

రాసేదంతా వంటింటి సాహిత్యం ఆడంగుల వంటెంట్లో పొయ్యి ముందు కూర్చుని తీరగ్గా చదువుకునే బాపతు బీరకాయ పీచు సాహిత్యం" అని ఎంతనేతి బీరకాయలు నయినా కనీసం పీచు అయినా ఉంటుంది గదండీ! ఆ పీచు మీదే పాఠకుల మోజు ఎందుకు చూపు తున్నారని ఎవరూ అడగలేం! మగవాళ్ళ నవలల్లో ఆ మాత్రం పీచు కూడా లేదనా దీని తాత్పర్యం!

పోనీ. కనీసం ఆడంగుల చేత కూడా చదివించలేని సాహిత్యం తమది అని చెప్పుకోడానికేనా మన సాహిత్య శ్రీకృష్ణుల కుండాలి గదా అభిమానం! అలాంటపుడు ఈ పీచు సాహిత్యానికి బదులు తమ గుజ్జు సాహిత్యాన్ని ఈ అమాయక పాఠకుల చేత చదివించ గలిగేందుకు మన సాహితీ కృష్ణులంతా ఏం చేస్తున్నట్లు! సత్యభామల దౌర్జన్యాల్ని గురించి తిట్టుకుంటూ. వాపోతూ కూర్చోవడమేనా!

"నాది పీచు సాహిత్యం అయితే అవ్వగాక! నా పీచు నవలల్నే నా పాఠకులు పీచు మిఠాయిలా ఆస్వాదంగా తింటున్నపుడు ఏ క్రిటిక్కు ఏమని ఏడిస్తే నాకేం! చేతనయితే ఈ సాహితీ కృష్ణుడూ. క్రిటిక్ దుశ్శాసనులూ తమ పీచున్నర నవలల్ని తొక్కుడు లడ్డూల్లా పాఠకుల చేత మింగించేందుకు ప్రయత్నించ గూడదా! వాళ్ళా పని చేయగలిగితే నేనూ తొక్కుడు లడ్డూల్నే వండి వడ్డిద్దును గదా" అని సవాల్ చేసిందా మధ్య ఓ సత్యభామ!

నిజమే! పిపిమాల వాళ్ళు అంటూంటారు: "మమ్మల్నేం చెయ్య మన్నారయ్యా స్వామీ! ఆ లంగాలేవి డాన్సులూ. మూతి విరిగి ముక్కు బద్దలయ్యే ఫైటింగులూ ఉంటేనే మీరంతా చూస్తున్నారు గనుక మేం తీస్తున్నాం!" అని.

ఇది అక్షర లక్షలు చేసేమాట! చెత్త అంటే ఏమిటో బాగా గ్రహించాక. ఆ చెత్తను ఇహ తినలేని స్థితికి వచ్చాక గానీ ఏ అమాయకుడూ చెత్తను కాశీలో వదిలేసి చెత్త సన్యాసం పుచ్చుకోడు. అడపా దడపా అలా జరుగుతూండ బట్టే ఒక వెలుగు వెలిగిన గొప్ప సినిమావాళ్ళు చాలా మంది రెండోసారి కూడా వెలగబోయి ఆరిపోవటం.

అందుకని దమ్ముగల మన సాహితీ కృష్ణులెవరేనా పూనుకుని సత్యభామా సాహిత్యంలోని నిట్టూర్పులు. ఎగ బీప్పులు. కన్నీళ్ళ ప్రవాహాలు. హృదయం వేగటాలు. దీనంగా చూడటాలు ఇత్యాదులు పాఠకులకు భరించ రానివిగా తోచగల నవ సాహిత్యాన్ని వండి వడ్డిస్తే గానీ ఈ పరిస్థితి మారదు.

ఆ మాత్రం మార్పుగల సత్తాలేని శ్రీకృష్ణులు సత్యభామల్ని తిట్టుకుంటూ కూర్చోటం ఏమంత మగవస్తుల పని గాదు.

నల పాకాలకూ, భీమ పాకాలకూ సుప్రసిద్ధమయిన మన పుణ్యభూమిలో ఆ మాత్రం వంటచేసి పాఠకుల చేత తినిపించగల వాళ్ళు తప్పకుండా ఉంటారు. వాళ్ళే నవాలందు కుంటారేమో చూద్దాం.

ఈ పుణ్యభూమిలో ఏదీ అసంభవం కాదు గదా మరి.



కె. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)

వసంత పిల్లలని ఒకదారిన పెట్టడంలో కృతకృత్యురాలయింది. ఎంత పెంకిదైనా శాంతకూడా టీచరు చెప్పే పాఠాలు వింటుంది. వివి కుతూహలంగా హోమ్ వర్క్ చేస్తూంది. అది వసంత నేర్పరితనంలో వుంది. స్వామీజీ స్కూల్లో అనాధల మధ్య కలిసి మెలిసి తిరిగిన వసంతకి ఎలాంటి పిల్లలనైనా లొంగ దియ్యటం తెలుసు. సుందరికి మటుకు టీచరు దేవతే. కళ్ళతోనే ఆరాధిం చేస్తూ వుంటుంది వసంతని. అంతఅమాయకంగా ఉన్న దాన్ని ఒక్కసారేనా దగ్గరకు తీసుకోకుండా వుండలేదు వసంత. ఓ వారంరోజులు కొంచెం దూరం దూరంగా తిరిగినా శాంతకూడా టీచరుకిదగ్గరయింది. "టీచర్, మానాన్న లేరా!" అంటూ తండ్రి కబుర్లుచెప్పడం ఎక్కువ ఇష్టం శాంతకి. దాని మాటలు వింటేనే చాలు దానికి తండ్రి అంటే ఎంత ఆరాధనో ఎంత అభిమానమో తెలియడానికి సుందరి అలా కాదు. తండ్రిని చూడాలన్న తన కోర్కెని మనసులోనే దాచుకుంటుంది. హఠాత్తుగా ఏదైనా హారన్ వినిపించేసరికి ఆ చిన్నది కిటికీ

సీరియల్

దగ్గిరకి పరుగెత్తేతారు చూసి జాలిపడేది వసంత.

"ఎందుకంత ఆత్రం సుందరీ. నాన్న గారొస్తే యిక్కడికి రారా" అంది ఆ రోజా సుందరి పరుగెత్తడం చూచి.

"వస్తారు టీచర్. కాని నాన్నగారు కారుదిగుతూనే పైకి చూస్తారు. కిటికీలో నేను కనిపిస్తే చేయి వూపుతారు" అంది సుందరి. అంటూనే టీచర్ రండిరండి" అని ఇంత హడావిడిలోనూ వసంతచేయి పటుకు లాక్కెళ్ళింది సుందరి. అప్పుడే కారు తలుపు తెరచుకుని ఒక యువకుడు దిగుతుండడం కనిపించింది వసంతకి. చాలా పొడవుగా, హుందాగా వున్నాడా యన.

సుందరి చెప్పినట్టే పైకిచూశాడు?

"చూశారా? నే చెప్పలేదూ?" అంది సుందరి ఎంతో ఉత్సాహంతో చేయి ఊపుతూ.

"నాన్నగారొచ్చారు. నేను కిందికి వెడతాను" అంటూ బదులుకోసం చూడ కుండా పరుగెత్తింది.

వసంత ఇంకా ఆశ్చర్యంనుంచి తేరు కోకుండానే పైకి వచ్చారు సరస్వతమ్మ గారు,

కిటికీ దగ్గిరే నిలబడి వున్న వసంతని చూసి-

"అయితే నువ్వు చూశావన్నమాట! మెట్లమీంచి నీ శిష్యురాలు దరిదాపు నన్ను పడతోసింది. కిందికి పరుగెట్టే హడావి డిలో". అంటూ వసంత మంచంమీద కూర్చున్నారు.

"సుందరీ వాళ్ళ నాన్నగారొచ్చినట్టు న్నారు" అంటూ తనూ వచ్చి మంచం అంచున కూర్చుంది వసంత,

"అదే ఆ సంబరం! ఎంతసేపు-ఓ గంటో అరో వుండి మళ్ళీ తుర్‌మని పారి పోతాడు!" కొంచెం హేళన ధ్వనిస్తూ అన్నారు సరస్వతమ్మగారు.

"అక్కడ చాలా తీరని పనులు కాబోలు!" అంది వసంత సాధ్యమై నంత యధాలాపంగా.

"అయ్యోరాతా, పనా పాటా! ఉన్న కొంద్రకాస్త కాస్త అమ్ముతూవుండడం దాని ముఖాన పోస్తూ ఉండడమే పని అయితే, ఎక్కువ పనే అనాలి" అన్నారు నవ్వుతూ.

"అదా?" ఆశ్చర్యంగా అడిగింది వసంత.

ఓ క్షణం సేపు మాట జారేనా-అను కున్నారు సరస్వతమ్మగారు. కాని అన్న దానికి ఏదో బదులు చెప్పాలిగా. "చూడ మ్మాయి వసంతా. ఈ గొప్పవాళ్ళు చేసే పనులు అర్ధం పర్ధం లేనివి. అబ్బాయీ, ఏక్షేపంలా పెళ్ళి చేసుకోరా. ఎవరేనా సరే కళ్ళనద్దుకుని పిల్లనిస్తారూ ఆ తల్లీ నేను శతధా పోరామనుకో ఊహూ మొండిగా

కాదన్నాడు. యింకిలా పోరుతూ వుంటా యని కాబోలు యింటి పట్టున వుండకుండా ఆ పట్నంలోనే మకాం పెట్టాడు.'' అన్నారు.

'.అది సరే-యింతకీ ఆ అదెవరో చెప్పారు కాదు'' అంది కుతూహలంగా వసంత.

''అదేలే దానికో పేరూ ఊరూ కూడా ఎందుకు! చెడిపోయిన ముండ!'' కోపంగా పళ్ళు కొరుకుతూ అన్నారు సరస్వతమ్మ గారు. "నా దూరపు బంధువుల పిల్లొకతి వుంది. ఎంతో లక్షణంగా వుంటుంది. చేసు కుంటాడేమోనని ఎంతో ఆశపడ్డాను. ఇదంతా నా స్వార్థానికి అనుకుని ''నన్ని రకన పెట్టకండి పిన్నిగారూ! మీకూ, మీ కొడుక్కీ బ్రతికి వున్నంతకాలం ఏ లోటూ రానివ్వను. హాయిగా వుండండి. తినండి'' అన్నాడు. దీని వల్లో పడ్డాక యిక యింటి ధ్యాసే లేదనుకో నేనలా శాంతమ్మతో పోరుతూనే వుం టాను. కాని వెర్రి బాగులది గట్టిగా ఆ కొడుకున ఏమీ అనలేదు. నే నైతేనా!'' ఆగారు.

''ఏం చేసే వారేంటి!'' అడిగింది వసంత.

దాన్ని తరిమేసే దాన్ని బలవంతాన్నైనా ఒక గుది బండని కట్టి పడేసే దాన్ని! చచ్చినట్టు పొలం పుట్రా చూసుకుంటూ పడి వుండదుటమ్మా యి!''

''ఆ పెళ్ళాన్నుది లేపి వెళ్ళిపోతే!''

''అలా చెయ్యడు వాళ్ళమ్మ మనస్సు కష్ట పెట్టడు. ఎంతసేపూ దూరంగా ఏదో ఏడుస్తాడే గాని కొంప మీదకి రాడు. అందుకేగా ఆవిడగారు గట్టిగా పూను కోవాలి అంటాను'' ఇంకా ఆవిడ మాట ముగించకుండానే సుందరి పరుగున పైకి వచ్చింది. టీచర్ నానమ్మ పిలుస్తోంది. నాన్నగారు మీరడిగిన పుస్తకాలన్నీ తెచ్చే శారు! టీచరు చేయి పట్టుకుని లేపింది సుందరి.


''నే యివన్నీ చెప్పినట్టు మరిచిపో వసంతా'' రహస్యంగా అన్నారు సరస్వ తమ్మగారు.

ఆవిడని చూసి సుందరి మీ కోసం నానమ్మ చూస్తోంది అంది. అంతా కలసి కిందకి దిగారు.

వసంత పూర్తిగా దిగకుండా ఆఖరు మెట్టుమీద ఆగిపోయింది.

సోఫాలో కొడుకుపక్కన కూర్చున్న శాంతమ్మగారు ''రామ్మా వసంతా! మా అబ్బాయి నువ్వేదో పుస్తకాలూ అవీ కావాలన్నావట సుబ్బారావుతో. చూడు అన్నీ తెచ్చాడు'' అంటూ ఆహ్వానించింది.

వెంకట్రావు ఓసారి తలెత్తి వసం తని చూసి ఆశ్చర్యపోయాడు. పిల్లల టీచరంటే- అందులోనూ యింట్లోవుండ టానికి సిద్ధపడి వచ్చిందంటే ఏ మధ్య వయస్కురాలో అయివుంటుందను కొన్నాడు.



వసంతని చూస్తే అతగాడికి ఆశ్చర్య మేసింది.

"వసంతని స్వామీజీ పంపారు వచ్చిన దగ్గరనుంచీ నాకు పిలల బెంగ తీరిందనుకో బాబూ. చాలా మంచి పిల్ల" అంటూ కొడుక్కి పరిచయం చేశారు.

రెండు చేతులూ జోడించి నమస్కరించింది వసంత. ప్రతి నమస్కారం

చేస్తూ. "కూర్చోండి" అంటూ ఎదుటి సోఫా చూపించారు.

వసంత కూర్చోగానే ఆమె ప్రక్కనే చేరింది సుందరి.

"మీరు చాలా పెద్దలిప్టే వ్రాశారే" సంభాషణకి ఏదో ఉపక్రమించాలి అన్నట్టు అన్నాడు వెంట్రావు.

"అవును. మోడరన్ టీచింగ్ మెథడ్స్‌కి యిలాంటి పుస్తకాలన్నీ కావాలి" అంది వసంత.

"మీకిక్కడ అంతా సౌకర్యంగా ఉందా?"

"బాగుందండీ. నా కిక్కడేం లోటు లేదు. పిల్లలుకూడా మంచి వాళ్లు" అంది సుందరి తల నిమురుతూ.

"అమ్మాయి మంచిదని చెప్పాను కదు బాబూ! పిల్లలు ఒక్కక్షణం నా పక్క రావడం లేదు. వాళ్ళేమిటో వాళ్ళ టీచరేమిటో.... ఇదివరకు నూకాలుచేసే పనులన్నీ పాపం వసంత చేయవలసి వస్తూంది." నొచ్చుకున్నట్టు అన్నారు శాంతమ్మగారు.

"అయ్యో అలా మీరు మరీ నెత్తికెక్కించుకోకండి. ఈ డ్యూటీ చదువుచెప్పడం" అన్నాడు వెంకట్రావు.

"అది స్కూల్లో పనిచేస్తుంటే. కాని యిక్కడ అలాకుదరదు" అంది వసంత. సుందరిని మరింత దగ్గరగా తీసుకుంటూ. "అయినా రోజుకి నాలుగైదు గంటలు చదువు చెప్పి మిగతా టైమంతా వేమ మటుకు ఏం చేస్తాను. మీరలా అనుకో కూడదు" అంది.

"నిన్ను పంపి స్వామీజీ మాకు మేలు చేశారు వసంతా. ఏ చేతుల్లో వీళ్ళు పెరిగి పెద్దవాళ్ళయిపోతే- అదే చాలు నాకు" అన్నారు శాంతమ్మగారు.

"స్వామీజీ స్కూల్లోకూడా నా చుట్టూ ఎప్పుడూ వుండేది ఇలాంటి చిన్నవాళ్లే నండీ. అంచేత 'నాకేం కొత్తగా లేదు" అంటూ వసంత లేచి నిలబడింది.

"మీరు ఇప్పుడే వచ్చినట్టున్నారు. విశ్రాంతి తీసుకోండి" అంటూ సుందరి చెయ్యి అందుకుంది


"ఇంకిప్పుడు బయలుదేరిపోతే మళ్ళీ ఏ మధ్యాహ్నమో తేలుతాడు. ఇంటిపట్టున ఎక్కడుంటాడు" అన్నారు శాంతమ్మ గారు.

"మళ్ళీ యిహ రాత్రికి ప్రయాణం మామూలేగా" చెప్పారు సరస్వతమ్మ గారు.

తలెత్తి ఓసారి సరస్వతమ్మగారికేసి చూశాడు వెంకట్రావు.

ఆ వీక్షణంలో అతనికేసి చూపింది వసంత. తీక్షణంగా వున్న ఆ చూపుల వెనక ఎక్కడో చిన్న పోలిక గోచరిస్తూంది.

"హూ అమ్మకంటే మీరే నన్ను బాగా అర్థంచేసుకున్నారు" అన్నాడు నవ్వుతూ




వసంత పుస్తకాల పాకెట్ పట్టుకొని సుందరితోసహా మళ్ళీ మేడ మెట్లు కేపి నడిచింది. వెనక్కి తిరిగి చూడకపోయినా అందరిచూపులూ తనమీదేవున్నట్టుగ్రహించింది వసంత.

చదువుకునేగదిలో పిల్లలిద్దర్నీ కూర్చోపెట్టుకుని కొత్త పుస్తకాలు చూస్తుంది వసంత. పుస్తకాలతో పాటే రంగులూ, కుంచెలూ డ్రాయింగు కాగితాలూ కూడా రాపించింది. ఒక్కటికూడా మరిచి పోకుండా కొన్నట్టుంది సుబ్బారావుగారు..

"టీచర్, మా నాన్నని చూశారా?" శాంత అడిగింది. ఎందుకుచూడని యీ ప్రశ్నకి ఆశ్చర్యం వేసినా అది కనబడనీయకుండా నవ్వేస్తూ "చూశానే ఏం ఎందుకలా అడిగావు శాంతా?"

"మీకు భయం వెయ్యలేదూ?"

"భయమా? ఎందుకూ?" కుతూహలంగా అడిగింది.

"అందరూ భయపడతారు" అంది గర్వంగా.

"అలాగా" అనేసి ఊరుకొంది వసంత.

అంత చిన్నసమాధానం ఏంసంతృప్తికరంగా తోచలేదు శాంతికి.

"మా నాన్నగారు ఎంత గొప్పవారో తెలుసా? యీ వూరంతా మాదే!" గర్వంగా చెప్పింది.

"ఊహూఁ" అంది వసంత.

"అంతే. నాన్నగారికిష్టం లేకపోతే పొమ్మంటారు. పోయి తీరాలి. లేకుంటే చంపేస్తారు" అంది.

"చంపేస్తే మీ నాన్ననే పోలీసులు పట్టుకెళ్ళిపోతారు" అంది వసంత.

"పోలీసులనీ చంపేస్తారు నాన్నగారు" అంది శాంతి.

"సరేలే. మీ నాన్నగారి గొప్పకేం గాని లెక్కలు చేసుకుందాం రా" అంటూ లెక్కల పుస్తకాలు ముందు పరచింది. ఇద్దరికీ తలో లెక్క రాసి 'చెయ్యండి' అని తనో పుస్తకం తీసుకుంది. పుస్తకం చూస్తోందన్నమాటేగాని సరస్వతమ్మగారి మాటలు పదేపదే జ్ఞాపకానికి వస్తున్నాయి. నిజంగా రావుగారలాంటివారా? అన్న అనుమానం పీడించసాగింది. ఒక చౌకబారు ఆడదానికి బానిస అయిపోయినమగవాడు యింత బాధ్యతగా పిల్లలపుస్తకాలూ అవీ కొని తేగలడా? యింత ప్రేమగా పిల్లలతో కవిపెంచిన తల్లితో మసలకలడా? అసలంత హుందాగా తలెత్తుకు తిరగగలడా? ఒకే రకంగా ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయి.

"టీచర్ మీకూ పాఠం అర్ధంకాలేదా" చేయిపట్టి ఊపుతూ అడిగింది శాంతి.

ఉలిక్కిపడింది వసంత. ఆలోచనల అలలకి చెలియలికట్టవేసి నవ్వుతూ పిల్లదానికేసి తిరిగింది. "ఏంటమ్మా శాంతీ" అంది.

"అదే పుస్తకంలోకి చూస్తూ తెగ ఆలోచిస్తుంటేనూ, మీకూ పాఠం అర్ధంకాలేదేమో అనుకున్నాను!" అంది తిరిగి శాంతి.

"అలా ఏం కాదు శాంతీ. నేను మీకెలాంటి కథ చెప్పి మైమరపిద్దామా అని ఆలోచించుకుంటున్నాను" అంది వసంత.

తక్షణం సుందరి కూడా పుస్తకం మూసేసి వసంత దగ్గరగా జరిగింది. 'టీచర్' అంటూ ఆగిపోయింది.

"ఏమిటి సుందరీ?" అడిగింది వసంత.

"మనం మధ్యాహ్నం కబుర్లు చెప్పుకోవద్దు. అలా తోటలోకివెళ్ళి తిరుగుదాం. నాన్నగారు ఎలాగా వెడతారుట" అంది.

"నానమ్మగారి నడిగి చూస్తాలే" అంది వసంత. చేతులు సంతోషంగా తడుతూ "నే నెప్పుడో అడిగేశాను టీచర్. నానమ్మ మనం సరదాగా తినడానికి అన్నీ సిద్ధం చేయిస్తుంది. నూకాలొస్తుంది అవి పట్టుకుని. మనం హాయిగా వెళ్ళి ఆడుకోవచ్చు" అంది సుందరి.

"అయినా ఓసారి చెప్పివస్తాగానీ మీరింక వెళ్ళి హాయగా తిరగండి" అంటూ పుస్తకాలన్నీ సర్ది వాటి స్థలంలో పెట్టేసింది వసంత.

అప్పుడే టైము పన్నెండు కావస్తోంది. ఇంకో అరగంటలో భోజనాల టైమయిపోతుంది. ఇంకప్పుడు మాట్లాడ్డానికి వుండదని కిందకి శాంతమ్మగారి గదిలోకి వెళ్ళాలని బయలుదేరింది వసంత. మెట్ల

మీదే 'అమ్మాయిగారూ' అంటూ పై కొస్తూ నూకాలు ఎదురయింది.

''ఏమే, ఏమిటీ?'' అంది వసంత.

వసంత అంటే నూకాలుకి ఎంత ఇష్టమో దాని ముఖం చూస్తేనే తెలిసి పోతుంది. అది కళ్ళనిండుగా చూస్తుంది వసంతని. కవీసం చీర కొంగేసా ఓసారి ముట్టుకుని సరిచేస్తుంది.

''అమ్మాయిగారూ పెద్దమ్మగారోసారి మిమ్మల్ని రమ్మంటున్నారు'' అందిమెట్ల మీదే పక్కకి జరిగి. ''నేనూ కిందకే వస్తున్నాను పద'' అంటూ ముందుకు సాగింది వసంత.

శాంతమ్మగారి గదితలుపు జేర వేసి వుంది. లోపల ఎవరివో మాటలు విన్పి స్తున్నాయి. ''సరస్వతమ్మారు'' అంది రహస్యంగా నూకాలు. ముందు తానే వెళ్ళి తలుపు తోస్తూ అమ్మాయిగార్ని పిల్చుకొచ్చాను పెద్దమ్మగోర్యూ, అంటూ లోపలికెళ్ళింది. దాని వెనకే వసంతా వెళ్ళింది.

''నువ్వెళ్ళు సరస్వతమ్మా. పనిచూ సుకో'' అన్నారు శాంతమ్మగారు. ఎంత అక్కడే వుండాలని కుతూహలంగావున్నా శాంతమ్మ మాట విన్నాక అక్కడ్నుంచి కదలక తప్పలేదు సరస్వతమ్మకి. ముఖం ముడుచుకొని చిటచిటలాడుతూ బయటికి వెళ్ళిపోయింది.

''పిల్చారా?'' అంటూ శాంతమ్మగారి పక్కనే వున్న ఓ మోడామీద కూర్చుంది వసంత.

''అవునమ్మాయ్. కాసేపు మాటాడు దామనిపించింది. నీ పనేం చెడగొట్టలేదు కదా?'' అడిగారు.

''అబ్బే లేదండీ. నేనే అసలు మీ దగ్గ రకొస్తున్నాను. పిల్లలు మధ్యాహ్నం తోట లోకి వెడదాం అంటున్నారు. మిమ్మల్ని అడుగుదాం అని....''

''పిల్లలకి వాళ్ళ నాన్న వస్తే ఎంత సరదానో చూశావా? వాడొచ్చినప్పుడల్లా యింతే. వీళ్ళు తోటలోపడి ఆడుకుంటూ వుంటారు. వాడేమో అక్కడ పనులు చూసుకుంటాడు. మనకో చిన్న రెండు గదుల యిల్లుంది తోట మధ్య. చుట్టూ

---

రిఫ్రిజరేటర్

స్నేహితుడు: ఎప్పుడూ లేనిది యింత డబ్బు పెట్టి ఫ్రిజ్ కొన్నావేమిటీ?

లోభి; కరువుకాలం కదా. వండుకున్నది పదిరోజులు కూడా చెడకుండా వుంటుందనీ....

కృష్ణ, మద్రాసు.

వరండా అదీ బాగుంటుంది. ముందు గది ఆఫీసుగది చేసుకున్నారు. అక్కడికే వోతారు రైతులూ. అంతా. రాతా కోతా వ్యవహారం అంతా అక్కడే. అందుకే ఈ రోజు పిల్లలు అక్కడికి వోతాం అంటున్నారు.


''మరి మీ అబ్బాయిగారి పని చెడదా?'' అడిగింది అనుమానంగా—తీరా పిల్లలు గోలగా అరిచినా ఆడినా పాడినా కసిరితే తన మనస్సు చివుక్కుమంటుందని—వసంత భయం.

''అబ్బే అదేం లేదు. వాడి పనివాడిది. యిలాంటి పిల్లల అల్లరికి ఏం పట్టించుకోడు వాడు. చూడ్డానికి చాలా కోపిష్టిలా కన్పిస్తాడు కదూ?'' ఏమంటుందో వినాలన్న కుతూహలం ధ్వనించింది ఆవిడ కంఠంలో. "చీటికీ మాటికీ కోపం వచ్చే మనిషి అనిపించలేదు—మీ అబ్బాయి. అలాంటివారైతే-నేనడిగిన వాటితోపాటు యింకా ఎక్కువ రంగులూ అవీ తేరు పిల్లలకి'' అంది వసంత. ఆ క్షణంలోనే తనకు తానే గ్రహించుకుంది వసంత—తను యీ యింటి చుట్టూ యీ యిద్దరి పిల్లలచుట్టూ పెంచుకుంటూ వస్తున్న అభిమానపు సాలెగూటిలోకింకో ముఖ్యమైన వ్యక్తి ప్రవేశించాడని. ఆ గ్రహింపు ఆమెకే తత్తరపాటు కల్గించింది.

''వాడి మనస్సు వెన్నలాటిది వసంతా. వాడే యింటిపట్టున వుండి యీ వూళ్ళో పొలాల పనులు చూసుకుంటే ఎంత హాయిగా వుంటుందో వూహించలేవు నువ్వు. నేను కళ్ళారా చూసినదాన్ని కనక మళ్ళీ ఎప్పటికి అలాంటి రోజులు వస్తాయా అని ఆశపడిపోతూ వుంటాను. యిప్పటిదాకా నా ఆశ అత్యాసే చేశాడు నా బాబు!'' ఆమె కంఠస్వరం జీరవోయింది. ఓ క్షణం మౌనంగా వూరుకున్నారు. తిరిగి ఆవిడే ప్రారంభించారు. "అది వోవడం వాడిక యీ యిల్లు పట్టకుండా తిరగడం మొదలైంది. ఒకలాగ చూస్తే నేనూ సరస్వతమ్మా వాణ్ని అలా పారిపోయేలా చేశామేమో అనిపిస్తుంది నాకు వాడున్నా యిక్కడ లేకపోయినా పనులు చేసేవాళ్ళున్నారు. కాని లాలూచీలు చేసేవాళ్ళూ పేచీలు లేవదీసేవాళ్ళు కూడా వుంటారు. యజమాని దగ్గరలో లేకపోవడంతో వీళ్ళ జులుం ఎక్కువయిపోతుంది సహజమే కదా! చూడు వెంకన్న తాతనెలాచేశారో.'' నిట్టూర్చారావిడ.

''వెంకన్న తాత ఎవరు? మాకాలు కేపేనా అవుతాడా?'' అడిగింది వసంత.

''కాదా. వెంకన్న తాత కుటుంబీకులు తరతరాలుగా మా యింట సేద్యగాళ్ళు. ఆతరాల్లో వెంకన్న ఎన్నో తరంవాడో గాని యిప్పటికే అరవై దాటినవాడు. 'పొలం యింకేం చేస్తా నాకు కౌలుకియ్యి'' అని వాడిని సతాయించి చంపుతున్నాడా భూషణంగారు. బంగారం పండే పొలం. అంచేత వాడినెలాగేనా తొలగించి తను




అనుభవిద్దామనే గాని అయ్యో పాపం అనే ప్రశ్న లేదు భూషణంగారికి. యీ పేచీ చాలా రోజులుగా జరుగుతూంది. ఎప్పుడు అబ్బాయి వచ్చినా వెంకన్న తాత దొరుకుతాడేగానీ భూషణంగారు దొరకరు. ఆయనదంతా అదో తరహా. ఎదుటపడి పేచీపడ్డు. వెనకవెనక గోతులు తవ్వుతాడు. అబ్బాయెలాగా ఒకటో అరో రోజులకంటే యిక్కడ వుండి పంచాయితీ పెట్టడని ఆయన ధైర్యం" అన్నారు.

"అంతేమరి. అయినా మీ అబ్బాయి గార్ని ఎందుకిక్కడే వుండి పనులు చూసుకోమని మీరు చెప్పరు?" సూటిగా అడిగింది వసంత.

కొంచెం తడబడ్డారు శాంతమ్మగారు. వసంతకేసి కన్నార్పక ఓ క్షణం పరిశీలనగా చూశారు.

"అవునండీ. ఆయనగారిక్కడే వుండి యివన్నీ ఓసారి చక్కపెట్టవచ్చు కదా? మీరా పెద్దవారు. ఎన్నని చూసుకుంటారు? యింకెవరని చేస్తారు?" అంది వసంత. మంచంమీద చేతులు వెనక్కి ఆనుకుని కూర్చుంటూ దీర్ఘంగా నిట్టూర్చారు-శాంతమ్మగారు. ఆ నిట్టూర్పులో ఆవిడ నిస్పృహాయత అంతా గూడుకట్టుకుని వుందనిపించింది వసంతకి.

"నిజమేనమ్మాయి. అబ్బాయి యిక్కడే వుంటే ఎన్నో గొడవలు తగ్గుతాయి...." కాస్సేపు ఆగారు. ఆమె మనస్సులో సంశయం బయలుదేరినట్టుంది—ఆ పిల్లకి

యింటి సంగతులు ఎలా చెప్పాలని. అది గ్రహించిన వసంత చిన్నగా నవ్వింది.

"మీ సంకోచం నా కర్థం అయింది. కాని నేను వాళ్ళూ వాళ్ళూ చెప్తే అబద్ధాలూ, అర్ధనిజాలూ వినేకంటే మీరే చెప్పొచ్చుకదా?'' అంది.

కుతూహలంగా మంచంమీంచి ముందుకువంగి వసంత చేయి అందుకున్నారు శాంతమ్మగారు. "ఇందుకే నువ్వంటే నాకు యిష్టం ఏర్పడింది. ఎదుటి వాళ్ళ మనస్సుని అద్దంలో చూసినట్టు చెప్పేస్తావు!'' అన్నారు.

వసంత నవ్వుతూ ఆమె చెయ్యి తన రెండు చేతుల్లోకీ తీసుకొని ఓసారి నొక్కి వదిలిపెట్టింది.

"మా ఆశ్రమంలో స్వామీజీకి ఉన్నన్ని ఇబ్బందులు సామాన్యంగా ఏ గృహస్థుకూ వుండవు. ఆయన ఎంతో ఉత్సాహంగా ఎంతో గంభీరంగా యే ఇబ్బందీ లేనట్టు కనిపిస్తారు. నాలాంటి వారెవరైనా ఆ ప్రశాంతతకి వెనుక రగులుతున్న తుఫాను సంగతి అడిగితే మీలాగే 'ఎలా తెలిసింది వసంతా!' అంటూ ఆశ్చర్యపడి మనస్సు విప్పి కాస్త బరువు దించుకుంటారు. చూడండి, అయినవాళ్ళ మధ్యకూడా మీ మనస్సుని కట్టుదిట్టంచేసి వుంచుకోవడం ఎందుకు? నేను పరాయి దాన్ని కావచ్చు కాని నన్నలా మీరు చూడ్డంలేదు. నేనెవరో తెలియని పిల్లలి రోజునే "ఏమండీ యిల్లంతా వెదుకుతున్నారు! ఎందుకు? వారికి నాదగ్గర దాపరికం లేదు. మీరు పెద్దవాళ్ళు. పోనీనేను పైదాన్నని అనుకున్నా ఏ సరస్వతమ్మగారిచేతో అబ్బాయిగారికి చెప్పించండి. మీరే చెప్పాలి అని నా ఉద్దేశ్యం'' అంది గంభీరంగా వసంత.

"నీకు తెలియదమ్మాయి. ఈ ఇంట్లో నా మనస్సు విప్పి మాట్లాడకల ప్రాణి లేదు. అంతా అవకాశం దొరికితే- అదను చిక్కితే దెప్పుతారు. ఎత్తిపొడుస్తారు. లోకువ చేస్తారు. అంతేగాని పని జరగదు. అబ్బాయి నామాట కాదనడు. కాని అంతమాత్రంచేత వాడికి ఇష్టంలేని పని నేనెలా చెయ్యమనగలను చెప్పు. వాడీ యింట అడుగు అప్పి ఓపూట ఉండలేదు. వాడి జీవితం ఎడారిలా అయిపోయింది కొడుకు'' నిట్టూర్చారు.

"అందరి జీవితాలూ అప్పుడప్పుడూ ఎడారి అయిపోతాయి కాని వాటినలాగే సేద్యం చేస్తారా? నన్నే తీసుకోండి మా నాన్నగారు పోయాక నా జీవితంలో ధ్యేయం లేకుండా పోయింది. స్వామీజీ దానికో కొత్త దృక్పథం అలవరచలేదా?'' అంది వసంత.

"అది కొందరికే సాధ్యపడుతుంది తల్లీ, దానికి చాలా మనోబలం కావాలి. అది ఆడదానికి వుంటుంది. మగవాడికి అరుదు. విధి వక్రిస్తే బాధ్యతలనుంచి దూరంగా పారిపోవాలని చూస్తాడు మగ

వాడు. అదే ఆడదైతే ఆ బాధ్యతలే ఆమెని కట్టిపడేస్తాయి. అబ్బాయికి నేనేం చెప్పగలను చెప్పు? వాడంతట వాడే ఒక నాటికి గ్రహిస్తాడని ఎదురుచూస్తున్నాను'' అన్నారు శాంతాదేవిగారు.

''అమ్మా!'' అంటూ లోపలకు రాబోయి గుమ్మంలోనే నిలబడిపోయాడు రావుగారు.

''ఫరవాలేదు. వసంతే....రా....చాలా లేటై వచ్చావా?'' అడిగారు.

''ఆ స్నానం గట్రా అయింది. మళ్ళీ నేను హోలంకి వెడితే ఆలస్యం అయిపోయితుందని.... అన్నం పెడతావని.... నసిగేసారు రావుగారు.

ఆయన మొహ మంటావికి శాంతమ్మగారు వసంతా కూడా నవ్వేశారు.

''రా. భోజనం చేద్దువుగాని. వసంతా నువ్వు పిల్లల్ని పిల్చుకు రామ్మా... ఈ పూట అంతా కలిపి తిందురుగాని. సాయంత్రం ఎలాగా తోటకి అంటున్నారు'' అంటూ గదిదాటారు శాంతమ్మగారు.

ఆమె వెనకనే నడుస్తున్న వసంతకేసే చూస్తూ పక్కకి తప్పుకు నిలబడ్డారు వెంకట్రావుగారు. ఆయనకి వసంతలో ఏదో ప్రత్యేకత కన్పించింది. కాని అదేమిటని చెప్పలేకుండా వున్నారు.

వసంత మేడమీదకి వెళ్ళింది.

పిల్లలు హాయిగా తన మంచంమీద పడుకుని పుస్తకం చదువుకుంటున్నారు ఇద్దరూ ఒకే పుస్తకం పట్టుకుని వున్నారు.

పేజీ తిప్పేయపోతూన్న సుందరికి కేక వేసింది శాంతి ''ఉండవే నేనింకా చదవలేదు'' అని.

ఇంతల్లోకే వసంత వచ్చేసరికి ఇద్దరూ లేచారు. ''రండి యీవాళ అంతా కలిపి కిందెట భోజనం—మీ నాన్నగారు వచ్చారు కదూ?! విందు'' అంటూ సుందరి జడ సరిచేసింది.

ఇద్దరిచేతా ముఖం కడిగించింది.

''చూడండి. మీరు అల్లరిగా తిన కూడదు కంచాల చుట్టూ మెతుకులు పొయ్యకూడదు శుభ్రంగా చక్కగా కంచంలో ఏదీ పారవేయకుండా తినాలి. తెలిసిందా?'' అంది వసంత.

సుందరి అలాగే అంటూ తలూపింది.

''నాన్నగారికి కోపం రాదు టీచర్'' అంది శాంతి.

''నాన్నగారికి కోపంరానంత మాత్రాన ఏబ్రాసిగా వుండొచ్చేమిటి? నాన్నగారేమనుకుంటారు? ఛీ యీ టీచరు పిల్లలకి శుభ్రంకూడా నేర్పలేదు. పంపించెయ్ సుబ్బారావు. కొత్త టీచర్ని పెట్టు'' అంటారు'' అంది వసంత.

అమాంతం యిద్దరూ చెరో చెయ్యీ పట్టుకున్నారు. ''ఒద్దు. మాకు మీరే కావాలి టీచర్. ఒకవేళ నాన్నగారు వెళ్ళిపొమ్మన్నా నేను వెళ్ళను-అని చెప్పండి'' అంది అమాయకంగా సుందరి

సశేషం

# ఆకలి మంటలు!

మంటలు! మంటలు! భగభగ మంటలు!!
పేద కార్మికుల ఆకలి మంటలు!
కార్లలో, ఖరీదైన దుస్తుల్తో,
విలాసంగా తిరుగుతూ—అందాల రాజభవనాల్లో,
మధువుతో, నవవధువుల్తో ఖుషీ చేస్తూ—
పేదకార్మికుల సహకారంతో
నిత్య వినోదంగా జీవించే ధనిక భూస్వాములు
తీర్చరు-పేద కార్మికుల ఆకలి మంటలు!
ఆకలి మంటల్లో దహించుకపోయే—
మన పేద కార్మికులు
ఈ విలాస ధనిక భూస్వాముల కాళ్ళక్రింద నలిగిన శవాలా?
ఇదేనా? ధనిక భూస్వాముల సోదరభావం!
ఇదేనా? మన పవిత్ర లక్ష్యం!
దీనికి మార్గం లేదా!
పేద కార్మిక బ్రతుకు ఇంతేనా?
నిరాశతో నిత్య దరిద్ర్యంలో కృంగి కృశించాలా?
ఆకలి మంటల్లో ఆహుతై పోవాలా?
కాదు - కాకూడదు!
గంజినీళ్ళతోనన్నా జీవించాలి!
ఆకలి మంటల్తో అలమటించకూడదీ కార్మికపేదలు.
రావాలి! పేదకార్మికుల్లో నవచైతన్యం!
కావాలి ఐక్యం!
దేశానికి వెన్నెముకవంటి పేదకార్మిక సోదరులంతా!
పోవాలి! ఈ పేద కార్మికుల ఆకలి మంటలు!
కోరాలి మనం!
పేద కార్మికులకు శుభోదయం!

—కె. వి. నాగేశ్వరరావు.



మంత్రిగడ సూర్యప్రకాశరావు

"పెద బాబూ! హాస్పిటల్‌కు వెళ్తావురా, మధ్యాహ్నం భోజనం పట్టుకు వెళ్ళాలి," మేడ మెట్లు ఎక్కబోతున్న కొడుకును అడిగింది జానకమ్మ.

"అమ్మా! ఈ పూట పొండు

కియ్యవే, నాకు పనుంది" అన్నాడు విసుగ్గా.

"ఏం పద్మా! ఎంత అర ఘంటలో వెళ్ళి వచ్చెయ్యొచ్చు సైకిల్ మీద వెళ్తే" అంది బ్రతిమాలుతున్న ధోరణిలో.

"అబ్బ! సైకిల్ మీద వెళ్తే ఎండే! ఇంత ఎండలో. అంతదూరం సైకిల్ తొక్కుకుంటూ వెళ్ళాలి. పాండుగాడేం చేస్తున్నాడు. వాడ్నెళ్ళమను. ఒరేపాండూ వెళ్ళరా" తమ్ముడికి పురమాయించాడు పెదబాబు.

"నేను ప్రొద్దున్న టిఫిన్ తీసుకెళ్లాను ఈ పూటనువెళ్ళకూడదేంటి? నేనే కవి పిస్తాను అందరికీ" అన్నాడు విసురుగా పాండు.

"నేనిప్పుడు వెళ్ళలేను...ఎవరెళ్తారో వెళ్ళండి నాకిప్పుడు అర్జంటు పనుంది." అని చెప్పులు టకటక లాడించుకుంటూ మేడ మీదకు వెళ్ళిపోయాడు పెదబాబు.

కొడుకుల ధోరణికి నిర్ఘాంతపోయింది జానకమ్మ? కాస్సేపట్లో తేరుకుని "ఒరే చిన్నా ఎలాగూ ఇప్పుడే వచ్చేంతూ అయి పోయింది. ప్రొద్దునవ [illegible] రొట్టితిని పొద్దున్నగాను ఇప్పటివరకు అలా ఆకలి తో ఉండాలి. పోనీ ఒక్కసారికి మళ్ళీ వెళ్ళొచ్చెయ్యరా" అంది బ్రతిమాలుతూ.

"అమ్మా! ఏంటీ రోజూ నన్నే వెళ్ళ మంటావు. ఇంకెవరూ దొరకలేదుకాబోలు పోనీ ఈ పూట అక్కడ పేకాడుకుంటున్న వాళ్లలో ఏ ఒక్కర్నయినా వెళ్ళమన కూడదూ వాళ్లెందు కొచ్చారమ్మా నాన్నకు జబ్బుగా ఉందనేకదా చూడ్డానికి కొచ్చారు. మాత్రం సాయం చెయ్యలేరా?"

"నెమ్మదిగా మాట్లాడరా వాళ్ళకు విని పిస్తుంది. వాళ్ళంతా చుట్టం చూపుగా వచ్చిన వాళ్లు, వాళ్ళను ఆ పని చెయ్య మని ఎలాపురమాయించేది చెప్పు వాళ్ళకు వాళ్ళు తెలుసుకొని చెయ్యాలిగాని మనం చెప్తామా?" అంది.

"నే నిప్పుడే వెళ్ళలేనమ్మా. నాకు ముఖం తిరుగుతున్నది. నిన్నంతా నిద్ర లేదు. నాకు నిద్రొస్తున్నాది నన్నేం అన కమ్మా!" అంటూ తన గదిలోకి వెళ్ళి పోయాడు పాండు.

"వెధవా!నిద్రొస్తున్నదా! సెకండ్ షో సినిమాలకు వెళ్ళడానికి నిద్ర రాదుగాని ఏదైనా పని చెప్తే మాత్రం నిద్రొస్తుంది" గొణుక్కుంది జానకమ్మ. కొడుకుల ధోర ణికి ఆమె మనస్సు గాయపడింది.

"ఈ వెధవలకోసమా తామింత శ్రమ పడింది. వీళ్ళ చదువులకోసం వీళ్ళ బాగోగుల కోసం తమ కోరికల్ని చంపు కుని, సుఖాలకు దూరమయి వాళ్ళకు కష్ట మన్నది తెలియకుండ గడుపుకొస్తుంటే వీళ్ళు కొంచమైనా బాధ్యత లేకుండ వ్యవ

హరిస్తున్నారు. హాస్పిటల్లో ఉన్న తండ్రికి భోజనం పట్టుకెళ్ళమంటే వీళ్ళకు విసు గొచ్చింది అర్జంటు పనులు అడ్డొ చ్చాయి. అనుకుంది బాధపడింది.

'పోనీ తన అన్నకొడుకు రామాన్ని వెళ్ళమంటే' అనుకొంది. ''రామం''అని పిల్చింది.

ప్రక్క గదిలోనుండి "వస్తున్నా నత్తా'' అంటూ వస్తున్న రామం అడుగు చప్పుడు వినిపించింది. కాని....ఆ అడు గులు గుమ్మం దాటి రాలేదు.

''మావయ్య కా హాస్పిటలు త్రోవ సరిగ్గా తెలీదత్తా'' అన్నాడు తడుముకో కుండా.

''అఫ్జల్‌గంజి జంక్షన్ వద్ద బస్ దిగి ముందుకు నాలుగడుగులు వేస్తే ఎదురు గానే కనిపిస్తుంది ఉస్మానియా హాస్పిటల్ అవును మొన్న సాయంత్రం మాతో హాస్పిటల్‌కు నువ్వు వచ్చావు కదురా? తెలీదంటావేం?'' అంది.

''నాకు వంట్లో బాగు లేదత్తా....జ్వరం వచ్చినట్లుంది. నాన్నను పిలుస్తానుండు.'' అని పాఠం అప్పచెప్పినట్లు చెప్పి వెళ్ళి

---

నిజమైన బంధువులెవరో ఆపద సమయంలోనే తెలిసివస్తుంది.

ఆత్మీయునిగా ఆదుకొన్న ఆదర్శవంతుడే నిజమైన ఆత్మబంధువు.

---

''ఎక్కడికిరా వెధవా అంత పరుగు మీద వెళ్తున్నావు కేరీజులు మోసుకు తిరుగు తావా?'' ఏమిటి?'' తలుపు ప్రక్క నుండి వదిన కామాక్షి. మాటలు వినిపిం చాయి అస్పష్టంగా.

''రామం'' అని మళ్ళీ పిల్చింది జానకమ్మ

తల్లి ఏదో హిత బోధ చేసి పంపి నట్లుంది. "ఏమత్తా'' అంటూ వచ్చాడు.

''మావయ్యకు కేరీజీ పట్టుకెళ్తావురా?'' అంది

పోయాడు.

జానకమ్మ నిర్ఘాంతపోయింది. 'ఇంత వరకూ అతతో కేరమ్సు ఆడాడు ఇప్పుడు వీడికి జ్వరం వచ్చిందా? తల్లి ఏదో హిత బోధ చేయగానే వంకలుపెట్టి తప్పించుకున్నాడు.' అనుకుంది. ఆ క్షణంలో జానకమ్మకు రామం మీద, తన వదిన మీద ఎంతో కోపం వచ్చింది. 'తన కూతురికి ఇలాంటి మొగుడు ఇలాంటి అత్త దొరికితే ఇక చెప్పక్క ర్లేదు. అవసరాలు వచ్చినప్పుడు మాత్రం తీపికబుర్లు ఆడతారు తీరా ఆ అవసరం

తీరిపోగానే అంటే ముట్టనట్టుంటారు. తన కూతురు లతనేమో వీడికివ్వాలట దగ్గరవాళ్ళం కదాని కట్నం పదివేలే ఇచ్చినా సరే చేసుకుంటారట. ఇప్పుడు వీడికి పిల్లనివ్వాలనే కూర్చున్నాం. బోడి గాడు. అడ్డగాడిదలా ఉండి అమ్మకొంగు పట్టుకొని తిరుగుతాడు. ఆవిడగారేమో పెద్ద లీడర్‌లా కబుర్లు చెపుతుంది.'

ఆలోచనకంత రాయంగా "ఏవమ్మా పిలిచావట" అంటూ వచ్చాడు పెద్దన్నయ్య ప్రసాదరావు చేతిలో పేక ముక్కలతో.

"ఆ....ఏమీ లేదురా....బావగారికి కేరీజీ పట్టుకెళ్ళడానికని...." అంటూ నసిగింది.

"కేరీజీ పట్టుకెళ్ళడానికా....హారి ఇంకేదో కొంపలు మునిగిపోయే పనేమో అనుకుని వచ్చాన్నేను. ఈ మాత్రం దాని కోసం నా సలహా... కావాలా....ఇలాగైతే ఎలాగమ్మా...అవును ఇంట్లో ఉన్న గుంటవెధవ లందరు ఏమయ్యారు. పెదబాబు....చినబాబు ఏరీ? చినబాబూ.... చినబాబూ" అంటూ పిలిచాడు.

"చినబాబుకు వంట్లో బాగులేదట" అంది నెమ్మదిగా.

"వంట్లో బాగులేదూ....వెధవకి.... అంతా వేషాలు....సినిమా కంటేమాత్రం టంగుమని గంటకొట్టి నట్టు లేచికూర్చుంటాడు. ఏదైనా పనిచెప్తే మాత్రం జ్వరాలొస్తాయి" కోపంగా ఇంకా ఏదో అనబోయాడు.

"రామం కూడ అలాగే అన్నాడ్రా వంట్లో బాగాలేదని" అంది


"అవునే నిజంగా వాడికి వంట్లో బాగు లేదు. ఇందాకట్నుంచి కడుపు నొప్పితో బాధపడ్తున్నాడు. ఆ వెధవని డాక్టరు దగ్గరకు తీసికెళ్ళి చూపించడానిక్కూడ నాకు తీరికవడం లేదు" అన్నాడు ఎంతో బాధ పడ్తున్న వాడిలా ముఖం పెట్టి.

"ఏమిటీ? నీకు తీరికుండడం లేదా?" అంటూ చేతిలోని పేకముక్కల వైపు చూసింది.

"వాడికి కడుపునొప్పి కాదురా.... జ్వరం అని చెప్పాడు" అంది.

"ఆఁ ఆ. జ్వరమే కాబోలు కడుపు పట్టుకొని బాధపడుతుంటే కడుపు నొప్పి అనుకున్నాను. ఆ.... వస్తాను.... నా రౌండ్ వచ్చేసినట్టుంది" అంటూ వెళ్ళిపోయాడు.

వెళుతున్న ప్రసాదరావు వైపు చూస్తున్న జానకమ్మకు అసహ్యం వేసింది. "ఈ లాయరుగార్ని సలహా అడగటానికి పిలిచాననుకున్నాడు కాబోలు. బావగారికి భోజనం తీసుకెళ్ళి ఇవ్వటానికి నామోషీ వేసింది కాని బావ యింట్లో నెలలతరబడి పెళ్ళాం పిల్లలతో తిని కూర్చోడానికి మాత్రం నామోషీ లేదు" అనుకుంది




ప్రసాదరావెళ్ళి పేకాడుతున్న వాళ్ళతో ఏదో చెప్పాడు కాబోలు "నేను మేట్నీకి వెళ్ళేటప్పుడు తీసుకెడతాను ఉంచొదినా" అంటూ వచ్చాడు మరది రాజారావు.

వచ్చినవాడు ఊరుకోకుండా చిన్న ఉపన్యాసం ప్రారంభించాడు.

"ఎవడికీ బొత్తిగా హ్యూమేనిటీ, కర్టసీ లేకుండాపోతోంది. అవతల జబ్బుమనిషి ఆకలితో హాస్పిటల్లోవుంది. భోజనం తీసుకెళ్ళి యివ్వటానికి ఎవరికీ తీరికలేనంత పనుల్లో వున్నారు. ఒకడికేమో జ్వరం, మరొకడికేమో కడుపు నొప్పి. ఇంకొకడికి అర్జంటు పని. ఆ తర్వాత ఇంకొకడికి పెళ్ళాంతో కబుర్లు చెప్పుకుంటూ కూచోడం, పేకాట ఆడటం తప్పని సరి, ఇలా వున్నారు అందరూ. అలా ఉంచొదినా నేను సరిగ్గా రెండుగంటలకొస్తాను కేరేజీ తీసుకెళ్ళి అన్నయ్యకిచ్చేసి అలా మేట్నీకి ఏ సినిమాకన్నా పోతాను"

"అదికాదయ్యా! ప్రొద్దున్నగా ఆయన టిఫిన్ తిని ఇప్పటివరకూ అలా ఉండిపోయారు. ఇప్పటికే చాలా ఆలస్యమయింది. బాబ్బాబూ ఒక్కసారి వినదు అలా వెళ్ళి వచ్చెయ్యి" బ్రతిమాలింది.

రాజారావు నవ్వాడు "ఏమిటీ వదినా నీ చాదస్తం. కొంపలు మునిగిపోతున్నట్లు ఎంటా గాభరా? అసలు రోగంతో ఉన్న వాళ్ళను కొంచెం ఆకలితోనే ఉంచాలి. వాళ్ళకు తిండికూడ ఆరారగానే పెట్టాలి. లేకపోతే రోగానికి బలంవస్తుందట. మరి జ్వరం వచ్చిన వాళ్ళకు లంఖనాలు

ఎందుకు పెడతారనుకున్నావ్. అది అలా ఉంచు నే వచ్చి తీసుకెల్తాగా'' నమ్మకంగా చెప్పి గదివైపు తిరిగాడు.

''పోన్లే నాయనా! నువ్వు తీసుకెళ్లొద్దులే.... ఆయనకు ఆకలి అని నేనంటూంటే నువ్వేమో ఆరారగా పెట్టాలి అంటావు. నీ పనేదో నువ్వు చూసుకో! వెళ్లేటప్పుడు ఆ వెంకటేశంగాడిని ఒకసారి నేను రమ్మన్నానని చెప్పు'' అంది జానకమ్మ.

వెంకటేశం వచ్చాడు హడావిడిగా. ''ఏం పిన్నీ అర్జంటుగా రమ్మని పిలిచావట. నిజంగా అంత అర్జంటా.... నేను మంచి మూడ్‌లో కథ రాస్తున్న సమయంలోనే పిలిచావు. వేగంగా చెప్పెయ్ పిన్నీ అలకించి వెళ్ళిపోవాలి'' అన్నాడు కమెడియన్ పోజులో నిలబడి.

''హాస్పిటల్‌కు వెళ్ళాలిరా....''

''షాస్పిటల్‌కా.... నేనా? నేను హాస్పిటల్‌కు వెడితే చూసినవాళ్ళు ఏమనుకుంటారు? వీడికేం జబ్బు! జరవా! అనిఅనుకోరూ? అబ్బ నాకు సిగ్గేస్తుంది నేవెళ్ను'' గారాబంగా అన్నాడు.

''అబ్బ! డ్రామాలు వెయ్యకురా. మామయ్యకు కేరేజీ తీసుకెళతావని పిలిచాను'' అంది.

''నేనా! కేరేజీ పట్టుకెల్లాలా.... కేరేజీ పట్టుకెల్లటం అంత అర్జంటా ఏంటి పిన్నీ నువ్వుకూడి జోక్స్ వేస్తున్నావు.''

''చిన్నాన్నకు భోజనంరా.... ఇప్పటికే బాగా ఆలస్యం అయిపోయింది.''

''కేరేజీ పట్టుకెళ్లాలని నాక్కూడ ఉందనుకో. కాని నా పర్సనాలిటీ చూడు పిన్నీ... నేను కేరేజీ మొయ్యలేనే. స్కూలు పుస్తకాలు పట్టుకెళ్ళడానికే నాకు ఆయాసం వస్తుంది. అయినా నేను జబ్బు మనుషుల్ని చూడకూడదట. చూస్తే నాకు మొకం తిరుగుతుందట. అందుకే మొన్న మా అమ్మా నాన్నా ఆస్పిటలుకి వెళ్ళినప్పుడు నన్ను తీసుకెళ్ళలేదు. అదీ కాక నేనిప్పుడు బజ్జుంటేనే మా నాన్న రాత్రి సినిమాకు తీసుకెళతానన్నాడు. లేకపోతే నేను సినిమాలో నిద్రపోతానట. నే వెల్తా పిన్నీ.... అనవసరంగా నా మూడ్స్ అన్నీపోయాయి. ఇప్పుడు సీత మీద కథెలా వ్రాయాలి'' అని నాలిక కొరుక్కున్నాడు.

''సీతెవర్రా?''

''సీత.... సీతంటే ఆ ఎదురింట్లో ఉన్న చీపికళ్ళమ్మాయి. లావుగా ఉంటుందది.... పిన్నీ పిన్నీ! ఈ సంగతి మా అమ్మకు చెప్పొద్దు పిన్నీ. చెపితేనిజంగా ఆ అమ్మాయినిచ్చి పెళ్ళిచేసేస్తుంది. ఆ పిల్లదగ్గర నిలబడ్డానికి నాకు సిగ్గేస్తాది.... వస్తా పిన్నీ.... ఇప్పటికే ఆలస్యం అయింది.''

ఎంత హడావుడిగా వచ్చాడో అంత హడావుడిగా వెళ్లిపోయాడు వెంకటేశం.

''వెధవకు పదిహేనేళ్ళపై బడ్డా ఇంకా వెర్రిమొర్రి అవతారంలానే మాట్లాడతాడు'' అనుకుంది జానకమ్మ.

టైము చూపింది. పావుతక్కువఒంటి

గంటయింది. ''ఏమిరా భగవంతుడా! ఇక కేరీజు తీసుకెళ్ళేవాళ్ళెవరున్నారు? పోనీ రామారావుని పిలిస్తే'' అనుకుంది.

గదిలో పేకాట మంచి రసపట్టులో వుంది. అందరూ దీక్షగా ఆడుతున్నట్టు కనిపిస్తున్నారు. మగాళ్ళు ఆడుతూంటే ఆడవాళ్ళు వెనక కూర్చుని సలహాలిస్తున్నారు. తను గదిలోకి వచ్చిన సంగతే ఎవరూ పట్టించుకోలేదు.

రామారావు తనవైపు చూస్తే పిలుదామనుకుంది. కాని అతను చాల సీరియస్గా ఆడుతున్నాడు. పోనీ ఆట అయాక పిలుద్దాం అనుకొంది.

ఆట అయినట్టుంది. రామారావే గెల్చాడు. అందరిదగ్గరాడబ్బులు వసూలు చేసుకుని ముక్కలు క్రింద పారేస్తూ ''నేను మానేస్తాన్రా.... మీరు ఆడుకోండి'' అని లేచిపోయాడు.

''పోనిలే తను పిలవకుండానే వస్తున్నాడు'' అనుకుంది జానకమ్మ.

''ఏమేవ్! లెగు అలాకూర్చున్నావేం. గెల్చిన డబ్బులు చాలుగాని ఇక లెగు. బస్సుకు టైమవుతూంది. గోల్కొండ వెల్దామన్నావు'' అన్నాడు భార్యతో.

ఇంకా ఆడితే బాగుండును అని కూర్చున్న రామారావు భార్య అంటే తన ఆడపడుచు గోల్కొండ అని అనగానే గబుక్కున లేచింది.

''గోల్కొండ వెళతారా! ఇంకానయం కేరీజు పట్టుకెళ్ళమని అడిగాను కాదు'' అనుకుంది జానకమ్మ.

మిగిలిన వాళ్ళంతా సర్దుకుని ముక్కలు పంచుకుంటున్నారు. తను ఆ గదిలో కొచ్చిన సంగతిగాని, మధ్య హాలులో తను అందర్నీ బతిమాలుకున్న సంగతిగాని పట్టించుకోనట్టు ఆటలో మునిగి పోయారు అంతా.

మధ్య హాలులో తల పట్టుకుని కూర్చుంది జానకమ్మ. ''ఇంకెలారా దేవుడా



ఇంకెవరున్నారు కేరీజు తీసుకెళ్ళేవాళ్ళు. ఇంతమంది చుట్టాలు.... రక్తం పంచుకు పుట్టిన అన్నదమ్ములు, కొడుకులు. ఆప్యాయత ఒలకబోసే బావమరదులు వీళ్ళ పిల్లలు యింతమందివున్నా ఆయనకు వేళకు భోజనం తీసుకెళ్ళే దిక్కు లేకపోయింది. మరి వీళ్ళంతా ఎందుకొచ్చినట్టు? వాళ్ళ కోర్టుపనులు చూసుకోడానికీ, పెళ్ళి సంబంధాలు కుదుర్చుకోడానికి.... హైదరాబాద్ చూడ్డానికీ... షికార్లు కొట్టడానికేనా వాళ్ళు వచ్చింది. ఏదో ఉద్ధరించడానికన్నట్టు మందలు మందలుగా వచ్చిపడ్డారు నెలరోజుల క్రితమే.... వీళ్ళందరికీ వేళకి కాఫీలు, టిఫెన్లు, భోజనాలు అన్నీ అమర్చిపెట్టేసరికి తనకు రెండు చేతులూ చాలకపోతున్నాయి. ఒక్కరుకూడ ఏ పనిలోనూ తోడుకోరు. తానే పనంతా చేసుకొని. ఆయనకు హాస్పిటల్‌కు అన్ని వేళకు తయారుచేసి పంపించాలి. వీళ్ళు మాత్రం వారానికి రెండుసార్లు వంతుల వారీగా హాస్పిటల్‌కు వెళ్ళి చూసి వస్తారు. అంతే వాళ్ళుచేసే సహాయం. ఈ ఒక్కరోజూ సాయం చెయ్యమని తను నోరు తెరచి అడిగినా ఏ ఒక్కరూ పట్టించుకోరు వీళ్ళా బంధువులు.... బంధువులంటారు.... వీళ్ళు రాబందులు....''

గడియారం ఒంటిగంట కొట్టేసరికి త్రుళ్ళిపడి ఆలోచనల్లోంచి తేరుకుంది. ఆమెకు ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

“ఒంటిగంటయిపోయింది. ఇప్పుడెలారా దేముడా!.... పోనీ ఈ వెధవలు వీళ్ళందర్నీ బ్రతిమాలుకునే బదులు నేనే వెళ్ళివచ్చేస్తాను'' అనుకుంది.

చెప్పులు తొడుక్కుని వెళ్ళబోయేసరికి గేటు తెరచుకొని లోపలకు వస్తున్న భాస్కరం కనిపించాడు. చెమటలుక్రక్కుకుంటూ వచ్చిన భాస్కరం సైకిల్ని గుమ్మం ముందు పెట్టి స్టాండువేశాడు. లోపలకి వచ్చి సోఫాలో కూలబడి మంచి నీళ్ళు కావాలని సైగచేశాడు.

జానకమ్మ మజ్జిగకలిపి తీసుకొచ్చింది. అంతా త్రాగేసి 'బ్రేవ్' మని త్రేన్చాడు. “అమ్మయ్య మొత్తానికి వెళ్ళిన పని యింది'' అన్నాడు. అతని ముఖంలో సంతృప్తి కనిపించింది.

“ఏంటిభాస్కరం'' అంది జానకమ్మ.

“ఆ ఏంలేదు. వాడికి డాక్టరు ఏవో రెండు ఇంజక్షన్లు రాసారు. ఆ రెండు ఇంజక్షన్లు ఎన్ని షాపులు తిరిగినా దొరకలేదు. స్టాకు అయిపోయిందట. తిరగ్గా తిరగ్గా చివరకు సికింద్రాబాదు స్టేషనుకు ఎదురుగా ఉన్న షాపులో దొరికింది'' అన్నాడు భాస్కరం.

“అంతదూరం సైకిలు మీద వెళ్ళావన్నమాట. అయితే ఉదయంనుండి ఇప్పటివరకు అలా తిరుగుతున్నావా?''

“మరి తిరక్కపోతే ఎలా దొరుకుతుంది. ఆ ఇంజక్షన్లు అర్జంటుగా కావాలన్నాడు డాక్టరు. అందుకే శ్రమైనా తిర



గాల్లోవచ్చింది. ఏమైతేనేం చివరకుఫలితం దక్కింది గదా?" అని సంతృప్తిగా కళ్ళు మూసుకున్నాడు.

"ఇంజక్షన్లు హాస్పిటల్లో ఇచ్చేసొచ్చాను ఇంక వెళ్తాను. సాయంత్రం తిన్నగా హాస్పిటల్‌కు వస్తాను" అంటూ లేచాడు.

"భాస్కరం, భోజనంచేసి వెళ్ళకూడదూ...." అంది జానకమ్మ ఆప్యాయతగా.

చిన్నగా నవ్వాడు. "పరవాలేదు. ఇక్కడేగా మా యిల్లు.... మా ఆవిడ ఎదురుచూస్తుంటుంది. నే వెళ్ళేవరకూ అది భోజనం చేయదు. అన్నట్టు, మీరే మిటి ఇలా వున్నారు? అరే! కేరీజీ యింకా యిక్కడే వుంది. ఎవరూ తీసు కెళ్ళలేదా? పదకొండున్నరకల్లా తీసుకెళ్ళ వలసిన కేరీజీ ఇంకా యిక్కడే వుండి పోయింది. వారికసలే ఆకలెక్కువ. ఒంటిగంట కావస్తోందా ఇంతవరకూ ఏం చేస్తున్నారు" చిన్నగా మందలించాడు.

"ఏమి చెప్పమంటావు భాస్కరం? ఇంతమంది బంధువులూ పిల్లలూ వున్న ఇంట్లో కేరీజీ తీసుకెళ్లే దారి లేదని చెప్ప

డానికి సిగ్గేస్తున్నది ఎవరికీ ఏ బాధ్యతా లేదు'' ఆమె కళ్ళల్లో నీళ్ళుతిరిగాయి

''చాలు చాలు ఇంకేం చెప్పొద్దు నా కంతా అర్థమైంది. ఆ కేరీజు యిలా ఇవ్వండి నేనే వెళ్ళి ఇచ్చి వస్తాను ఈ పాటిదానికి ఇంతలా ఆలోచించాలా! నేను వచ్చిన వెంటనే ఎందుకు చెప్పలేదు సంగతి? అక్కడ ఇప్పుడు మా బ్రదర్ ఫైరవుతూ వుంటాడు.' అని కేరీజు తీసుకొని సైకిలెక్కి వెళ్ళిపోయాడు

కొద్ది నిముషాలసేపు భాస్కరం వెళ్ళిన వేపే చూస్తూ వుండిపోయింది జానకమ్మ భాస్కరం మాటలు ఆమె చెవుల్లో ఇంకా గింగురుమంటూ వినిపిస్తూనే వున్నాయి ఆమె కళ్ళ వెంబడి ఆనందాశ్రువులు జారి పడ్డాయి

''బ్రదర్'' అని అనుకుంది. ''బ్రదర్ బ్రదర్'' అని చాలాసార్లు గొణుక్కుంది.

''భాస్కరానికి ఆయన బ్రదరా? రక్తాన్ని పంచుకు పుట్టిన పిల్లలు స్వంత అన్నదమ్ములుకూడ చేయని పనులన్నీ చేస్తున్నాడు భాస్కరం ఆయనకు ప్రాణాల మీదకువచ్చి హాస్పిటల్లో చేర్చినప్పట్నించి భాస్కరం శలవు పెట్టుకుని ఆయన దగ్గరే ఉంది. రాత్రుళ్ళు కూడ హాస్పిటల్లోనె పడుకుని ఆయనకు అన్ని సపర్యలు చేస్తున్న భాస్కరానికి ఆయన ఏమవుతారు? భాస్కరానికి ఆయనకు గల సంబంధమిటిమే?' అని ప్రశ్నించుకొంది

ఆమె హృదయంలో ఏదో అవ్యాజ్యమైన ఆప్యాయత తెలియరాని చైతన్యం మొదలయింది. హృదయం ద్రవించుకుపోతున్నట్లయింది

'భగవాన్! ఈ ప్రపంచంలో రకరకాల మనుషుల్ని సృష్టిస్తున్నావు వాళ్ళ మధ్య సంబంధాల్ని ఆత్మ బంధాల్నికూడ విచిత్రంగా కలిగిస్తున్నావు నీ సృష్టిలో అతిసహజమైన మనిషి భాస్కరం అయితే మానవత్వాన్ని నిరూపించుకోవడానికీ, కష్టాల్లో ఉన్న సాటిమానవుడికి సాయం చెయ్యడానికి ఏదైనా రక్త సంబంధమే ఉండాలా? భాస్కరం ఆయన ఫ్రెండ్స్ ఒకే ఆఫీసులో పని చేస్తున్న వాళ్ళు స్నేహం ఒక్కటే వాళ్ళకున్న సంబంధం. రక్తసంబంధాన్ని మించిన బంధం అవును భాస్కరం! నువ్వు నాకు ఏమవుతావు!' ఈ ఆలోచన ఆమెకు చాల విచిత్రంగా తోచింది.

'నువ్వు నాకు తండ్రివి అన్నయ్యవు కొడుకువు ఆత్మ బంధువు... అన్నీ నువ్వే భాస్కరం నువ్వు నాకు పసుపు కుంకుమల్ని ప్రసాదించిన దేవుడవు ఇంతకంటే నిన్నెలా అనుకోను భాస్కరం, నువ్వే గనుక లేకపోతే ఈ రాక్షసుల మధ్య నా దేవుడు నన్ను దిక్కు లేని దాన్ని చేసిపోరు నీ ఋణం ఎలా తీర్చుకోను భాస్కరం '' ఆమె మనస్సు స్మరిస్తున్నది

ఆమెకు హృదయం ఆనందంతోనిండిపోయి ఎంతో హాయిగా ఉంది. తృప్తిగా ఊపిరి పీల్చుకొని విశ్రాంతిగా సోఫాలో జేరబడింది జానకమ్మ.

# సానెట్

స్వాభిమాన పాతకము-ఆవరించె నా కన్ను
నా ఆత్మ, నా సర్వాంగ సంచయమ్ము
హృదంతరాళమ్మున నాటుకొన్న
జాడ్యమ్మిది లేదు యీ పాపానికి ఔషధమ్ము
నా హొయలు, నా రూపు సొంపులపద్దు
అపురూపమంచునే మురిసిపోవుటకద్దు
నా విలువ నాలోన పెరిగె బరిదాటి
పరుల విలువ అల్పమనుటయ్యె పరిపాటి
వడలివాడిన మోముబడుగు దేహమ్ము
గతయుగపుపు నా రూపు చూప ముకురమ్ము
నా 'స్వాభిమానమ్ము' వేరు భాష్యం చదివె
ఆత్మమమకారమ్ము అన్యాయమని నుడివె
నా ఆత్మవు-నిన్ను నా కొరకె నుతియించు
నీ వయసు రాగాల నా వయసు వర్ణింతు

యం. రామకోటి

(మూలం: షేక్స్పియర్)



# పెళ్లిమాయము

ఆర్. శివరాజన్

"యూ ఫూల్ ....యిడియట్ బ్రూట్ .... యూ స్కౌండ్రెల్ ...."
నారాయణస్వామి ఆగాడు. కాని వాడిపెదాలు ఇంకా గజగజ వొణుకుతూనే వున్నాయి. బహుశః నన్ను ఇంకా నాలుగు ఇంగ్లీషు పదాల్తో గట్టిగా తిట్టాలన్న కోర్కె కాబోలు—పాపం వొకాబ్లరీ చాలక - లేకపోతే ఖర్మకాలి సమయానికి జ్ఞాపకం రాకుండా అవస్థపడుతున్నాడెమో అనిపించింది. పోని, ప్రాంప్ట్ చేద్దామా అన్న సరదా పుట్టింది నాకు. కానీ ఆ దురవకాశం యివ్వకుండా తనే మొదలెట్టాడు.

ఒరే...నీకేమన్నా బుద్ధుందట్రా? ఇలా చేస్తే నీకు యీ జన్మలో పెళ్ళి కాదురా.. కావాలిస్తే అమ్మవారి గుడిలో ప్రమాణం చేస్తాను...."

నారాయణస్వామి ధోరణిలో మాంచి యింప్రూవ్‌మెంట్ కనిపించింది. ఇన్నాళ్లూ నన్ను చివాట్లు పెట్టినప్పుడు. 'ఇలా అయితే నీకు పెళ్ళి ఎలా జరుగుతుందిరా?' అన్న అనుమానమే వెలిబుచ్చాడు. కాని ఇవాళ్టి రోజున 'నాకు అసలు పెళ్ళే కాదని నిర్ధారణ చేశాడు- పైపెచ్చు గుళ్ళోని అమ్మవార్ని కూడా రచ్చకీడి

నాకు నిజంగానే భయమేసింది. దిగులుగా చూశాను!

క్షణంలో నారాయణస్వామి యేసుపు మొహం. నగుమోముగా తర్జుమా అయింది మందహాసం తాండవించింది. అప్పటి సీరియస్ మొహంలో ఇప్పుడే నవ్వు తెచ్చిపెట్టుకున్న నారాయణస్వామిముందు కొమ్ములు తిరిగిన హీరోలంతా బలాదూర్!

తెలుగు వాళ్ళకి గుర్తొచ్చింది కాబోలు "ఒరే వెర్రినాగన్నా" అంటూ మొదలెట్టేసు.

"నా పేరు సుబ్బన్న" అన్నాను వాడిమాటలకు అడ్డొస్తూ.

"ఛీ నోర్మూయ్యి.... నువ్వూ నీ దవడ బారు పిట్లూనూ.... నోరు మాట్లాడకుండా ఆ తాటిచెట్టు పొట్టి శంకరంగారమ్మాయి గొల్లభామని చేసుకో" అన్నాడు.

ఇంటిపేరు డల్లగా- అసలు పేరు డొల్లగా- వున్నాయి. అసలు అమ్మాయి ఆ వల్లభామ.... సారీ గొల్లభామ మరి యెంత....గా వుంటుందో అని భయపడ్డాను. పైకి మాత్రం "అలాగే" అన్నాను.

"అలాగే ఏమిట్రా నీ మొహం! ఆ అమ్మాయి నిన్ను చూడొద్దూ....? ఇష్టపడొద్దూ? నువ్వు అలాగే అనేస్తే సరా?" అన్నాడు నారాయణస్వామి.

నాలో ఎప్పుడూ ఎక్కడో దాచిపెట్టుకున్న రోషం గబుక్కున బయటికి వచ్చేసింది.

"షోరా ఫూల్ బో....తాటిచెట్టూవద్దు. ఈతచెట్టూ వద్దు.... నువ్వు పిల్లని చూసేట్లయితే అసలు నాకు పెళ్ళేవద్దు .... గెటవుట్...." అరిచాను.

అమ్మా నాన్నా బతికివుంటే నాకీ గతి పట్టేదా? ఈ పాటికి ఇద్దరు మనుష్యుల్ని చూసేవారు. స్వయం కృషితో కష్టపడి చదువూ గట్రా పూర్తి చేసి తాలూకాఫీసులో యల్డీసీగా ఉద్యోగిస్తున్న నాకు పెళ్ళి చెయ్యాలన్న బుద్ధి ఎవరికీ పుట్టకపోయేసరికి నాతో యెల్డీసీగా పుచ్చుకున్న నారాయణస్వామి చెంతకొచ్చాను—" "నాకు పెళ్ళి చేసుకోవాలనుందండీ" అని అప్పటిదాకా 'మీరు'గా పిల్చిన నన్ను రెండు మెట్లు దొర్లించి "నువ్వు"గా మార్చి 'ఒరే'కి [illegible]—ఎక్కించేంత లెవలుకి పడద్రోసాడు. [illegible] సూరుడు..

నా కెలాగైనా పెళ్ళి చేస్తాడన్న ఆశకొద్దీ యిన్నాళ్లూ వూరుకున్నాను. మితిమీరి పోతున్నాడు. అసలు నా బుద్ధి గడ్డినో లేక చొప్పదంటునో తినుండాలి. లేకపోతే వీడ్ని ప్రాధేయపడ్డం ఎంత అవివేకం!

''ఒరే నారాయణస్వామీ....నాకు వొళ్లు మండుతోందిరా....వొళ్ళే కాదు....కాళ్లూ చేతులూ, తలకాయి....అన్నీ మండిపోతున్నాయి. డిక్షనరీలోని తిట్లన్నీ కూడ బలుక్కుని తిట్టాలనిపిస్తోంది——" నా శరీరం వొణికి వొణికిపోయింది.

''తగ్గరా బ్రదర్....తగ్గు .... ఏదో జోక్కు అంటే....''

"నోరు గట్టిగా మూయరా...ఇది జోక్రా?....నీ జోకులు మండి మసై పోనూ..."

''అదికాదురా! తాటిచెట్టు పొట్టి శంకరంగారు యేవన్నారంటే ...''

''షటప్.... తాటిచెట్టు పేరెత్తావంటే డొక్కచీరి డోలుకట్టిస్తాను.''

"పోనీలేరా! ఆ వేపాకు విశ్వంగారి అమ్మాయి సురేఖని చేసుకోరా.... మంచి కుటుంబం... ఈ [illegible] గ్రాడ్యుయేటౌతాడు. కలకత్తాలో ఏదో కంపెనీలో పెద్ద ఉద్యోగంలో వున్నాడు" అన్నాడు నారాయణస్వామి.

సురేఖ.... సుకీ.... ఆ పేరు తీరు గానే వున్నాగాని యింటి పేరు...! వేపాకు.... చేదు బాబోయ్ చేదు! ఐనా నారాయణస్వామికి యిదేం పొయ్యేకాలం చెప్మా! చెట్లపేర్లున్న వారితోనే పరిచయాలా?

''బాగానే వుందిగాని నేను అమ్మాయిని- ఆ సురేఖని చూడొద్దా? ఇష్టపడొద్దా? నువు చేసుకోమంటే సరా!'' అన్నాను గుంభనంగా.


''పిల్లని నువ్వు చూసేదేమిట్రా నన్నాసీ? నేను చెప్పిన తరవాత యిక తిరుగులేదు'' అన్నాడు.

నాకు ఆశ్చర్యం + అనుమానమూ వేసింది. ఇందాక తాటిచెట్టువారి సంబంధంలో- ఆ అమ్మాయి నన్ను చూడాలి. ఇష్టపడాలి.... మట్టీ మశానమని కోశాడు. వేపాకు సంబంధం గురించి అదే డైలాగుని నేనందుకునేసరికి ప్లేటు తిరగేశాడు. బయట ఎండ మండిపోతుంది- బ్రూకులూజయింది గావాల అనుకున్నాను.

''అదేమిట్రా బ్రూకు లూజయినట్టు చూస్తావ్?'' అన్నాడు నారాయణస్వామి.

నేను ఉలిక్కిపడ్డాను. నా మనసులోని మాటని- బుడబుక్కలవాడిలా - చిలక జ్యోతిష్కుడిలా చెలిబుచ్చిన నారాయణస్వామి మీద పిసరంత గౌరవం యేర్పడింది.

''నా పిచ్చితండ్రీ.... వేపాకు విశ్వంగారంటే ఎవరనుకున్నావురా? మర్రిచెట్టు మంగపతిగారి మేనమామ మామిడి తోట




శరభయ్యగారి అల్లుడు. ఉలవల రామ బ్రహ్మంగారి మేనత్త మొగుడు చింత చెట్టు చిదంబరంగార్కి పెదనాన్నగారి అబ్బాయి అవుతారు" అని అరక్షణం వూపిరి వదలి- మళ్ళీ వెంటనే పీల్చుకుని

"పెదపప్పు వరాజికాలరావుగారి పేరు విన్నావా? నా పెళ్లాడికి వేలువిడిచిన అక్కయ్య శ్రీ మల్లెతీగె కాంతమ్మ గారి వేలువిడిచిన మేనత్తకొడుకు పుల్లి పాయల పాకాలరావు బావమరిది కంది పప్పు సూర్యంగార్కి వేలువిడిచిన అన్నయ్య అవుతాడు వరాజికాలరావు. అసలు వరాజికాలరావుకి పేసాకు విశ్వం గారికీ ఎంతటి దగ్గిర చుట్టరికమో నీకు తెలుసా? విశ్వంగారి పినతండ్రి కొడుక్కి వేలువిడిచిన అన్నయ్య పెసళ్ళ పాపా రావుగారి....''

నా చెవులు మందగించినై! బుర్ర గిర్రున తిరిగింది. 'ఇవన్నీ ఇంటి పేర్లా....ఏమిటీ పేరువరస? అని తెప్పి వేళ్ళు విరుచుకుని" సోషొచ్చి దభీమని పడబోయాను. నారాయణ స్వామి అన్న నామధేయం గల ఆయన నేను పడిపోకుండా పట్టుకుని లేవదీసి, కుదిపి. మొహంలో నీళ్ళు జల్లి, "డోంట్ వర్రీ నాయనా ఇంకా వరకీ లేదు...." అని నవ్వి. "సాయంత్రం పేసాకుగారింటికి

వెళదాం. రెడీగా వుండాలిసుమా! నేను అలా మిరియాల దశరథరామయ్యగారింటికి ప్రక్కింట్లో వున్న శతకోటి సాంబశివాన్ని పలకరించి వస్తాను'' అని నారాయణ స్వామి వెళ్ళిపోయాడు.

♦ ♦ ♦

వేపాకు సురేఖను గురించిన తీయటి కలలుకంటూ పడుకున్నవాడ్ని తృళ్ళిపడి లేచాను. కిటికీద్వారా నారాయణస్వామి కొంగమెడా. గాడిదకంఠం ఏకకాలంలో కనివినిపించినై. తలుపు తెరిచాను. హుషారుగా ఈలవేస్తూ లోపికొచ్చాడు. నన్ను సగర్వంగా చూస్తూ నిలబడ్డాడు.

"ఏమిటీ విషయం—గొప్ప హుషారుగా వున్నావు?'' అడిగాను.

''జొన్నల జగన్నాధరావుగారికి నీ పెళ్ళి సంగతి చెప్పాను—అంటే నీవు సురేఖని చేసుకోబోయే విషయం. ఉబ్బి తబ్బిబ్బై వుక్కిరి బిక్కిరై పోయాడు.''. అన్నాడు యికిలిస్తూ.

''ఎవరా జగన్నాధం?'' అడిగాను.

"బొంత శాస్త్రావుగారికి వేలు విడిచిన....''

"తంతాను....పిట్టగిజాలూ, ఇలాంటి పేర్లూ చెపితే వేలు విడిస్తే పళ్ళూడ గొడ్తాను'' అరిచాను.

"చెప్పను బాబూ చెప్పను....అది సరేగాని నువ్వింకా యిలాగే వున్నావేమిట్రా? పదపద, త్వరగా డ్రెస్‌చేసుకో వేపాకుగారింటికి వెళదాం'' అన్నాడు.

* * *

"ఆ విశ్వంగారు మన రాకకోసం వెయ్యి కళ్ళతో యెదురు చూస్తూ వుంటారు.' అన్నాడు నారాయణస్వామి దారిలో.

"ఎలా? మనం వస్తున్నట్టు ఆయనకి తెలుసా?''

"అక్కడే నీ తెలివికీ నా మేధస్సుకీ తేడా వుంది. నిన్ను ఇవాళ పిలుచుకు వస్తానని ఆయనతో ఇదివరకే చెప్పాను."

నేను లోలోపల నారాయణస్వామి తెలివికి జోహార్లు చెపుతూ నడిచాను.

''అన్నట్టు నీకు అవుసరాల ఆంజనేయులుగార్ని తెలుసా? వద్దులే....మళ్ళీ ఇంటిపేర్ల సంగతాంటూ మండిపడతావ్. అయినా ఎందుకొచ్చిన బాధ....పద.... త్వరగా పోదాం....టైము పదున్నర....'' అన్నాడు నారాయణస్వామి

♦ ♦ ♦

వేపాకు విశ్వంగారి ఇల్లు చేసుకునే సరికి టైము పదున్నర దాటింది. మేము తలుపు తట్టేసరికి లోపలినుంచి 'ఎవరూ?' అన్న మాటలు వినిపించాయి. ఆ కంఠం ఎక్కడో విన్నట్టు అనిపించింది. కరెక్ట్—వాకలి పేటలో మా వాకలివాడి గాడిద— వెండి ముక్కు గుర్రం—కంఠం కూడా యిలాగే వుంటుంది!

"నేను మావయ్యా .... నారాయణ స్వామిని అన్నాడు."

"ఓసి నువ్వట్రా! ఎవరో అనుకున్నా! కాసేపు ఆగరా... ఇందాకే భోజనానికి కూర్చున్నాం... అదిసరేగానీ ప్రొద్దున్నే రాకూడదూ—యింత రాత్రిపూట రాక పోతే?" లోవించి విశ్వంగారి మాటలు వినిపించాయి.

అవమానం.... యమా ఇన్సల్ట్! నా గుండె చివుక్కుమంది పొద్దున్నుంచీ చివుక్కు మంటూనే వుంది.

ఎంత పనిజేశాడీ నారిగాడు? పిలవని వాళ్ళింటికి పేరంటానికి తీసికెళ్ళడమా? నా రాకకోసం పిల్లనిగన్న అబ్బగాడు వెయ్యి లేక పదకొండువందల కళ్ళతో నిరీక్షిస్తూ వుంటాడని భ్రమపడ్డాను.

"ఒరే రాస్కెల్... ఏమిట్రాఇదంతా?" అరిచాను.

వాడు జవాబు చెప్పేలోగా తలుపు తెరి చారు ఎవరో.

"ఇలే వాడివే మామయ్యా...." అంటూ తలుపు తెరిచిన మనిషిని జబ్బ పట్టుకుని అవతలకి తీసికెళ్లాడు. నేను వెంట బయలుదేరేసరికి, "జస్ట్ ఎ మినిట్, ప్లీజ్ వెయిట్" అన్నాడు నారాయణ స్వామి.

ఒక పదడుగులు అవతల నిలబెట్టు కుని నారాయణస్వామి విశ్వంగారితో గుస గుస లాడాడు. విశ్వంగారు వాడు చెప్పే గుసగుసగుసగుసలకి అనువయంగా తల ఆడిస్తున్నారు—రక రకాలుగా.

నాకు అంతా అయోమయంగా కన్పిం చాయి. పెద్ద మిస్టరీలావుంది. అసలు మేము వస్తున్నట్టు విశ్వంగార్కి తెలియనే తెలియదు. మీకే.... ఈ నారాయణ స్వామిగాడు! ఏదో దగా చేశాడు అనిపిం చింది. ఇంతలో-

“[illegible] [illegible]య్యాయి ఇష్టపడుతుందే మీకు ఇద్దరూ[illegible] దమ్మిడీ కూడా కమి షన్ ఇవ్వను” అన్న విశ్వం [illegible] విన్పించాయి.

“వద్దులే మామయ్యా.... మెల్లగా మాట్లాడు....” నారాయణస్వామి ప్రాధే యపడుతున్నాడు.

నాకు నెత్తిమీద పిడుగు పడినట్లయింది హరి నారిగా... వీడి దుంప రెండుసార్లు తెగా.... అల్లుళ్ళని చూపించి పిల్లల్నిగన్న అబ్బాగాళ్ళ దగ్గర కమిషన్ తీసుకుం టాడా.... యెల్డిపోగాక వీడు మేరేజ్ బ్రోక రన్నమాట!

అరికాళ్ళ మంట పుట్టింది. ప్రాణం బేజారై పోయింది.

ఇంతలో వాళ్ళిద్దరూ నా దగ్గరకు వచ్చారు.

“రండిసార్— ఐయాం సారీ నేను నారాయణస్వామీ ఏవో ఆఫీసుగొడవలవ గురించి మాట్లాడుకున్నాం. హహహ.... మీరు 7 గంటలదాకా రాకపోయేసరికి మరో రోజు వస్తారని అనుకున్నా— క్షమించండి” అంటూ లోపలికి తీసు కెళ్ళాడు.

విశ్వం ఎంత బ్రహ్మాండంగాకోశాడు- ఎంత చక్కగా కప్పిపుచ్చాడు. నేను ఆశ్చర్యపడ్డాను.

“కూర్చోండి” అని కొబ్బరిపీచులు [illegible] జేరుకున్న ఒక పాత సోఫా చూపించారు. కూర్చు న్నాను. [illegible] వాగివున్న [illegible] అర్థం టుగా డ్యూటీకి వచ్చాయి నేను ఒళ్ళంతా ఫిడేలు వాయించనారంభించేను.

“మీ పేరు?” అడిగారు విశ్వంగారు.

“సుబ్బన్న” అన్నాను ఎంతో అబ్బు రంగా.

“ఇంటిపేరు?”

“కాకరకాయ”

“క్షేమగ్గావుందిలే. మీఅమ్మానాన్న?”

“చిన్నప్పుడే పోయారు.”

“విజంగానా? లేక ఏ పొరుగూరులో వుంటున్నారా?”

నేను విశ్వంగార్ని ఉరిమిచూశాను.

“దయచేసి కోపం తెచ్చుకోవద్దు.... కొందరు ఇంటర్ క్యాస్ట్ మేరేజి చేసుకుం

టారు. అంటే మొగుడు ఒక కులం. పెళ్ళాం మరో కులం ''

''నాకు ఆ పాటి ఇంగ్లీషు తెలుసు లెండి.''

హ్హహహ.... మీరు చాలా ఫ్రాంక్‌గా మాట్లాడారు. అంచేత నాకెంతో నచ్చారు. చెప్పొచ్చిందేమిటంటే నేను ఇంటర్ క్యాస్ట్ మేరేజి చేసుకున్నా. నా భార్య పోయింది తెలంగాణ ప్రాంతం వాళ్ళది. ఉండండి— అమ్మాయిని పిలుస్తాను ''సురేఖా.... అమ్మలూ.... నా బంగారు కొండవే... నా తల్లివే.... ఓసారి ఇలా రామ్మా....'' అన్నారు విశ్వంగారు బోలెడు లాలనగా.

నాకు ఆందోళనా- నవ్వూ రెండూ కలిగాయి సాంప్రదాయానికి ఆవగింజంత కూడా పొత్తుకుదరని ఈ పెళ్ళిచూపు విడ్డూరం. తన కూతుర్ని ఊహించలేనంత ముద్దుగా కేకవేసి పిలిచే తండ్రి!

నవరసాలూ తొణికిసలాడే నా ముఖారవిందాన్ని నారాయణస్వామిపై ప్రతిప్పాను. వాడు చిరునవ్వుతో— ''గుడికన్న మెల్ల నయం'' అన్నాడు. నాకు అర్థంకాలేదు.

ఇంతలో సురేఖ— విశ్వంగారిముద్దు ముద్దుకూతురు గదిలోకి వచ్చింది! నా మొహం ఎర్రగా, కందగడ్డలా, వేయించిన వేరుశనగకాయలా మారి చివరకు మాడిపోయిన పెసరట్టులా అయిపోయింది.

నారాయణస్వామి అన్నమాటలు.... గుడ్డికన్న మెల్లనయం— వాటి అర్థం ఇప్పుడు బోధపడింది. ఆ అమ్మాయికి మెల్లకళ్ళు.

బక్కపల్చగావుంది. [illegible] నేరేడు పండులాంటి నలుపు. మరీ కోలగా వుండటం వలన గోలగా తయారయిన మొహం. పెదాల్తో కప్పివుచ్చలేని పళ్ళు చొచ్చుకుని వున్నాయి బయటికి. జాకెట్‌కి పనేలేదు, బహుశా జేబురుమాల్తో కుట్టించుకుని బట్ట మిగిల్చిన ఘటికురాలయి వుండాలి!

ఖరీదయిన దుస్తులని ఎంతో ఫ్యాష

## అల్‌వేస్ లేట్

❋ ''మా అమ్మ తల ఈపాటికి పగిలిపోయి వుండేది.'' రొప్పుతూ వచ్చి ఆతృతగా భర్తతో అంది భార్య.

''ఏం?'' అన్నాడు అర్థం కాక భర్త.

''గోడకున్న చీలపూడి గడియారం జారి ప్రక్కన పడింది.'' పిడూరి పీల్చుకుంటూ అంది.

భర్త ఒక్కసారి నిట్టూర్చి ''అదెప్పుడూ లేటే!'' అన్నాడు.

న్గా ధరించినా పిసరంత అందంకూడా లేదు సరికదా . అసహ్యంగానూ మొరటుగానూ కల్పించింది. ఆముదం త్రాగిన వాడిలా మొహం వేలేశాను.

''మీట్ కుమారి వేపాకు సురేఖ. నా కూతురు. ఈయన కాకరకాయసుబ్బన్న'' పరస్పరం పరిచయం చేశాడు విశ్వంగారు.

''వెరీగ్లాడ్ టు మీట్ యూ.... మీరేం జేస్తున్నారు?'' అడిగింది, తెలంగాణ యాసలో.

''తాలూకాఫీసులో యల్డీసీని.''

''మీ వోల్లు గెట్ల జెప్పిన మాకు సమజయితది—బారాల్ మేంజెప్పేది మీ కెర్కయితాది?''

నాకు సరిగ్గా అర్థం కాలేదు ఆమె మాటలు—అయినా తల ఆడించాను.

''అదేందయ్యో—గట్ల సప్పుడు జెయ్యకుం కూసుంటవు? బువ్వగిట్ల దిన్నవా?''

అవక తవగ్గా మాటలు—ఏకవచన ప్రయోగం.... అణచుకోలేనంత కోపం వచ్చింది. ఆమె కేసి చూశాను.

''ఓ నాయినోయ్! గిట్ల ఎట్ల సూస్తడూ సూపినావ్? గిల్ల తాకిఖ గట్లే షండటది. పరాఖద్ కూసుంటారు... సోషత్ షక్కువుంటది. మనసంగిట్ల మాటంటే గరమై పోతాను. లొల్లి పెడ్తాం... ఏందయ్యో గట్లసూస్తవు? లొల్లిపెడ్తవా? నాకేం పరేషాన్ లేదు—పర్కున్నాడు.''

నాకు కోప వచ్చింత పనయింది. నారాయణస్వామి చెవిలో కోపంగా అన్నాను ఎవరికీ వినిపించనట్టూ ఒరేయ్ నాకీ సంబంధం వద్దు పోదాం పద'' అని.

''ఏందయ్యో గేమంటున్నావు? జెప్పేది ఏందో నేనే గూడ యింట .''

విశ్వంగారు ఆత్రంగా ''పద సురే... లోనికి పద....'' అని ఆమెని బలవంతంగా లోపలికి ఈడ్చుకు వెళ్ళిపోయారు.

కాసేపు ఆగి బయటికి వచ్చి, ''మా అమ్మాయికి కాస్త .... యేం లేదు. కొంచెం వెర్రిబాగులది... మీరేం అనుకోకండి.... మరే, మా అమ్మాయికి మీరు నచ్చలేదుట ఈ సంబంధం వద్దు అనుకునే ఇలా మాట్లాడింది అనుకుంటాను. ఇక మీరు.''

''శలవు'' అని లేచాను.

రోడ్ మీదికి వెళ్తూ నేను నోరు విప్పే ముందే తను మొదలెట్టాడు నారాయణస్వామి... ''అదో షైపు బ్రదర్.... నాకు తెలుసు... సుబ్బన్నా.... మరీ యింత ముదిరింది పిచ్చి అనుకోలేదు. పోనీలేరా.... అ అబ్బరాల సుబ్బారావుగారి కూతురు వంకాయమ్మని ఏర్పాటు చేస్తాను'' అన్నాడు.

నాకు వొళ్ళు మండిపోయింది.... ''ఒరే రోగ్... లోఫర్ నువ్వు మ్యారేజ్ బ్రోకర్‌వి వెధవా, డబ్బు కోసం అడ్డమైన పిచ్చివాళ్ళని చూపిస్తావురా? గుడ్డి కన్నూ మెల్లనయా... టూ సామెతలు చెప్తావా? అసలు బుద్ధుందా? ఆ మధ్య ఫంద న్నావు? ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేస్తావా... చేస్తావా?'' అని అరుస్తూ వాణ్ణి చిత్తుగా చితకబాది ఘోరున ఏడుస్తూ రూం కేసి నడిచాను.

# తూనికలూ కొలతలూ

డాక్టర్. మహీధర నళినీ మోహన్

భూమధ్యరేఖనుంచి ఉత్తర ధృవం వరకూ గల దూరంలో కోటియవ వంతును మీటరు అన్నారని క్రిందటి వ్యాసంలో తెలుసుకున్నాం. ఈ విధంగా మనకొలతలకూ భూగోళానికీ సంబంధం ఏర్పడిందని అందరూ సంతోషించారు. కాని, ఆ సంతోషం ఎంతోకాలం నిలువలేదు. భూమి పరిపూర్ణమైన గోళం కాదని తెలియవచ్చింది. ఉత్తర ధృవ బిందువు దగ్గరనుంచి భూమధ్యరేఖ మీది వేరువేరు బిందువులకు రేఖలు గీస్తే ఆ రేఖలు అన్నీ సమానమైన పొడవుగలవి కావని తెలుసుకున్నారు. ఫ్రెంచి శాస్త్రజ్ఞులు ఒకరేఖను కొలిచి అందులో కోటవ వంతు నిర్ణయించి దానికి మీటరు అని పేరు పెట్టి, అది అచంచలమైనదిగా భావించారు. భూమి నిర్దుష్టమైన గోళం కాదని తెలిశాక ఇప్పుడు మీటరు అనే మాటకు అర్థం ఏమిటి? ఇదివరకు అనుకున్న మీటరును అవతల పారేసి, ఆధునికమైన పనిముట్లతో ఉత్తర ధ్రువంనుంచి భూమధ్యరేఖమీది వేరువేరు బిందువునకు గల దూరాన్ని మళ్ళీ ఖచ్చితంగా కొలిచి, వాటి సరాసరి కట్టి అందులో కోటవ వంతు "మీటరు" అని మళ్లీ కొత్త నిర్వచనం చేయాలా? అక్కరలేదు. మీటరుకి మొట్టమొదట్లో భూగోళపుకొలతలతో సంబంధం ఉన్నదని అనుకున్నప్పటికీ ఆ సంబంధం అంత ముఖ్యం కానేకాదు. గజాన్ని నిర్వచించినట్లే ఫ్రాన్సులో గాజుపెట్టెలో ఒకే స్థిర ఉష్ణోగ్రతవద్ద భద్రపరుపబడిన ప్లాటినపు కడ్డీ పొడవు ఒకమీటరు సుమారని నిర్వచించారు. అది ఖచ్చితంగా ఉత్తర ధ్రువానికీ భూమధ్యరేఖకూ మధ్య గల దూరంలో కోటవ వంతు లేకపోతే లేకపోవుగాక. అక్కడ భద్రపరుపబడ మీటరు నమూనాలనే ప్రపంచంలోని అన్ని దేశాలవారూ ఇప్పుడు ఉపయోగించుకుంటున్నారు.

కీడెంచి మేలెంచమన్నారు. యుద్ధాల వల్లగానీ, భూకంపాలవల్లగానీ, అగ్ని ప్రమాదాలవల్లగానీ మరేదైనా ఊహించని కారణంవలనగానీ ఫ్రాన్సులో భద్రపరుప బడిన ఆ ప్లాటినపు కడ్డీ నాశనమైపోతే అప్పుడేం చెయ్యాలి. మళ్ళీ అదే సైజులో ఉన్న స్టాండర్డు మీటరు తయారుచేయడం ఎల్లాగ? అటువంటి ప్రమాదం జరుగదులే అని గుండెలమీద చేయివేసుకుని నిద్ర పోగలమా? కనుక ఇప్పుడున్న ప్లాటినపు కడ్డీకన్న స్థిరమైనదీ, ప్రకృతి సహజమైనదీ, ఏ ప్రమాదాలకూ లొంగనిది, ఎవరికి ఎప్పుడు కావాలన్నా వెంటనే నిర్దుష్టంగా లభించేదీ మరో కొలత ఏదైనా ఉన్నదా అని శాస్త్రజులు గాలించడం ప్రారంభించారు. చటుక్కున గడియారపు లోలకం వారి కంట పడింది. లోలకం ఒకసారి ఊగిరావడానికి పట్టే కాలము దాని పొడవును బట్టి ఉంటుంది. పొడవు పెరిగితే ఒకసారి ఊగిరావడానికి పట్టే వ్యవధి పెరుగుతుంది. ఉయ్యాలలు ఊగడంలో ఈ విషయం గమనించే వుంటారు. తాళ్ళు పొడుగ్గా ఉంచి కట్ట బడిన ఉయ్యాల పక్కనే. పొట్టి తాళ్ళ ఉయ్యాల కనుక ఉంటే ఈ భేదం చటుక్కున తెలిసిపోతుంది. పొడుగుపాటియ్యాల లో పదిసార్లు అటూ ఇటూ ఊగేంతగా పొట్టి ఉయ్యాల ఏ పదిహేను సార్లో ఊగుతుంది. ఒక్క ఊపుకి ప కాలం ఖచ్చితంగా ఇంత ఉండాలీ అనుకుంటేలోలకం పొడవుఎంత ఉండాలో నిర్ణయించవచ్చు బహు ఖచ్చితంగా ఒక్క ఊపుకి పట్టేకాలం ఒక్క సెకను ఉండే లోలకం పొడవును ప్రమాణంగా తీసుకోవచ్చునుగా? సెకనుకి ఒక్కసారి ఊగే లోలకం పొడవు సుమారు 39 అంగుళాలు. కనుక, ఇది మన మీటరుకి చాలా దగ్గరలోనే ఉంది.


భూమి తన చుట్టూ తాను తిరిగేవేగం (ఇంచు మించు) స్థిరంగానే ఉంది. భూమి ఒకసారి తన చుట్టూ తాను తిరిగి రావడానికి పట్టేకాలం మరి దేని మీదా ఆధారపడి ఉండదు. దానిని బహు ఖచ్చితంగా కొలవ వచ్చు అందులో 86400 వవంతు $(24 \times 60 \times 60)$ అయిన "సెకను" కూడా స్థిరమైనదే సెకనుకి ఒకసారి ఊగే లోలకం పొడవు కూడా స్థిరమైనదే అది మరి దేనిమీదా ఆధార పడదు. కనుక దానిని ప్రమాణంగా తీసుకుంటే? అబ్బే లాభం లేదు. ఏమీ? ఎందుచేత? భూమి నిర్దుష్టమైన గోళంకాదు భూమి మీద వేరు వేరు ప్రదేశాలలో భూమ్యాకర్షణ శక్తిలో భేదాలున్నాయి; ఆ భూమ్యాకర్షణ శక్తి మీద ఆధారపడిన లోలకం పొడవుకుండా ప్రదేశాన్ని బట్టి మారిపోతుంది. కనుక, అది ప్రమాణంగా పనికిరాదని శాస్త్రజ్ఞులు త్వరలోనే గ్రహించి. తోసిపారేశారు.

ప్రకృతిలో సహజమైననదీ, స్థిరమైనదీ, మరిదేనిమీదా ఆధారపడనిదీ ఏ

ఏముందా అని ఆలోచించగా కాంతి అటువంటి సాధనం అని తెలిసింది.

తెల్లని కాంతిలో అనేక వర్ణములు (ఏడురంగులు అని కొందరు అంటారు) ఉన్నాయని న్యూటన్ మొట్ట మొదటి సారిగా గాజు పట్టకాన్ని ఉపయోగించి

కాంతి తరంగాల రూపంలో ప్రయాణం చేస్తుందని హైజిన్సు అనే శాస్త్రజ్ఞుడు కనుగొన్నాడు చెరువులో బెడ్డవేస్తే నీటిలో అలలు పుట్టి అన్ని దిక్కులకు పాకినట్టే దీపంనుంచి కాంతి అలల రూపంలో




తెలుసుకున్నాడు. ఊదా, నీలి ఆకుపచ్చ, పసుపు, నారింజవర్ణం, ఎరుపు అనేముఖ్యమైన రంగులు సూర్యకాంతిలో ఉన్నాయి అని తెలిసింది. ఆ రంగులు అన్నీ కలిగాపులగంగా కలిసిపోయి తెల్లని కాంతి లాగ మనకంటికి కనిపిస్తోంది అని న్యూటన్ వివరించాడు.

ప్రయాణం చేసి వస్తుందని హైజిన్సు గ్రహించాడు కాంతి అంతా అలలే ఐతే ఈ వర్ణభేదాలన్నిటికీ కారణం ఏమిటి? కాంతి తరంగాల "పొడవుల" లో భేదం ఉండడమే వేరు వేరు రంగులుగా మనకు కనిపించడానికి కారణం. దీనిని మరికాస్త విపులీకరించటం అవసరం.


అల ఏ రూపంలో వుంటుందో అందరికీ తెలుసు. ఇందులో క, ఖ, గ, ఘ అనేవి తరంగాలవల్ల ఏర్పడే "శిఖరాలు" చ, ఛ, జ, ఝ అనేవి "లోయలు" "క" నుంచి "ఖ" వరకూ గల దూరం = "ఖ" నుంచి "గ" వరకు గల దూరం దీనినే హ్రస్వంగా

క ఖ = ఖ గ అని వ్రాస్తారు. అలాగే క ఖ = ఖ గ = గ ఘ = చ ఛ = ఛ జ = జ ఝ తరంగాలలో ప్రక్క ప్రక్కలనున్న ఏ రెండు శిఖర బిందువులను (లేదా లోయలోని బిందువులను) తీసుకున్నా వాటి మధ్యలోని దూరం స్థిరంగా వుంటుంది. ఈ దూరాన్ని "అల పొడవు" (Wave length) అంటారు. దీనినే ఇంకా నోరు తిరగని మాటల్లో చెప్పాలంటే "తరంగ దైర్ఘ్యం" అని సంస్కృతంలో అనవచ్చు. ఈ అల పొడవు ఒక్కొక్క రంగు కాంతి తరంగానికి ఒక్కొక్క విధంగా వుంటుంది. అల పొడవును అతిఖచ్చితంగా కొలిచే సాధనాలున్నాయి. వీటిని "ఏంగ్‌స్ట్రామ్" ప్రమాణాలలో సూచిస్తారు. మిల్లీమీటరులో కోటోవంతు దూరాన్ని ఒక "ఏంగ్‌స్ట్రామ్" ప్రమాణం అంటారు. ఈ ప్రమాణాన్ని Å అనే గుర్తుతో సూచిస్తారు.

కంటికి కనిపించే కాంతిలో ఎరుపు రంగు అలలపొడవులన్నిటికన్న దీర్ఘంగా ఉంటుంది. అది సుమారు 8000 Å ఉంటుంది. అంటే మిల్లీమీటరులో $\frac{8}{10000}$ వ వంతు పొడవు అన్నమాట. ఎరుపు రంగుకన్న నారింజరంగు, అంతకన్న పసుపురంగు. అంతకన్న ఆకుపచ్చ రంగు. అంతకన్న నీలిరంగు. అంతకన్న ఊదారంగు అలల పొడవులు క్రమక్రమంగా అంతకంతకు తక్కువగా ఉంటుంది.

సుమారు 8000 Å పొడవుగలిగిన కాంతి తరంగం వచ్చి మనకంటికి తగిలితే ఎరుపు రంగు అన్న పరిజ్ఞానం మన మెదడుకి కలుగుతుంది. అల్లాగే సుమారు 6000 Å పొడవున్న కాంతితరంగం కంటికి తగిలితే పసుపు రంగు అన్న పరిజ్ఞానం మనకు కలుగుతుంది, సుమారు 4000 Å పొడవున్న కాంతి తరంగం కంటికి తగిలితే ఊదారంగు అన్న భావం మనకు కలుగుతుంది. కాంతిలో వర్ణభేదం అంటే పొడవులలో భేదం అన్నమాట. ఒకే రంగు కాంతికి ఒకే స్థిరమైన అలపొడవు ఉంటుంది. దానిలో ఇక మార్పులుండవు. అది మరి దేనిమీదా ఆధారపడి ఉండదు. ఇక్కడ మరొక ముఖ్యమైన సంగతి చెప్పాలి.

ఎరుపు రంగు అని మనం అనుకునేది ఒకే ఒక రంగు కాదు. నిజానికి అందులో సవాలక్ష భేదాలున్నాయి. అల్లాగే ప్రతి రంగులోనూ ఎన్నెన్నో స్వల్ప భేదాలున్నాయి. ఈ స్వల్ప భేదాలను మన కన్ను గుర్తించ లేదు. ఉదాహరణకి ఉప్పును నిప్పుల్లో వేస్తే పసుపు పచ్చని




మంట వస్తుంది ఆ పసుపురంగులోనే రెండు రకాల పసుపు రంగులున్నాయి. అందులో ఒకదాని అలపొడవు 5890 Å. రెండవదాని అలపొడవు 5896 . ఇంత సూక్ష్మ విభేదాన్ని మనకన్ను విడమర్చి చూపించలేదు రెండూ కలిసిపోయి ఒకే ఒక పపుసురంగులా కనిపిస్తుంది మన కన్ను కన్న అనేక వేలరెట్లు సునిశ్చితమైన పనిముట్లను ఉపయోగించి ఈ రెండు రకాల పసుపురంగులనూ విడదీసి వేరు వేరుగా చూడవచ్చు వాటి అలపొడవులను మనం ఊహించలేనంత ఖచ్చితంగా (మిల్లీ మీటరులో పదికోట్లవవంతు నిర్దుష్టత్వంతో) కొలవ గలుగుతున్నారు శాస్త్రజ్ఞులు. ఉప్పువల్ల ఏర్పడ్డ ఈ రెండురకాల పసుపురంగుల కాంతులనూ ఎవరు. ఎప్పుడు. ఏ పరిస్థితులలో కొలిచినా. వాటి వాటి అలపొడవులు ఖచ్చితంగా ఇంతే ఉంటాయి. ఏంతమాత్రమూ మారవు.

పొడవును కొలవడానికి మనం ఇంత సేపటి నుంచీ వెతుకుతున్న ప్రమాణం దొరికిందన్నమాటేగా? ప్రకృతిలో సహజమైనదీ, ఎవరు ఏ పరిస్థితులలో కొలిచినా భేదం ఉండనిదీ, ఎప్పుడు కావాలంటే అప్పుడు లభించేదీ, స్థిరమైనదీ, ఏవిధమైన చలనమూ లేనిదీ, ఎవ్వరూ నాశనం చేయలేనిదీ అయిన పరమ ప్రమాణం కాంతియొక్క అల పొడవుకన్న వేరే

ఏముందీ? ఉదాహరణకి పసుపురంగు కాంతిని గురించి చెప్పేనే ఏ రంగు కాంతిని అయినా ప్రమాణంగా తీసుకోవచ్చు.

ముందు ముందు మరో గ్రహం మీద మనుష్యులను పోలిన తెలివైన జీవులున్నాయని తెలిస్తే, వాటితో రేడియో ద్వారం సంభాషించే అవకాశం వస్తే, అప్పుడు వారికీ మనకీ మధ్య ఈ కాంతి యొక్క అలపొడవుకి సంబంధించిన ప్రమాణాన్ని ఇరు పక్షాలవారూ అంగీకరించవచ్చు. ఏమంటే ఈ అలపొడవు భూమిమీద కొలిచినా, ఏ గ్రహంలో కొలచినా, మరో నక్షత్రం మీద కొలిచినా ఒకటిగానే ఉంటుంది.

మానవజాతి చరిత్రలో కొలతలో ప్రమాణికత్వాన్ని సాధించడానికి అనేక సార్లు ప్రయత్నాలు జరిగేయి. కొలిచే పరికరాల సున్నితత్వం పెరిగినకొద్దీ కొత్త కొత్త ప్రమాణాలు అవసరం అవుతూ వచ్చాయి. ఈ ప్రమాణాలు లేకపోతే శాస్త్రీయవిజ్ఞానం ఇంతగా అభివృద్ధి అయ్యేదే కాదు.

అనాదనుంచీ వస్తున్న పొడవు కొలత బరువుకొలత. కాలము కొలత లేకాక ఇటీవల ఇంకా ఎన్నెన్నో కొత్త కొలతలు. వాటిని సూచించడానికి కొత్త ప్రమాణాలూ ఏర్పడ్డాయి. ఉదాహరణకి వాతావరణపు వత్తిడిని కొలవడానికి బరా మీటరు అనే సాధనమూ, దానికి ప్రమాణంగా ఇన్ని మిల్లిమీటర్ల పాదరస స్తంభం అంతే కొలత పద్ధతి ఏర్పడింది. చాలా ఎక్కువ వత్తిడిని కొలవడానికి వాతావరణపు వత్తిడిని ప్రమాణంగా తీసుకున్నారు. గాలిలోని నీటియావిరిని కొలవడానికి ఒక ప్రమాణం. ఉష్ణోగ్రతను కొలవడానికి ప్రమాణాలు విద్యుత్తు గ్యాస్ వగైరాలను కొలవడానికి ప్రమాణాలు, అయస్కాంత విద్యుత్ క్షేత్రాలను కొలవడానికి ప్రమాణాలు. రేడియో ధార్మికశక్తిని కొలవడానికి ప్రమాణాలు .... ఈ విధంగా ఎన్నెన్నో కొత్త కొత ప్రమాణాలునూ. ఆడవాళ్ళ సౌందర్యాన్ని కొలవడానికి కొందరు తమాషాకి "మిల్లీహీటర్" అనే ప్రమాణాన్ని సూచించారు అందాన్ని కొలవడం ఎల్లాగ? అది ఇంత అని చెప్పడం ఎల్లాగ! దానికి ప్రమాణం ఎల్లా ఏర్పరచడం? ఆ ప్రమాణం సృష్టించనదీ సౌందర్యపు పోటీలు ఏర్పరచడం అక్రమం అవుతుంది నీకు అందంగా తోచినది నాకు వికారంగా తోచవచ్చు. కనుక ప్రతి కొలతకి ప్రమాణం ప్రాణంలాంటిది పైన్పు సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి ఈ కొలతలూ, ప్రమాణాలూ ఎంతగానో ఉపకరించాయి. వాటి నన్నింటిని గురించి ఈ వ్యాసంలో తెలియజేయడం సాధ్యంకాదు మరోసారి చూద్దాం.

పెద్ద కథ

# హనీమూన్ యాక్సిడెంట్

— శైలు

(గత సంచిక తరువాయి)

"విశ్రాం అసాధ్యం కూలిపోనూ! ఇద్దర్నీ గ్లాసుడు నీళ్ళు మొఖాన్న కొట్టి లేపి, మీరు గదికి తాళంవేసేవరకూ ఉండి మరీ తిరిగి వెళ్ళాను.... అలాగయితే మళ్ళీ గదిలో కొచ్చి పడుకొన్నారన్న మాట." అన్నాడు ఇంకా నవ్వుతూ.

కాఫీపటి తర్వాత మా క్లాస్ కుర్రాళ్ళందరూ గది కొచ్చారు. అసలు మా ప్రోగ్రాం ఏర్పాటు చేసిన లెక్చరర్‌గారు నిద్ర మెలకువరాక రాలేదుట. అంచేత అది కాన్సిల్ అయి పోయిందా రోజుకి.

టైము చూశాను. పదయిపోయింది. నిద్ర ఏమాత్రం పట్టటం లేదు. సారధి కూడా అటూ ఇటూ పొర్లుతూనేఉన్నాడు. ఇంకా నాలుగ్గంటలు మాత్రం మిగిలింది. తాతయ్య వసారాలో రామదాసు కీర్తనలు పాడుతూనే ఉన్నాడు. బలవంతంగా కళ్ళు మూసుకొన్నాను. నిద్ర పడుతోండగానే కెవ్వున కేకవినబడి లేచికూర్చున్నాను. సారధి భయం భయంగా ఏమిటో మాట్లాడు తున్నాడు. వెంటనే లైట్‌స్విచ్ వేశాము. వాడికేకకి ఇంట్లో వాళ్ళు లేచి కూర్చున్నారు. వాడిని తట్టిలేపి కూర్చోబెట్టాను.

"ఓరి! కలా?" అన్నాడు ధైర్యం తెచ్చుకుంటూ.

"ఏమయిందిరా?" అనడిగాను.

"పీడ కలొచ్చింది!" అన్నాడు వాడు చెమటలు తుడుచుకొంటూ.

"ఏమిటది?"

"నేను నయగారా జలపాతం దగ్గర నుంచుని చూస్తున్నాను. ఒక అమెరికన్ వచ్చి సిగిరెట్ వెలిగించుకోడానికి అగ్గిపెట్టె అడిగి తీసుకొన్నాడు. అది తిరిగి

నాకు ఇవ్వాల్సి వస్తుందని నన్ను ఆ జంపాతంలోకి తోశేశాడు. దెబ్బ తగుల్తుందేమోనని భయమేసింది?" అన్నాడు

ఆ తరువాత ఎవరికీ అంతగా నిద్ర పట్టలేదు.

ఓ సారి ఎదురింటాళ్ళ పెంపుడు పిల్లి దొంతరగా ఉన్న గిన్నె లన్నిటినీ కదిపి ఆర్కెష్ట్రా వాయించింది. మరోసారి చిన్నిగాడు భోరున ఏడుస్తూ లేచికూర్చున్నాడు. ఏమిట్రా అంటే చెప్పడు. అరగంట బ్రతిమాలితే చెప్పాడు తన తెల్లబలపం శీనుగాడు లాక్కొన్నాట్ట.

"అన్నీ తండ్రి బుద్ధులే! వెధవకలలూ వీడూనూ!" అంటూ విసుక్కొని నిద్ర పుచ్చింది సారధి భార్య. ఈ సారి కలత నిద్దర పడుతూండగానే ఎందుకో చటుక్కున మెలకువ వచ్చింది. టైము చూస్తే మూడుంపావు అయింది. సైరన్‌లా అరచి అందర్నీ లేపేశాను. హడావుడిగా అందరూ తయారవటం మొదలు పెట్టారు. అలారం గడియారం, తాతయ్యా ఇద్దరూ మేము లేవాక మ్రోగడం ప్రారంభించారు.

"అప్పుడే మూడుంబావెక్కడవుతుందిరా! పిచ్చాళ్ళల్లారా! ఇంకా జాముకోడి కూయనేలేదు!" అన్నాడు తాతయ్య. ఆయన్ని బలవంతంగా తీసుకెళ్ళి రిక్షాలో పడేశాం. అందరం రిక్షాల్లో సర్దుకొని బయల్దేరే సమయానికి వాళ్ళావిడ కెవ్వున అరచింది

'ఏమిటి?' అన్నాను రిక్షాదిగి.

"చిన్నిగాడు కనబట్టంలేదు!"

సారధి పళ్ళు కొరుకుతూ తలుపుతాళం తీసి మళ్ళీ ఇంట్లోకి వెళ్ళాడు. అయిదు నిముషాల గాఢమయిన సోదాతరువాత వాడు విడిచిన గుడ్డల పెట్టె వెనకాల నిద్ర పోతూ కనిపించాడు.

వాడిని వెదానుడా వాయించి రిక్షాలో పడేశాడు. దాంతోవాడు పాశ్చాత్య సంగీతం మొదలెట్టాడు. ఆ వీధిలోని వాళ్ళంతా కిటికీల్లోంచి, తలుపులు తీసుకొని బయటకు చూడసాగారు ఆ ఏడుపుకి. వాడెవరో చంపేయడానికి తీసుకెళ్తున్నట్లూ. ఈ సంగతి ముందే కనిపెట్టినట్లూ ఏడుస్తున్నాడు వాడు. స్టేషన్ చేరుకొనేసరికి నాలుగయిపోయింది. ఎంక్వయిరీ కౌంటర్ దగ్గరకు పరిగెత్తుకొంటూ వెళ్ళాడు సారధి. కాసేపట్లో తిరిగొచ్చి "బ్రతికాం. గంటంబావు లేటుట...." అన్నాడు.

"అష్టమి నాడు ప్రయాణం పెట్టుకొంటే ఇదిగో ఇట్లాగే అవుతాయి!" అన్నాడు తాతయ్య.

"బండి ఏ ప్లాట్ ఫారం మీద కొస్తుందని?" అనడిగాం అక్కడున్నటిసిని.

అతను కొంచంగా నవ్వాడు. రుమాలుతో మొహం తుడుచుకొని కాసేపు కప్పువంక చూస్తూ ఆలోచించి అన్నాడు.

"సాధారణంగా రోజూ అయితే ఆరో



నంబరు ప్లాట్‌ఫారంమీద కొస్తుంది. మరి ఇవాళేమో గంట లేటయిందాయె. సాధారణంగా గంటలేటుంటే ఏదో నంబరు ప్లాట్‌ఫాంమీద కొస్తుంది కా, ఏదో నంబరుమీద రోజూ ఈ టైముకి రావాల్సిన మద్రాస్ ఎక్స్‌ప్రెస్ సరయిన టైము కొస్తోంది అదేగాక హౌరా ఎక్స్‌ప్రెస్ ఆరు గంటలు లేటు. అకీ ఆరుమీదగ్గానీ. ఏడుమీదగ్గానీ—''

అతను ఎప్పటికి ముగిస్తాడో చూడ దలచుకోలేదు. సామాను కూలీ నెత్తికెక్కించి ఆరో నంబరు ప్లాట్‌ఫారం చేరుకున్నాం.

అక్కడే అసిస్టెంటు స్టేషన్ మాస్టరు ఆఫీసు ఉంది.

ఆయన కుర్చీలో కూర్చుని ఒకేసారి మూడు ఫోనుల్లో మాట్లాడుతున్నాడు. ఇంకా ఎనిమిది ఫోనులు పైరింజనుల్లా మ్రోగుతున్నాయి

"పూర్వం అష్టావధానం చేసేవారంటే ఇలాగే మరి!" అన్నాడు తాతయ్య ఆ గొడవంతా చూస్తూ.

ఆ స్టేషన్ మాస్టరు మూడు ఫోనుల్లో మాట్లాడటం ముగించి మరో మూడు ఫోనులు అందుకున్నాడు ఎప్పుడు తెల్పిం చకోండా ఉంటే ఎన్ని రోజులయినా ఇలా మాట్లాడేలా కనిపించాడు.

నేను ముందుకి వెళ్ళి "ఎక్స్‌క్యూజ్ మి సార్!" అన్నాను గట్టిగా.

"యస్, ఏం కావాలి?" అన్నాడు నా వంక చూస్తూ.

"ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ఆరో నంబరు మీదకొస్తుం..."

నా మాట పూర్తికాకుండానే ఫోను లన్నీ ప్రక్కన పడవేసి-

"ఏమిటీ! ఆరో నంబరు మీద కొచ్చిందా!" అంటూ హడావుడిగా బయటి కెళ్ళిపోయాడు.

"వస్తుందా!" అని అడిగితే అలా పరి గెడతాడేం?" అన్నాడు సారధి.

"ఇప్పుడు ఆరో నంబరు మీద బండి కనబడకపోతే వచ్చి మనల్ని తిడతాడు. త్వరగా పద ఇక్కడ్నుంచి!" అన్నాను.

సామానంతా ఓ చోట చేరేసి కూర్చు న్నాము.

"ఇంతకూ బండి ఈ ప్లాట్‌ఫారం మీదకేనా వచ్చేది?" అడిగాడు తాతయ్య.

"ఆ సంగతి ఇక్కడెవరికి తెలిదు!" అన్నాడు సారధి.

"స్టేషన్ మాస్టరు చేతిలో రెండ్రూ పాయలు పెట్టి ఈ ప్లాట్‌ఫారం మీదికే తీసుకోమనండి!" అన్నాడాయన.

నేను నవ్వేశాను.

"నవ్వుతావేంట్రా? బ్రిటీష్‌వాళ్లున్న ప్పుడు అలానే జరిగేది!" అన్నాడు.

ఈలోగా బండి రానే వచ్చింది. సారధి కూలీలతోపాటు తనూ కలిసిపోయి స్లీపరుకోచ్ దగ్గరకు పరుగెత్తి మా బెర్తు నంబర్లు చూపి వచ్చాడు కూలివాడు మా సామానంతా లోపలకు చేరవేశాడు. తీరా లోపల సామాను లెక్కవేస్తే ఒకటి తక్కువ కనిపించింది. అదేమిటో ఎవ్వ రికీ గుర్తురాలేదు. మొత్తం సామానులు ఎనిమిది అని అందరికీ తెలుసు. పైగా గుర్తున్నవన్నీ అక్కడే వున్నాయి. మా ఆవిడా, సారధి భార్యా కూర్చుని వాళ్ళ పినతల్లి కూతురు పెళ్ళిలో ఓసారి ఇలాగే నగలపెట్టె పోగొట్టుకున్న సంగతిగురించి ముచ్చటించుకొంటున్నారు. సారధి పరు గెత్తుకెళ్ళి ప్లాట్‌ఫారమంతా వెతికివచ్చాడు. ఎక్కడా ఆ ఎనిమిదో వస్తువు కనిపించ లేదు.


Surf

"ఏం పోయింది సార్!" అడిగాడు లైసెన్స్‌కూలీ!

వాడికేం చెప్పాలో అర్థంకాలేదు.

"వీళ్ళు దొంగవెధవల్లా! ఆ లైసెన్స్‌కూలీయే కొట్టేసుంటాడది!" అన్నాడు తాతయ్య.

మా ఇద్దరకూ తాతయ్య మాట నిజమే ననిపించింది

"సామానంతా నువ్వే తెచ్చావుగా! మరది ఏమయిపోయినట్లు?" అని అడిగాడు సారధి కూలివాడివంక అనుమానంగా చూస్తూ.

"ఏమిటది!" అడిగాడు వాడు కోపంగా.

"ఏదొకటి! ఏదయితే నీకెందుకూ? అయినా నీకు తెలియకుండా ఉంటుందేమిటి?"

"నాతో పరాసికా మిటిసార్! త్వరగా కూలిడబ్బులు పడెయ్యండి!" అన్నాడు వాడు

"ఏమయినా సరే. వాడికి డబ్బులివ్వ దన్నాడు తాతయ్య కోపంగా

వాడు గట్టిగా నవ్వేశాడు.

"ఏం పోయిందో తెలీకుండా దొంగతనం అంటగడతారేమిటి? త్వరగా కూలి డబ్బులివ్వండి."

వాడితో పేచీ ఎందుకని డబ్బులిచ్చి వేశాడు

"బాబ్బాబు! కొట్టేస్తే కొట్టేశావుగానీ. అదేమిటో చెప్పావంటే! లేకపోతే ప్రయాణంలో నానా అవస్థలూ పడాలి!" బ్రతిమాలాడు సారధి.

ఈ లోగా ఇంజన్ కూత వేయనే వేసింది.

లోపల్నుంచీ సారధి వాళ్ళావిడ అరచింది

"ఇవిగో! ఇక్కడే ఉన్నాయండీ! వాటర్‌బాటిలూ, ధర్మాప్లాస్కూ-రెండూ బెర్తుపై నున్నాయి."


"అంటే అసలు సామాన్లు తొమ్మిదన్నమాట!" అంటూ సారధిగాడు నామీద గిరిడ్డాడు నాకసలు అగ్గైజేషన్ తెలీదన్నాడు. ఇప్పటికీ ఇంకేదో తక్కువగా, వెలితిగా ఉందన్నాడు, నాకూ అలాగే అనిపించింది.

మళ్ళా అన్నీ ఓసారి పరీక్షించాము. అన్నీ ఉన్నాయి. తాతయ్యా. చుట్టలపెట్టీ కూడా ఉన్నాయి, ఇంజన్ మరోసారి కూతవేసింది

"డాడీ! టా టా!" అంటూ బయటి నుంచి చిన్నిగాడి గొంతు వినిపించింది.

ఉలిక్కిపడి బయటకు చూశాము. చిన్నిగాడు ప్లాట్‌ఫారం మీద నుండి కిటికిలో నుంచి మావంక చూస్తూ 'టా టా' చెబుతున్నాడు ఇద్దరం బయటకు దూకి వాడిని లోపలకు ఈడ్చుకొచ్చేసరికి బండి కదలనే కదిలింది వాడికి సారధిగాడు రెణ్ణెల్ల క్రితం నాలుగు రోజులపాటు ధావగొట్టి

ఊరువెళ్ళే వాళ్ళకు 'టా టా' ఎలా చెప్పాలో నేర్పించాడు. అదే ప్రాక్టీస్ చేశాడు చిన్నిగాడు. ఒకే కంపార్ట్‌మెంట్‌లో మా అయిదుగురికి బెర్తులు దొరికినయి. ఆరోదాంట్లో ఓ లావుపాటి సర్దార్‌జీ పెద్దగడ్డం—చిన్న [illegible]తో



పడుకొని ఉన్నాడు. బెడ్డింగులు విప్పి బెర్తులమీద పక్కలు వేసేసి పడుకొన్నాం ప్రక్క కాబిన్‌లోనుంచి ఆడాళ్లు బిగ్గరగా ఏదో విషయం గురించి ముచ్చటించు కొంటున్నారు. మాకు ఏ మాత్రం నిద్ర పట్టనీయకుండా జాగ్రత్త పడుతున్నారు. వాళ్ళ సంభాషణ మూలాన, వద్దనుకొన్నా మా చెవినిబడ్డ విషయాలివి:

1. సన్యాసిరావు అనే దౌర్భాగ్యుడి రెండో పెళ్లాంకి మూడోసారి నెలతప్పింది.

2. రౌడీ వేషాలేసే ప్లీడరు కూతురు కళ్ళజోడు వెధవతో సినిమాకు వెళ్ళింది.

3. లక్ష్మీకాంతం పిన్నిది రెండో కొడుకు సుబ్బారావు 'గెటౌట్' అన్నాడట్ట సారథిగాడికి ఒళ్ళుమండినట్లుంది—

"నోర్ముయ్!" అంటూ గట్టిగా అర

వాడు "నిద్రపోతూంటే ఏమిటూ వెధవ మోత చెవి ప్రక్కన బుద్ధి జ్ఞానం ఏడవ నక్కర్లా? రేప్రొద్దున్న కొనిస్తాలే బిస్కెట్లు పడుకో!' అంటూ తెలివిగా చిన్నిగాడి మీదకు మళ్ళించాడు

ఆ తరువాత మరి వాళ్ళ గొంతు వినిపించలేదు కాని ఆ కేకకు నిద్రపోతున్న చిన్నిగాడు లేచి "నాకేం! బిస్కెట్లు ఇప్పుడే కొనిమ్మంటూ మారాం మొదలెట్టాడు బండి వెళ్తోంటే చల్లనిగాలివీస్తుండటంచేత హాయిగా నిద్రపట్టేసింది

మెలకువ వచ్చేసరికి ఏడయిపోయింది అప్పటికే మా ఆడాళ్ళు లేచి రెండేళ్ళ క్రితం చింతపండు అరువుతీసుకుని తిరిగి ఇవ్వకుండా ఎగ్గొట్టేసిన లక్ష్మమ్మగారి గురించి విరసనగా మాట్లాడుకొంటున్నారు

''నువ్వెవడివోయ్! వద్దంటానికి? నా యిష్టం! రాములారిని నా యిష్టం వచ్చినట్లు ప్రార్థించుకుంటాను! అంతే వినటం ఇష్టంలేకపోతే దిగిపో! అంటూ హటాత్తుగా తాతయ్య గొంతు గట్టిగా వినిపించింది

"తాతయ్యకి కొంచెం అభిప్రాయభేదం వచ్చినట్లు - ఎవరితోనో!" అన్నాడు సారధి ఇద్దరం క్రిందకుదిగాం

సర్దార్జీ ఇతడూ ఎదురూ బదురుగా కూర్చుని ఒకరినొకరు కోపంగా చూసుకుంటున్నారు

"ఏమయింది తాతయ్యా!" అనడిగాను

"నేను రామదాసు కీర్తనలు పాడుతుంటే ఈముండాకొడుకు వద్దంటాడేం''


సర్దార్జీ వచ్చీరాని తెలుగులో మాట్లాడాడు

''నాలుగున్నరకే మొదలెట్టాడండీ! స్లీపర్ కోచ్ లో అలా పాడగూడదంటే వినిపించుకోడేం?'' తాతయ్యకి సర్ది నచ్చచెప్పాం "ఇతరుల నిద్ర- దాని మీద మనకుగల అధికారాలు" అనే విషయం మీద పావుగంట లెక్చరిచ్చాం. దాంతో సర్దార్జీ మాకు మంచి స్నేహితుడయిపోయాడు. విజయవాడలో సరుకు అమ్మిపోతూంటారట పంజాబుకి అందుచేత తెలుగు వచ్చునట బల్హార్షా దాటుతోండగా అందరం పులిహోర పెరుగన్నం ఆఖరుచేసేశాం మా బలవంతం మీద సర్దార్జీ మాకు అతిధయిపోయాడు "పులిహోర'' తిని ''బహూతచ్ఛాహై! కమాల్ కర్ దియే యార్!'' అన్నాడు

'బల్హార్షా అడవులని ఒకప్పుడు ఈ ప్రదేశమంతా పెద్ద అడివిరా!'' అన్నాడు తాతయ్య రైలు చెట్ల గుబుర్ల మధ్యనించి పోతుంటే

''రైమ్ పొసవడం కష్టం!'' అన్నాడు సారధి. తర్వాత ''మగాళ్ళకుమాత్రమే'' అని మార్చాడు

సర్దార్జీ నవ్వాడు




" ఓ జోక్ చెప్పనా!'' అనడిగాడు

"ఓ తప్పకుండా'' అంటూ ఇద్దరం ముందుకి జరిగాము.

ఓ స్టేషన్‌లో ఇద్దరు సర్దార్‌జీలు రైలెక్కారు.

మొదటి అతను రెండో అతన్ని అడిగాడు

''మీ రెక్కడికి వెళ్తున్నారు ''

''ఝాన్సీ.''

''అరె! మాదీ ఆ ఊరే! ఎక్కడుంటారు మీరు?

"ప్రి బజార్‌లో!''

''అరె! నేనూ అక్కడే ఉంటాను! ఎన్నో వీధి మీది! '

' రెండో వీధి.''

''అరె మాదీ ఆ వీధే! అందులో మీ ఇల్లు ఎక్కడ?''

''ఏడో ఇల్లు!''

''అరె నేనూ ఆ యింట్లోనే ఉంటాను

వీళ్ళ సంభాషణ వింటూన్న ఓ పెద్ద మనిషి కోపంగా అన్నాడు.

''చూడండి! ఇద్దరూ ఒకే ఊళ్ళో ఒకే బజార్లో. ఒకే వీధిలో ఒకే ఇంట్లో ఉండి కూడా ఒకరికొకరు తెలియదా?''

అందుకు సర్దార్జీకి కోపం వచ్చింది.

''మా ఇష్టం! మే మిద్దరం అన్నదమ్ములం టైమ్‌పాస్ చెయ్యడానికి మా ఇష్టమొచ్చినట్లు మాట్లాడు కొంటాం! మధ్యన నువ్వెవడవ్ అడగటానికి!

మాతోపాటు చుట్టుప్రక్కల ఉన్నాళ్ళు కూడా ఘొల్లున నవ్వేశారు.

ప్రొద్దు గూకతోండగా వార్ధా చేరుకొంది బండి.

''ఇక్కడే గాంధీగారు చాలా రోజులు గడిపిన సేవాగ్రాం ఆశ్రమం ఉంది!'' అన్నాడు తాతయ్య. మా బండి అప్పటికే రెండు గంటలు ఆలస్యంగా నడుస్తోందని తెల్పింది. ప్లాట్‌ఫాం మీదకు దిగి వాటర్ బాటిల్ నిండుగా నీళ్ళు తీసుకొన్నాము. 'సంత్రా' అంటూ కమలా పళ్లు అమ్మే వాళ్ళు ప్లాట్‌ఫాం అంతా తిరుగుతున్నారు. అక్కడినుంచి బండి కదిలిం తర్వాత ఒకతను వచ్చి భోజనాలు ఎవరెవరికి కావాలో వ్రాసుకొంటూ వెళ్ళాడు. మాకు రాత్రికి తినడానికేమీ మిగల్లేదు. అందుకని అందరికీ భోజనం ఆర్డర్ చేశాము. నాగపూర్‌లో బండి ఆగగానే భోజనం ప్లేట్లు మా ముందు పెట్టేశారు. నాలుగు చపాతీలు రెండు కప్పుల అన్నం ఉంది. తినబోతూండగా సర్దార్‌జీ తన ప్లేట్ చూసుకొని గట్టిగా కేకవేశాడు.

''ఎవ్వరూ తినకండి! పచ్చి మోసం! రూలు ప్రకారం ఒకో ప్లేట్లో ఆరు చపాతీలు ఉండాలి. ఈ రాస్కెల్స్ నాలుగే ఉంచారు!'' అంటూ రిఫ్రెష్‌మెంట్ సర్వర్‌ని గట్టిగా పిలిచాడు.

''చూడు! ఈ వేధవ్వేషాలు నా దగ్గర కాదు. నేనూ రైల్వేవాణ్నే! తెల్సిందా. వెంటనే వెళ్ళి అందరికీ తలో రెండు చపాతీలు తీసుకురా! లేకపోతే నీ బాబు వచ్చినా డబ్బులివ్వం!'' అన్నాడు కోపంగా.

వాడు గొణుక్కుంటూ వెళ్ళి అందరికీ తలో రెండు చపాతీలు తెచ్చివేశాడు. తిన్న తర్వాత సర్దార్‌జీ అన్నాడు.

''నేనూ రైల్వేవాణ్ణని దబాయిస్తే చాలా లాభం ఉంటుంది. లేపోతే వీళ్ళు మన మాటలు వినరు!''

రైలు నాగపూర్ వదిలిం తర్వాత బెర్తులు తెరచి అందరం పడకలు వేశాం. ఉదయం మెలకువ వచ్చేసరికి రైలు భోపాల్ చేరుతోంది. మా పెట్టెలో తెలుగు వాళ్ళు చాలామంది భోపాల్‌లో దిగిపోయారు ఇంచుమించుగా తెలుగు మాట్లాడే వాళ్ళం మేమొక్కరే మిగిలామను కొంటాను. స్టేషన్‌లో చిన్న చిన్న మట్టి పిడతల్లో 'టీ' ఇస్తున్నారు. నేనూ సారధి మొఖం కడక్కుండానే 'బెడ్ టీ' త్రాగాం. తాగిం తర్వాత పిడత అవతల పారేయడమే. ఈ పద్ధతి చాలా బాగుందనిపించింది ఎప్పటికయినా ఆంధ్రాలో మేము హోటల్ పెడితే పిడతల్లో కాఫీ ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టాలని నిర్ణయించుకొన్నాము ప్రొద్దున్న తొమ్మిది గంటలకు ఝాన్సీ చేరాల్సినబండి మధ్యాహ్నం ఒంటి గంటకు చేరింది. సామాన్లు కూలి వాడి నెత్తికెక్కించి వెయిటింగ్ రూం చేరుకొన్నాం. అది సెకండ్ క్లాస్ వెయిటింగ్ రూం అనీ, మేమక్కడ ఉండటానికి వీల్లేదనీ అర్ధం

వచ్చేట్లుగా అటెండెంట్ హిందీలో గొణగ సాగాడు. సారథికి హిందీ వచ్చు.అందుకు సాక్ష్యం కూడా ఉంది. అది రాష్ట్ర పరీక్ష పాసయినట్లు ప్రచార సభవారి సర్టిఫికెట్. అంచేత వాడూ హిందీలోనే సమాధానం చెప్పాడు.

"మై రైల్వే—తుమ్ రైల్వే-జగడా క్యోం" అన్నాడు సర్దార్‌జీ చెప్పిన మాటలు జ్ఞాపకం ఉంచుకొంటూ. వాడు వినిపించుకోలేదు "ఛలో! బాహర్ చలే జావ్!" అంటూ పట్టు బట్టాడు. సారథి గాడు మళ్ళీ పావుగంట సేపు మాట్లాడాడు. అందుకు అటెండెంట్ కళ్ళు పెద్దవిచేసి ఇరవై నిమిషాలు హిందీలో సమాధానం చెప్పాడు. ఇదంతా వింటోన్న ఓ పెద్ద మనిషి వచ్చి మాతో ఇంగ్లీషు మాట్లాడాడు. ఉత్తరదేశపు ఇంగ్లీషు ఎలా వుంటుందో మాకు అప్పుడే మొదటి సారిగా అనుభవమయింది. చాలా సేపటి వరకు మేము అది హిందీయే అనుకొన్నాం. వాళ్ళు హిందీ అధికార భాష కావాలని ఎందుకు అల్లరి చేస్తారోఅప్పుడే అర్థమయింది. ఇంతకూ అతను ఇంగ్లీషులో చెప్పిన వ్యాసం తాలూకూ అర్థం ఏమిటంటే మేమలా అటెండెంట్‌తో పది హేను గంటలు భీషణ యుద్ధం చేసేబదులు ఓ పావలా ఇస్తే నోర్మూసుకు ఊరుకుంటాడని.

వెంటనే నేను జేబులోనుంచి అర్ధ రూపాయి తీసి వాడిచేతిలో పెట్టాను.వాడు పాతిక నమస్కారాలు చేశాడు. పది కొండుసార్లు "బాబూజీ!" అంటూ గౌరవంగా పలకరించాడు. అందరం స్నానాలు ముగించాం.

ప్రక్కనే ఉన్న రిఫ్రెష్‌మెంట్స్‌లో భోజనాలుచేసి ఒక టెంపో మాట్లాడుకుని జాన్సీఫోర్ట్ చేరుకున్నాం. ఊరిమధ్యలో చాలా ఎత్తుగా ఉందా దుర్గం. ఇప్పుడది పూర్తిగా మన మిలటరీ అధీనంలోవుంది. బైట మమ్మల్ని ఆపి సోదాచేసి లోపలకు పంపించారు. అంతా శిధిలావస్థలో ఉంది. పైన్నుంచి చూస్తే ఊరంతా స్పష్టంగా కనిపిస్తోంది. ఓ ప్రక్కన పెద్ద బంగళా కట్టారు. ఇంగ్లీషువాళ్ళు ఉపయోగించిన

ఫిరంగి ఒకటి అక్కడ ఉంది! కోట వెనుకవేపు ఒకచోట ఒకబోర్డు పెట్టారు.

"ఈ ప్రదేశంనుంచి ఝాన్సీలక్ష్మీబాయి గుర్రంపై దూకి పారిపోయింది!'' అని దానిమీద వ్రాసింది.

అక్కడినించి క్రిందకు చూస్తే కళ్ళు తిరిగినయి. అగాధంలా వుంది.

"గుర్రంపై దూకిందంటే, గుర్రంతో సహా దూకిందా. లేక క్రింద గుర్రం ఉంటే దానిమీదకు ఆవిడ దూకిందా?'' అనడిగాడు సారధి.


ప్రక్కనున్న పెద్దమనిషిని మా అనుమానం తీర్చమని ఇంగ్లీషులో అడిగాం.

''నాకు తెలీదు'' అని హిందీలో చెప్పి మావంక చురచురచూసి వెళ్ళిపోయాడు.

''బ్రిటిష్‌వాళ్ళు వదిలినా వాళ్ళభాషను పట్టుకొని వ్రేలాడుతున్నారు సిగ్గులేక!'' అన్నాడు మరో అతను. సారధికి వళ్ళు మండింది. ''మిస్టర్! ఒక్క నిమిషం!'' అంటూ అతనిదగ్గరకు నడిచాడు.

''వాళ్ళ దుస్తులు, వాళ్ళ హెయిర్ స్టయిలూ- వాళ్ళ ఆహారాలూ మాత్రం ఎందుకు అనుసరిస్తున్నారు మీరు? ఇంగ్లీషు సినిమాలెందుకు చూస్తున్నారు? ఇవన్నీ కావాలిగాని, భాష ఒక్కటీ చెడయిపోయిందా?'' అంటూ కడిగేసి తిరిగి వచ్చాడు. ఆ దుర్గం మాకు ఆశాభంగం కలిగించిందనే చెప్పాలి. స్టేషన్‌కి తిరిగి వస్తూంటే చాలామంది ఆడపిల్లలు సైకిళ్ళమీద తిరుగుతూండటం కనిపించింది. ఇంకో తమాషా ఏమిటంటే మొగుడూ, పెళ్లాం ఇద్దరు పిల్లలూ ఒకే సైకిలుమీద వెడుతున్నా పోలీసులు పట్టుకోవడంలేదు'' మన పోలీసుల్ని ఓసారి ఇక్కడికి పంపిస్తే వీళ్ళను చూసయినా బుద్ధితెచ్చుకుంటారేమో!'' అన్నాడు సారధి. ఆ ఊళ్ళో మంచి హోటల్ ఒక్కటికూడా కనిపించలేదు. మా ఊళ్ళో గునపంగాడి హోటల్లోలాగా రోడ్డుమీదకే దుకాణాల్లా ఉన్నయ్యి. రోడ్డుకానుకునే పెద్ద కళాయిలు పొయ్యిమీద ఉన్నాయి. వాటిల్లో వేడి జిలేబి తయారుచేస్తున్నారు. ప్రక్కనే ఉన్న ఇంకా పెద్ద కళాయిల్లో పాలు కాగుతున్నాయి. రోడ్డుమీద దుమ్మంతా తప్పకుండా వాటిల్లో పడేట్లు వాళ్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిసిపోతుందెవరికయినా. అయినాగాని అక్కడే నుంచుని చాలామంది చదువుకున్నవాళ్ళుకూడా ఆ జిలేబి, స్వీట్సూ తిని, ఆ మురికి పాలు త్రాగేసి వెళ్ళిపోతున్నారు. వాళ్లేమయినా అనుకుంటారేమోనని, మేమూ అవే తిని, ఆ పాలు త్రాగేశాం. తాతయ్యా నవేమిరా అనేసి ముట్టుకోవన్నాడు. నిజంచెప్పొద్దూ దుమ్ముపడితే పడింది చాలా రుచిగా ఉన్నాయనిపించింది. ఆ మర్నాడుదయం పాసింజరులో బయల్దేరి రెండోరోజు ఉదయం

అలహాబాద్ చేరుకున్నాం. మామూలుగానే వెయిటింగ్ రూమ్‌లో స్నానాలు వగైరా ముగించి, స్టేషన్ బయటికొచ్చాం. స్టేషన్ ఎదురుగ్గా ఉన్న హోటల్ వాళ్ళు పోటీలుపడి గట్టిగా మమ్మల్ని రమ్మంటూ అరవటం మొదలు పెట్టారు. ఇక్కడా అంతే! అవి దుకాణాల్లా ఉన్నాయి. ఒక స్థలం చాల్లేదు. హోటలంతా మేమే ఆక్రమించేశాం. అందరికీ పూరీలు ఆర్డర్ చేశాం. అరగంట తర్వాత రెండు ప్లేట్లు తెచ్చి మా ముందుంచాడు వాడు. ఉన్నవి నాలుగే ప్లేట్లనీ, అంచేత ఆలస్యం అవుతుందనీ చెప్పి మరో రెండు ప్లేట్లలో కూడా తెచ్చాడు. నలుగురూ తింటేగాని



హోటల్‌వాడు పరుగెత్తుకుంటూ మాదగ్గర కొచ్చి దీనంగా బ్రతిమాలాడాడు తన హోటలుకు రమ్మని. వాడిని చూస్తుంటే మా అందరికీ ఏడిపేద్దామన్నంత జాలి కలిగింది.

"పోనీలే, వీడిహోటలుకే పదండ్రా" అన్నాడు తాతయ్య. మా అందరికీ సరిగా మరో ఇద్దరు తింటానికి వీల్లేదు. ఈ విధంగా తప్పులు కాదా! ఎలాగయితేనేం కాఫీ టిఫెనూ ముగించేసరికి పదయిపోయిందక్కడే. అక్కడినుంచి త్రివేణి సంగమం చూడ్డానికి బయలుదేరాం. పురోహితులు కిటకిట లాడిపోతున్నారక్కడ. వాళ్ళని "పాండే" అనిపిలుస్తారు. మాట్లా

డితే మంత్రం చదువుతున్నారు. ఒడ్డున చాలా బోట్లున్నాయి. మనిషికి పది రూపాయలవుతుందన్నాడు బోటువాడు. మాకు అప్పటికే ఇలాంటి విషయాల్లో బాగా అనుభవంఅవడంమూలాన మనిషికి రెండు రూపాయలు చొప్పున బేరం కుదుర్చుకున్నాము మాతోపాటు తనూ రావాలనీ, లేకపోతే పైనున్న పెద్దలు విరుచుకు పడతారని చెప్పి, ఒక 'పాండే' తనూ బయల్దేరాడు. పడవ ఊగుతూ వెడుతుంటే మాకుభయం వేసింది. గంగానది సుడులు తిరుగుతూ ప్రవహిస్తోంది. మధ్యకు తీసుకెళ్ళాడు వాడు.

''అదిగో అటుచూడండి లేత ఎరుపు నీళ్ళు- అది జమున- మట్టిరంగు నీళ్ళు సరస్వతి- పచ్చరంగువి గంగానది.... అందరూ తలో అర్ధరూపాయి నదిలో పడేయండి పుణ్యం వస్తుంది!" అన్నాడు బోటువాడు. అంటూండగానే ప్రళయం వచ్చినట్లు మంత్రాలు చదివేయసాగాడు పాండే.

''త్వరగా నా డబ్బివ్వండి" అన్నాడు పడవవాడు.

''ఒడ్డుకివెళ్లాక ఇస్తాంకదా!''అన్నాడు సారధి హిందీలోనే.

''నీ భాష నా కర్ధంకావటంలేదు. నా డబ్బు ఇవ్వకపోతే పడవ ఇక్కడినుంచి కదలదు!'' అంటూ వచ్చీరాని ఇంగ్లీషులో అన్నాడు వాడు.

''ఇచ్చెయ్యరా! ఆ లంబాడీకొడుకుతో కజ్జాలెందుకు?'' అన్నాడు తాతయ్య భయంగా. అర జనాభా ఆయన్ని సపోర్టు చేశారు.

సారథి వాడి పన్నెండు రూపాయలిచ్చేశాడు. ఆ డబ్బు తిరిగి సారథి మొఖాన్న విసిరికొట్టాడు వాడు.

"పాతిక రూపాయ లివ్వండి!'' అన్నాడు తాపీగా.

''అదేమిటి! మనిషికి రెండు రూపాయలని మాట్లాడుకొన్నాంగా?'' అడిగాడు సారథి కోపంగా.

"పన్నెండు రూపాయలు నది మధ్యకు రావడానికి. తిరిగి వెళ్ళడానికి మరో పన్నెండు ఇవ్వండి. లేపోతే దిగి పొండి త్వరగా!'' అన్నాడు వాడు.

"రాస్కెల్! అంతా మోసం! నిన్ను తంతాను'' అంటూ లేచి నుంచున్నాడు సారథి కోపంగా.

''ఎలా తంతావోయ్ పడవ ఇక్కడే ముంచేస్తాను జాగ్రత్త!'' అన్నాడు వాడు ఏమాత్రం చలించకుండా.

''నది మధ్యలో పోట్లాట మంచిది కాదురా!'' అన్నాన్నేను కాసేపాలోచించి. వాడి చేతిలో పాతిక రూపాయలు భోరున ఏడుస్తూ పోశాము.

"మరి నా సంగతో?''అన్నాడు పాండే.

వాడి చేతితో రెండ్రూపాయాలు పడేశాము.

'పది' కావాలన్నాడు వాడు కోపంగా.

"పీ పిలక కత్తిరించేస్తాను!" అన్నాడు సారధి వాడిమీదకు పోతూ. వాడు బొడ్లోంచి ఓ చిన్న సైజు కత్తి తీశాడు ఆత్మరక్షణ కోసం.

"వాడి జోలికి పోకండి! ఓ పోటు పొడిచాడంటే మూడ్నెల్లు ఆస్పత్రిలో ఉండాలి. ఎందుకొచ్చింది?" అంటూ సారధి భార్య వాడివి వెనక్కు లాగేసింది ఆ ప్రదేశం నుంచి బయట పడేసరికి ఇంకా ఇలాంటి చాలా మోసాలకు గురయి పోయాం.

"ఇది పుణ్యక్షేత్రమన్న రాస్కెల్ ఎవడు! పాపాలు చుట్టుకొంటాయి!" అన్నాడు సారధి.

"అందాకా ఎందుకూ ఎక్కడలేవి మోసాలూ-అవినీతి తిరుపతిలో లేవూ? ఒక్క స్వామి తప్పితే మిగతాదంతా మోసమే!" అన్నాను.

తాతయ్య ఒప్పుకొన్నాడు. ఇలాంటి వన్నీ అసలు ప్రభుత్వం మొత్తం తీసేసు కోవాలన్నాడు. 'ప్రైవేటు' అనేదే ఉండ కూడదన్నాడు.

మర్నాడు ప్రొద్దున్న ఎనిమిది గంట లకు బరోనీ చేరుకొన్నాం. అక్కడినుంచి మీటర్‌గేజ్ బండి.

"మనం నార్త్ బెంగాల్‌లోకి ప్రవే పిస్తున్నాం. ఇక్కడ తిండేమీ దొరకదని ఒకరు చెప్పారు గదా! అందేత ఫుల్‌గా టిఫిన్ తినేద్దాం!" అన్నాను. మద్రాస్ కాంటీన్ దగ్గరకెళ్ళి తలో రెండు వేడి మసాలా దోశెలు తిన్నాం. అయితే మేం అనుకొన్నదంతా నిజం కాలేదు. దోవలో తినుబండారాలు కనిపిస్తూనే వచ్చినయి.

సిలిగురి చేరుకొనేసరికి రాత్రి రెండ యింది.

'కాల్ సన్యాల్' ఇల్లీ ఊళ్ళోనే ఉంది అన్నాడు సారధి.

పాట్ రియాట్

✻ టీచరు : షాజహాన్ దేశ భవిష్యత్తుకు ఏం చేశాడు?

మొ. విద్యార్థి : తాజ్ మహల్ కట్టించాడు.

రెం. విద్యార్థి : పాకిస్తాన్ విభజనకు కారకుడయ్యాడు.

మూ. విద్యార్థి : ఔరంగజేబును మహారాజును చేశాడు.

నా. విద్యార్థి : తాజ్‌మహల్ సందర్శించిన ప్రతివాళ్ళూ ప్రేమలో పడేట్లు చేసి, స్వంత సమాధులు కట్టుకునేందుకు పునాది వేశాడు.

''కాల్ సన్యాలంటే ఆ బెంగాలీ యాక్టరే గదా!" అంది వాళ్ళావిడ.

''తెలీపోతే నోర్మూసుక్కూచోవాలి గాని, అలాగే వాగేయకూడదమ్మా! తప్పు అతను నక్సలైట్ లీడర్. సంవత్సరం క్రితం పోలీసులకు దొరికిపోయాడు.''

అందరం ప్లాట్‌ఫాంకి ఓ మూల పక్కలు పరచి పడుకొన్నాం. తెల్లారుతూండగానే ఓ చిన్న హోటల్లో వేడివేడిగా చేస్తున్న జిలేబీలు తలో ప్లేటూ తీసుకున్నాం. అప్పటి కప్పుడే సారధీ రెండు బెంగాలీ ముక్కలు నేర్చేసుకున్నాడు.

''నమోసాలు అవిశనూనెతో వండు తారని తాతయ్య తినలేదు. రెండుగంటల తర్వాత న్యూజల్పాయ్ గుడినుంచి గుప్ గుప్‌మంటూ డార్జిలింగ్‌పోయే బండి వచ్చి ఆగింది. సరిగా మనిషంతెత్తున్నాయి పెట్టెలు, ఇంజనుకూడా అంతే ఓ చిన్న ఇనప్పెట్టెల గుండు. అందరం ఓ పెట్టెలో సర్దుకున్నాం. పచ్చని ''టీ'' ఎస్టేట్స్ మధ్యనుంచి పోతోంది బండి. దూరంగా హిమాలయపర్వతాలు స్పష్టంగా కనిపించసాగినయి. ఓ స్టేషనులో బండి ఆగిపోయింది. అక్కడ ఓ ఇంజన్‌కు మూడు పెట్టెలు తగిలించి రెండురైళ్ళుగ మార్చారు. మొదటి బండి కాస్త దూరం వెళ్లాక రెండోబండి దాని వెనుకనే బయల్దేరింది. బండి అంత స్లోప్ ఎక్కుతుంటే చాలా తమాషాగా అనిపించింది. గంటయేసరికి రెండు పర్వతాలు చుట్టేశాయి. రైల్వేలైను ఆనుకొనే రోడ్డు. రోడ్డుమీద వచ్చే పోయే కార్లకి, రైల్లో కుర్రాళ్ళు కొంతమంది టాటా చెపుతున్నారు. మధ్యమధ్యలో బండి వెళుతుండగానే దిగి మళ్ళీవచ్చి అందుకుంటున్నారు. అంత నెమ్మదిగా వెళుతుంది బండి

ఓ చోట హటాత్తుగా మధ్యలో ఆగిపోయింది బండి. అందరూ ఏమయిందా అని దిగివెళ్ళారు చూడడానికి. నేనూ సారధికూడా వెళ్ళాం, రైల్వే లైనుమీద అడ్డంగా పెద్దపెద్ద కొండరాళ్ళు మట్టిపడి వున్నాయి. ఇద్దరు కూలివాళ్లు వాటిని చకచక తీసివేస్తున్నారు. పావుగంట తర్వాత తిరిగి బయలుదేరింది బండి. ఓ ప్రక్క బ్రహ్మాండమయిన అగాధం. మరో ప్రక్క ఎత్తయిన కొండలు. అక్కడక్కడా చెక్కతో కట్టిన ఇళ్లు— గిజురుమంటూ చెట్లు.... మధ్య మధ్య చిన్నచిన్న జలపాతాలు కనబడుతున్నాయి. ''ఘూమ్'' అనే ఊరు చేరుకొనేసరికి పన్నెండయిపోయింది. అది డార్జిలింగ్ కంటే చాలా ఎత్తయిన ప్రదేశం. అక్కడ ఫ్రై చేసిన గుడ్లు, చాపలూ, రైలు దగ్గిర అమ్ముతున్నారు. చాలా ఖరీదయిన తినుబండారాలుగా కనిపించియ్యవి. ఘూర్కాలు, నేపాలీలు ఎక్కువగా ఉన్నారక్కడ. చెక్కతో కట్టిన అందమయిన కాబిన్లలోంచి తెల్లని ఆడపిల్లలు- బొమ్మల్లాంటి చిన్నపిల్లలతో రైల్లో పోయే వారికి 'టాటా' చెప్పేస్తున్నారు అంద


పార్లే గ్లూకో-
బిస్కట్లు
ఎక్కువ రుచిగలవి-
ఎక్కువ శక్తితో
నిండినవి
విటమిన్లు,
ప్రొటీన్లు, కాల్షియమ్‌వున్న
పాలు, గోధుమ, పంచదార,
గ్లూకోస్‌ల శ్రేష్టత
ఎల్లప్పుడూ వీటిలో
వుంటాయి.
PARLE
BISCUITS
Gluco
everest/306h/PP Tel
పిల్లలు పార్లే బిస్కట్లు తినాలి
పెరిగి ఆనందంతో వుండాలి
ారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు
గ్లూకో

రికీ చిన్న కళ్ళు. వెడల్పాటి నుదురూ. పెద్ద ముఖం చూడ్డానికి తమాషాగా వున్నారు. కొంతమంది ఆడపిల్లలు. మన సిన్మాల్లో హీరోయిన్లు దేనికీ పనికిరానంత అందంగా వున్నారు, స్టేషన్‌చుట్టూ మంచు పట్టేసింది క్రమంగా. కాసేపయింతర్వాత తిరిగి బయల్దేరింది. అక్కడి నుంచి డార్జిలింగ్ కొంచెం పల్లంలో ఉంది అంచేత తేలిగ్గా పోతోంది బండి కాసేపట్లో డార్జిలింగ్ స్పష్టంగా కనిపించ సాగింది స్టేషన్‌బయట కొన్ని జీపులు, కార్లు ఆగి ఉన్నాయ్య ఒక జీపువాడు సామానంతా తన జీపులో వేశాడు మా అనుమతి లేకుండానే ఏదయినా ఒక లాడ్జింగ్‌కు తీసుకెళ్ళమని చెప్పాను వాడికి

"ఎంతిలో కావాలి?" అనడిగాడు అనుమానంగా

"అసలు ఇక్కడి రేట్లెలాఉన్నాయి?" అడిగాడు సారథి

"మంచి లాడ్జయితే రోజుకు గదికి యాభై రూపాయలు. రెండో రకం రోజుకి ఇరవై. మూడోరకం అంత బాగుండవులెండి- ఏడు రూపాయలనించి పదిరూపాయలవరకూ___"

అప్పటికప్పుడే సారథి లెక్కలు కట్టి మేము ఆరోగ్యంగా తిరిగి వెళ్ళాలంటే మూడోరకం లాడ్జిలే మంచివని నిర్ణయించాడు, జీపు అయిదు నిముషాల్లోపలే ఓ పెద్ద కాంపౌండ్‌లో ఆగింది. మమ్మల్ని చూడగానే మేడమీదనుంచి లాడ్జి ఓనరు మెట్లు దిగి పరుగెత్తుకుంటూ వచ్చాడు. మా అందరకూ మూడు రూములు తీసుకొన్నాం భోజనంతో సహా రోజుకి మనిషికి ఏడ్రూపాయలన్నాడు.

"అద్భుతం! చాలాచీప్!" అన్నాడు సారథి కాని వాడిచ్చిన గదులకీ, భోజనానికీ అదికూడా దండగేనని తర్వాత తేలింది రూములో రెండు మంచాలూ- గడ్డిపరుపులూ- లోపల ఐస్‌లా చల్లగా వచ్చే పంపు నీళ్ళు- మురికి రగ్గులూ వెగటు కలిగించాయి వీటికితోడు కర్రలాగా బిగుసుకుపోయిన రొట్టులూ- మేకుల్లాంటి అన్నం- రుచీ పచీ లేని కూరలూ రెండ్రోజులకు మించి అక్కడ ఉంటే బొందితో కైలాసం చేరుకోవచ్చనిపించింది అక్కడ కాఫీ- భోజనాలు చేసే టైమేమిటని హోటల్‌వాడిని అడిగాము

"ప్రొద్దున్నే ఆరింటినుంచి పదివరకూ టిఫిన్- పదింటినుంచి రెండింటివరకూ భోజనం- మూడింటినుంచీ సాయంత్రం అయిదింటివరకూ 'టీ'- ఏడింటినుంచీ సాయంత్రం తొమ్మిదింటి వరకూ భోజనం" అన్నాడు వాడు.

"మరి ఊరు చూసేదెప్పుడు?" అన్నాడు తాతయ్య అనుమానంగా.

"చూడకపోయినా ఫర్లేదు, కొంత మంది వీటితో టైం చాలక చూడకుం

డానే వెళ్ళిపోతూంటాడు!'' అన్నాడు వాడు నవ్వుతూ

తాతయ్యని చిన్నిగాడిసీ నిద్రపుచ్చేసి మేము సరాగా ఊళ్ళోకి బయలుదేరాం. అక్కడ ఏ వస్తువు చూసినా ధర ఆకాశా న్నంటుతోంది కొంచెం మెదిగాం ఓ షాపు వాడిని,

''ఇక్కడికొచ్చేవాళ్ళందరూ సాధార ణంగా ధనవంతులు. పైగా ఫారిన్ టూరిస్టులుకూడా వస్తూంటారు.... ఇంతకూ మీరు మద్రాసీలా?'' అనడిగాడు ఒకతను.

''కాదు, ఆంధ్రాస్!'' అన్నాము గొప్పగా.

''వాళ్ళెవరు? మందేశమేనా?'' అనడి గాడు ఆశ్చర్యంగా.

వాడి మీదపడి పీకేద్దా మన్నంత కోపం వచ్చింది గానీ కాసేపటికి అది వాడిమీద జాలిగా మారిపోయింది. ఎందుకంటే ఆంధ్రులనే ఓ జాతి మనదేశంలో ఉం దన్న సంగతి ఉత్తరదేశం వాళ్ళెవరకూ తెలీదు. సంగతి చెప్పాక ఆ షాపు వాడికి చాలా సంతోషం కలిగింది. చేయిచాపి కరచాలనం చేశాడు.

''ఆంధ్రులు మీ నలుగురేనా? ఇంకెవ రయినా ఉన్నారా?'' అనడిగాడు, ఇంకా బోలెడు మందున్నారని చెప్పాము, మొత్తం నాలుగు కోట్లు అందామనుకొని, ఇక అట్టే మాట్లాడితే పరువు పోయేట్లుందని అక్కడి నుంచి బయటపడ్డాం గార్డెన్‌కు వెళ్ళి తిరిగి చూడసాగాము. అప్పటికే చలి బాగా ఎక్కువయింది.

''ఇన్నాళ్ళకు కుదిరింది, మన హనీ మూన్!'' అన్నాను మా ఆవిడతో.

ఆవిడ క్రొత్త పెళ్ళికూతురిలా సిగ్గు పడింది.

మా ప్రక్కనే ఢాంమ్మంటూ ప్రేలిన శబ్దం విని ఇద్దరం ఉలిక్కిపడ్డాం.

మాకొక్కింత్ది దూరంలో కుక్క అరుస్తూ క్రిందకు ఒరిగిపోయింది.

భయంగా చుట్టూ చూశాం.

''అదిక్కడ మామూలే! కుక్కల్ని చంపేయడానికి వాళ్ళకు లైసెన్సు ఉంది, చంపిన కుక్కకల్లా డబ్బుకూడా ముడు తుంది....'' అన్నాడు ఓ పెద్ద మనిషి ఇంగ్లీషులో.

ఈలోగా సారథి వాళ్ళు మావద్గర కొచ్చారు. అందరం కాసేపు తిరిగి లాడ్జికి చేరుకొన్నాం. ఆ రాత్రి చలికి ఎవ్వరికీ నిద్రపట్టి లేదు, ఒక్కొక్కరూ రెండు రగ్గులు కప్పుకొన్నా బట్టల్లేకుండా ఐస్ మీద పడుకొన్నట్లుంది. మర్నాడు పదింట వరకూ ప్రక్కల మీదనుంచి లేవలేక పోయాం, మధ్యాహ్నం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన టెన్సింగ్‌ని చూడ్డాని కెళ్ళాం. ఆయన అక్కడే ఒక మౌంటె నీరింగ్ ఇనిస్టిట్యూట్ నడుపుతున్నారు,

నాలుగు సార్లు షేక్‌హాండిచ్చి పావు గంట సేపు ఇంగ్లీషులో మాట్లాడాము. బయటి కొచ్చాక సారధి తనక్కూడా ఆ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి అక్కడే ఉండి పోవాలనుందన్నాడు. కానీ వాళ్ళానిదప్పు కోలేదు.

"ఇంటి దగ్గర పల్లవ్వీ ఎవరు చూస్తాడు మీ తాత?" అంటూ కసురు కొంది. ఆ సాయంత్రం కూడా ఆరింటి నుంచే విపరీతమయిన చలి మొదలయింది కిటికీలో నుంచి కాంచనగంగ పర్వతం మసగ్గా కన్పించసాగింది. ఎనిమిదింటికీ భోజనాలు ముగించి రగ్గులు కప్పుకొని పడుకొన్నాం పెద్ద హోటళ్ళల్లో ప్రతి రూములోనూ హీటర్స్ ఉంటాయట. వేణ్ణీళ్లపై పులుంటయ్యట మాకు అలాంటి హోటళ్ళకు వెళ్ళలేక పోయినందుకు మా మీదే కోపం వచ్చింది. తెల్లారుజామున మూడు గంటలకు హోటల్ బయట జీపు హారన్ వినిపించింది. ఆ రోజు "టైగర్ హిల్స్" చూడ్డానికి వెళ్ళాలని నిర్ణయించుకొన్నాం. తాతయ్య చిన్నిగాడూ ఆ చలిలో రావటం కష్టమని మేం నలుగు రం జీపులో బయల్దేరాం అక్కడికి చేరే సరికి నాలుగవుతోంది. అప్పటికే ప్రదేశ మంతా ఎర్రని రంగు పులుముకొంది. ఉండుండి అన్ని శిఖరాలూ రంగులు మారుతున్నాయి.

సరిగ్గా నాలుగూ నలభై కల్లా సూర్యుడు ఉదయం చేసాడు. చూడ్డానికొచ్చిన కొంత మంది మంత్రాలు చదువుతూ నమస్కా రాలు చేశారు. తిరిగి వచ్చేటప్పుడు దోవలో పందుల 'జూ' చూశాము. చాలా పందు లకి ఇంగ్లీష్ యాక్టర్ల పేర్లు పెట్టారు.

"పొలిటీషియన్ల పేర్లు పెడితే బావుం దేమో?" అన్నాడు సారధి.

తిరిగి లాడ్జి చేరుకొనేసరికి. తెల్లారి తొమ్మిదయి పోయింది.

మధ్యాహ్నం ఓసారి మార్కెట్ అంతా తిరిగి నేపాలీ టోపీలు కొనుక్కొన్నాము. దిగేప్పుడు సర్దాగా కార్లో ప్రయాణం చేద్దా మనిపించింది. ఓ టాక్సీ మాట్లాడుకొని సిలిగురి బయల్దేరాం. సిలిగురి చేరుకొనే సరికి సాయంత్రం అయిదవుతోంది. అక్కడ మామూలు వాతావరణం—చెమ టలు క్రక్కుతూ ఎండ—ప్రజలు— స్వంత ఊరు చేరుకొన్నట్లనిపించింది. ఊరంతా మావోనినాదాలు బెంగాలీలో వ్రాసి ఉన్నాయి. ఓ చోట ఇంగ్లీషులో "రెడ్ సెల్యూట్ టూ శ్రీకాకుళం" అని వ్రాసి ఉంది. అది మంచో, చెడో మాకు తెలీదు. కాని మా ఆంధ్రదేశంలోని ఓ ఊరి పేరు హిమాలయపర్వతాల దగ్గర గోడల మీద కంపటం బాగుందనిపించింది.

"ఆ లెక్క కొస్తే మన రాష్ట్ర రాజ ధానిలో అన్ని గోడల మీదా వ్రాసిన నినా దాలు చూసి కూడా మనం గర్వపడాలి?" అన్నాడు సారధి.


స్టేషన్ చేరుకొని అందరం రైలు

కోసం ఎదురు చూడసాగాము. సారధి భార్య మా ఆవిడతో అంటోంది.

"ఇది హనీమూనా? ఎవరయినా వింటే నవ్వుతారు. ప్రతిఖర్చుకీ మొహం చూసుకొని, కాఫీకోసం బేరాలూ.... పోట్లాటలూ సాగించి—తీరా డార్జిలింగ్‌లో ముష్టి హోటల్లో దిగి—చలికిచచ్చి—నిద్రలులేక ఎవరో తరుము కొచ్చినట్లు రెండ్రోజుల్లో తిరుగు ప్రయాణం పెట్టుకొని—ఒక సుఖమా? ఛ! ఇంకెప్పుడూ ఇల్లు కదల గూడదు...."

కాసేపటి వరకూ ఎవ్వరూ ఏమీ మాట్లాడ లేదు.

"అదన్న మాట కూడా నిజమేరా!" అన్నాడు సారధి కాసేపు ఆలోచించి.



"మన పిచ్చిగాకపోతే మనలాంటి సగటు మనుషలకి మనదేశంలో హనీమూన్లేమిట్రా? డబ్బు ఖర్చవుతోంటే లోపల ఒకటే భయం. బాధ. ఈడబ్బిలా వృధా చెయ్యకుండా ఉంటే మనకేదయినా అవసరానికి ఆదుకొనేదేమో అన్న బెంగ. తాతయ్య మనవెంబడి లేకపోతే ఏమయే వాళ్ళమూ అన్న దిగులు...."

వాడి మాటలు వింటూంటే నాకూ దిగులు పట్టుకొంది.

"నిజంగా మేము డబ్బు వృధా చేశామా?" దూరంగా ఏదో రైలు కూత వేసుకొంటూ వస్తోంది. ప్రయాణీకు లందరూ హడావుడిగా లేచినుంచున్నారు

—: అయిపోయింది: —

# మతిమరుపోపనిషత్

భారతదేశంలో మతిమరుపు ప్రాపెర్టర్లలో పీతాంబరానికి అగ్రతాంబూలం ఇవ్వాలి. క్రికెట్ ఆటకు సోబర్స్ ఎలానో, హాకీకి ధ్యాన్‌చంద్ ఎలాగో ఆబ్ సెంట్ మైండ్‌కీ, పరధ్యానానికీ పీతాంబరం అలాంటివాడు. 'మతిమరపు మహారత్న' 'పరధ్యాన సామ్రాట్' అనే బిరుదుల్ని దొరతనంవారు ఇస్తేగిస్తే అవన్నీ పీతాంబరం కైవసం చేసుకొంటాడు.


చిన్నప్పటినుంచీ పీతాంబరం అదో రకం మనిషి. లాగుకు గుండీలు పెట్టుకోవడం మరిచిపోయి క్లాసులో ఆడపిల్లల ఎదుట కూర్చొనేవాడు. అందుకేవాళ్ళు 'పోస్టాఫీస్' అని ముద్దుగా పిలిచేవాళ్ళు. చొక్కా తిరగేసుకొని, వాళ్ళ అన్నయ్య లూజు నిక్కరు వేసుకొని హడావుడిగా బడికి పరుగెత్తేవాడు. ఎప్పుడూ ఏదో తనలోతాను మాట్లాడుకొంటూ శూన్యంలో వేళ్ళు తిప్పుతూ వుండేవాడు.

ఈ లోకం మనిషి కానట్టే ప్రవర్తన వుంటూ వచ్చింది. అట్లని ఆధ్యాత్మికుడా అంటే కాదు. అమాయకుడనీ గట్టిగా చెప్పలేదు. అటు దద్దమ్మా కాదు. ఇటు అనర్హుడూ కాదు. ఒక్క చదువు విషయంలో తప్ప మిగతా వాటిల్లో ఉత్సుకత చూపించేవాడు కాదు. శారీరకంగా కాని, మానసికంగాకాని ఏ లోటు పాట్లు లేవనీ ఈ అసాధారణ ప్రవర్తన బహుశ తాతల నుంచి సంక్రమించి వుంటుందని తేల్చి చెప్పారు డాక్టర్లు అరడజనుమంది.

కట్నం కానుకలకు ఆశించకుండా కుందనపు బొమ్మలంటిదాన్ని ఏరికోరి ముడిపెట్టారు అట్లయినా దారికొస్తాడేమోనని. నాడి అంచనాలన్నీ తల్లక్రిందులయ్యాయి. అతడిలో ఏ థ్రిల్లూ లేదు. ఇక వీడిగతి యింతే అనుకొన్నారు తల్లిదండ్రులు వగైరా.

తన తలరాతకు భార్య లబలబలాడింది. కాలక్రమేణా అలవాటుపడి రాజీ పెట్టుకొంది. మొగుడ్నే గొప్ప హీరోగా అనుకొని పసిపాపని పెంచినట్టుగా అన్నీ చేస్తూ వచ్చింది. తెల్లారింది నిద్ర లేవండి. పళ్ళు తోముకోండి. కాఫీ తాగండి.... స్నానం చేయండి....అన్నం తినండి.... చొక్కా వేసుకోండి....సిగరెట్టు కాల్చండి కాలేజీకి వెళ్ళండి....ఇలా అనేది ఆమె నిత్యమూ చదివే వేదం. భార్య కొన్ని విషయాల్లో తెగించి చొరవ తీసుకోకపోతే ఆమె జీవితం మరీ దుర్భరమై వుండేది.

"ఈ వేళ లంచ్‌కు రాలేదేమండీ" అంది భార్య. "అదేమిటీ నేను యింటికొచ్చి తినిపోలేదా....ఐ....సీ అవునవును




నీ వంటే గుర్తుకొస్తోంది, లేబరేటరీలో ఏవో ప్రయోగాలు చేస్తూ తిండి మాటే మరిచిపోయా, సరిగ్గా ఒంటిగంటకు కిల్లీ నములూ సిగరెట్ కాల్చా భోజనం చేశా ననుకొని'' అన్నాడు పీతాంబరం.

''ఇంకానయం. పెళ్ళి అయిందని మర్చిపోయి దేన్నైనా ప్రేమించేరు సుమా'' అంది నవ్వేస్తూ.

ఒకసారి ఇద్దరూ సినిమాకెళ్ళారు. ఇంటర్‌వెల్‌లో పీ తా ం బ ర ం బయట కొచ్చాడు. సినిమా ఐపోవొచ్చినా తిరిగి హాల్లోకి రాలేదు. ఆట వదిలారు. భార్య వెతుక్కుంటూ ఒంటరిగా ఇంటి కొచ్చింది.

పీతాంబరం ఓ బండెడు పుస్తకాలు ముందేసుకొని బుద్ధిమంతుడైన విద్యార్థిలా వాటితో సాధన చేస్తూ కనుపించాడు.

''అదేమిటండీ. నన్ను ఒక్కర్తెనే వదిలి వచ్చేశారేం'' అంది ఆమె

''అరెరె! సినిమాకు మనిద్దరం పోయామా! నువ్వు పేరంటానికి వెళ్ళావను కొన్నా. సినిమా బోర్‌గా వుంటే ఇంటి కొచ్చేశా'' అన్నాడు పీతాంబరం

భూతద్దాల్లాంటి కళ్ళలోంచి విచిత్రంగా చూస్తూ.

"నా బదులు దేన్నో ఒకదాని పెళ్ళాం అనుకొని యింటికి తీసుకరాకుండా ఒక్కరే వచ్చారు అందుకు సంతోషం' అంది.

పీతాంబరం భార్య అర్జెంటుగా పుట్టింటికి వెళ్ళే పనివచ్చింది. కనీసం వారం రోజులైనా వుండాలి. అందుకామె ఎన్నో ప్రణాళికల్ని తయారుచేసింది. మరెన్నో వ్యూహాల్ని అల్లింది. పని మనిషికి ఏమేమి చేయాలో ఎలా చేయాలో ఒక రోజంతా నూరి పోసింది. దానిచేత ఆ పనులన్నీ రెండు మూడు సార్లు ఏ కరువు పెట్టించుకొని రిహార్సల్సు చేయించింది.

"అప్పలమ్మా అయ్యగార్ని కంటికి రెప్పలా కాపాడే భారంనీది. చచ్చి నీ కడుపున పుడతానే. వూరినుంచి రాగానే ఓ మంచి చీర యిస్తా. మీ బుడ్డోడికి చొక్కా కుటిస్తా. మీ అయనకు బాబుగారి పాత గుడ్డలిస్తా నే వచ్చేటప్పుడు ఆవకాయ తేస్తా నీ కోసం జాస్త ఎక్కువే తెస్తా. మీ దొరగారు ఎంతో అయిాయి మనిషి. వొంటిమీద స్పృహ వుండదు. జాగ్రత్తగా అన్నీ చూసుకోవే ఏదీ మర్చిపోవొద్దు. నేను లేని లోటు ఏ మాత్రం రానీయకు తెలసిందా బంగా వాగుతున్నా నంటే నా అదుర్దా అర్థం చేసుకోవే" అంది గుక్క తిప్పుకోకుండా చెప్తూ.

" మీరింతగా చెప్పాలమ్మా! బాబు గోరి యావరం నాకింతా ఎరికే తమరు లేని లోటు చచ్చినా రానీను మీరు బేఫికరుగా ఎల్లిరాండి. అంతానే చూసు కొంటాగా" అంది భరోసా యిస్తూ.

ముక్కోటి దేవతలకు ముడుపు కట్టి తన వంచ ప్రాణాల్ని భర్తదగ్గరే అట్టే పెట్టి ఉత్తకట్టెతో మాత్రమే ఆమె రైలెక్కింది. వారం రోజులు వెయ్యి యుగాలుగా గడిపి తిరిగి వచ్చింది. భర్త ఎప్పటిలానే వున్నాడు. చిక్కి పోలేదు. బెంగ పడ్డట్టు కనుపించలేదు. తమ చెప్పనవన్నీ అప్పలమ్మ తు.చ. తప్పకుండా అచరణలో పెట్టెవుంటుందని సంతోష పడింది.


"పోయినప్పటి నుంచీ మీదే బెంగా కంటికి కునుకే పడలేదా. మీదే ధ్యాన. ఈ వారం రోజులు ఎంత భారంగా గడిచాయో ఆ పరమాత్ముడికీ తెలుసు. అన్నట్టు.... మీకే ఇబ్బందీ లేకుండా అన్నీ సవ్యంగా జరిగి పోయాయా. పనిమనిషి అన్నీ సరిగ్గా చూపిందా" అంది భర్తతో.

"ఏ పని మనిషీ?.... ఇన్నాళ్ళూ నువ్వు లేవూ? ఓ....హో మర్చేపోయా వూరికేదో వెడతనన్నావు కదూ: అయితే వెళ్ళి వచ్చావన్నమాట. అంతా కులాసాయేనా. మరి....మరి రాత్రిళ్ళు పక్కలో పడుకొని కులాసాగా కబుర్లు చెప్పి కాలక్షేపం చేసింది. నువ్వుకాదన్న మాట!" అన్నాడు అమాయకంగా.

✻

# ఎదురుచూసిన స్వర్గం

రచన చిత్రపు హనుమంతరావ్



మీకోసం ఎవరో వచ్చారు సార్....''

అది సాయంత్రం ఆరు గంటలవేళ, చల్లనిగాలి ఆహ్లాద కరంగా వీస్తున్నది. ఆ సమయాన రావు గారు మేడ మీద 'బాల్కనీ'లో సోఫాలోకూర్చుని దినపత్రిక చూస్తున్నారు.

దినపత్రిక 'టీపాయ్' మీద పడేసి, రంగడివైపు చూస్తూ-

''పేరు కనుక్కున్నావా?'' అన్నారు రావుగారు.

''కృష్ణమూర్తిగారు సార్!''

రావుగారు నవ్వేరు.

''మరి ఆ విషయం చెప్పవేం?... ఆయన్ని పైకి రమ్మను....''

రంగడు వెళ్ళిపోయాడు రావు గారు కృష్ణమూర్తి గారికోసం ఎదురు చూడసాగారు.

కృష్ణమూర్తిగారు 'పి. ఎస్. హో' లో ఓ సీనియరు ఆఫీసరు. ఆయన కలకత్తా

వచ్చి అయిదారేళ్ళవుతుంది. రావుగారూ, కృష్ణమూర్తిగారూ స్నేహితులు.

కొద్ది క్షణాలు గడిచాయి. కృష్ణ మూర్తిగారు ఓ కవర్లకట్ట చేతబట్టుకొని మేడమీదకు వచ్చారు. రావుగారిని చూస్తూ

"గుడ్ ఈవినింగ్ రావుగారూ...." అన్నారాయన.

"గుడ్ ఈవినింగ్.... రండి.... రండి.... చాలాకాలానికి దర్శనం...."

మూర్తిగారు వచ్చి రావుగారి కెదురుగా ఉన్న సోఫాలో కూర్చున్నారు. రావుగారు మూర్తిగారి చేతిలో వున్న కవర్ల కట్టవేపు చూస్తూ-

"ఏమిటి విశేషం?" అన్నారు.

"మా పాపకి పెళ్ళి స్థిరపడింది. మీకు స్వయంగా చెప్పి వెడదామని వచ్చాను"

"ఏమిటి? అప్పుడే అరుణమ్మ పెళ్లా!" రావుగారు ఆశ్చర్యపోయారు.

"ఏమిటలా ఆశ్చర్యపోతున్నారు?"

"అరుణమ్మ ఇంకా చిన్నపిల్ల కాదు టండీ.... అప్పుడే పెళ్లేమిటని ఆశ్చర్యంగా వుంది...."

మూర్తిగారు విండుగా నవ్వేరు.

"భలేవారండి మీరు.... దానికప్పుడే ఇరవయ్యేళ్లు నిండాయి.... నాకున్నదల్లా అదొక్కర్తేకద.... దాని పెళ్ళిచేసేస్తే నా బాధ్యత తీరిపోతుంది...."

రావు గారు ఆలోచిస్తూ కూర్చున్నారు. ఇంతలో నాయరు రెండు కప్పులలో కాఫీ తెచ్చి వాళ్ళిద్దరికీ ఇచ్చాడు. రావుగారు కాఫీ సిప్‌చేసి, ఓ సిగరెట్టు ముట్టించుకొని సిగరెట్ల టిన్ను మూర్తిగారివేపు తోశారు. కృష్ణమూర్తిగారు నవ్వేసి-

'నో థేంక్స్' అన్నారు.

'మీ ఆరోగ్యం ఎలావుంటోంది....'

"ఫర్వా లేదు....ఈ మధ్య కాస్త నయమే....డాక్టరు ఓ రెండు నెలలు సెలవు పెట్టి పూర్తిగా విశ్రాంతి తీసుకో మంటున్నాడు."

"నా ఉద్దేశ్యం కూడా అదే రావు గారూ ఈ కృత్రిమ వాతావరణానికి దూరంగా వెళ్ళి విశ్రాంతి తీసుకోండి.... అలా చేస్తే మీకు ఈ మందుల అవసరం లేదు.... మీ ఆరోగ్యం దానంతటదే చక్కబడుతుంది.

"అవుననుకోండి అన్నట్లు అరుణమ్మ పెళ్ళెప్పుడు? ఏ ఊర్లో? పెళ్ళి కొడుకెవరు? ఆ వివరాలు ముందు చెప్పండి."

మూర్తిగారు దీర్ఘమైన నిట్టూర్పు విడిచారు.

"దాని పెళ్ళి ఘనంగా చేయాలని ఎంతో కాలంగా కలలు కంటున్నాను. నా కున్నదల్లా అదొక్కర్తే కద....దాని అదృష్టం కొద్దీ చక్కటి సంబంధం కుదిరింది...అబ్బాయి ఉస్మానియాలో 'ఎమ్ టెక్' పాసయి, హైదరాబాదులో 'సింథ

టిక్ డ్రగ్స్'లో ఆఫీసరుగా ఉంటున్నాడు వయసు పాతికేళ్ళు మా ఆవిడ వుంటే ఎంత సంతోషించేదో అమ్మాయి పెళ్ళి చూసే యోగం దానికి లేకపోయింది పాపం అమాయకురాలు ఎన్నెన్నో కలలు కనేది. 'పాపకి రాజా లాంటి సంబంధం చెయ్యాలండీ. పెళ్ళి ఘనంగా చెయ్యాలండీ' అంటూ ఈ మాయదారిదేవుడు పాపకి పదమూడేళ్ళు రాకుండానే దాన్ని తన దగ్గరకు తీసుకున్నాడు. పిల్లకి కన్నెధార పోసే యోగ్యత నాకు లేకపోయింది.''

ముగ్గుర్ని పిలవాలి. మేము ఎల్లుండి మెయిలో కాకినాడ వెళ్ళిపోతున్నాము.''

రావుగారు గుమ్మం వరకూ వెళ్ళి మూర్తిగారిని సాగనంపారు.

రావుగారు తిరిగి వచ్చి''బాల్కనీలో' సోఫాలో కూర్చుని దినపత్రిక చదువు దామని తీశారు. అయితే ఆయన మనసు మాత్రం దానిపై లగ్నమయింది కాదు. అది 'టీపాయి' మీద పడేసి. నిలబడి రోడ్డువైపు చూడసాగారు. రోడ్డు సందడిగా ఉంది....వచ్చేపోయే ట్రాములూ.

---

'స్వర్గం' ఎక్కడో కాదు మన చేతిలో వుంది.

జీవితం సుఖప్రదమైనా, దుఃఖానికి దారితీసినా - మానవుని మనస్సే అందుకు కారణం!

---

కృష్ణమూర్తిగారి కళ్ళు చెమర్చినాయి. కళ్ళు తుడుచుకుని ఓ కవరు రావుగారి చేతికిస్తూ.

''పెళ్ళి మా స్వగ్రామం కాకినాడలో చేస్తున్నాను. ఈ నెల ఇరవయ్యో తారీకున పెళ్ళి మీరు తప్పకుండా రావాలి. పాపను ఆశీర్వదించాలి.''

''తప్పకుండా వస్తాను....పాపకి నా ఆశీస్సు లెప్పుడూ ఉంటాయి.''

"మరి వస్తాను....ఇంకా ఇద్దరు

బస్సులూ....నడచి వెళ్ళే జనమూ ...రావుగారు అనుకున్నారు——ఇ నడచి వెళ్ళే వాళ్ళకీ. ట్రాముల్లోనూ. బస్సుల్లోనూ ప్రయాణం చేసే వాళ్ళకీ చీకూచింతాఉండవేమో?

గతం ఎప్పుడూ అందంగానే ఉంటుంది ఆ రోజుల్లో తను బస్సుల్లోనూ. ట్రాముల్లోనూ ప్రయాణం చేసే రోజుల్లో మనసు కెంత హాయిగా ఉండేది? అప్పటి మాటః కృష్ణమూర్తి మాటలు గుర్తుకి వచ్చినాయి.

'దానికప్పుడే ఇరవయ్యేళ్ళు నిండాయి.

నాతున్నదల్లా అదొక్క_త్తేకద....దానిపెళ్ళి చేసేస్తే నా బాధ్యత తీరిపోతుంది.'

ఆ మాటల్లో ఓ కన్న తండ్రి మమతా మనసులోని వ్యధా నిండి ఉన్నాయి. రావు గారు కళ్ళు మూసుకుని, కణతల్ని చేత్తో రుద్దుకున్నారు.

''సార్....''

రావుగారు కళ్ళు విప్పి వెనుదిరిగి చూశారు. రంగడు అమాయకంగా చూస్తు న్నాడు.

''ఏమిట్రా రంగా.''

''సార్....మీకు క్లబ్బుకి టైమయింది సార్....డ్రయివరు మీ కోసం చూస్తు న్నాడు''

''క్లబ్బుకా?''

''అవున్సార్.''

రావుగారు కొద్దిక్షణాలు ఆలోచించి.

''ఇవాళ క్లబ్బుకి వెళ్ళన్రా రంగా...'' అన్నారు.

''క్లబ్బుకి వెళ్ళరా సార్?....''నమ్మలే నట్లు ఆయన వైపు చూస్తూ అన్నాడు రంగడు.

''అవున్రా....ఏమిటలా గుడ్లప్పగించి చూస్తావ్? వెళ్ళి డ్రయివరుని ఇటికిం వెళ్ళిపొమ్మని చెప్పు....''

రంగడు పరుగున క్రిందకు వెళ్ళి డ్రయివరుతో అన్నాడు.

''ఇవాళ అయ్యగారు క్లబ్బుకి వెళ్ళ రటనిన్ను ఇంటికి వెళ్ళి పొమ్మన్నారు.'' డ్రయివరు యూసఫ్ ఆశ్చర్య పోయాడు. తోటపని చేస్తున్న గంగూరామ్ నాలుగం గల్లో రంగడి దగ్గరకు వచ్చి.

''అయ్యగారు క్లబ్బుకి వెళ్ళరూ?.... ఆశ్చర్యంగా వుంటే ఎంచేతో?....' అన్నాడు.

''ఏమో నాకూ తెలీదు...'' అంటూ రంగడు మేడమీదకి వెళ్ళిపోయాడు.

రావుగారి దిన చర్యలో ఏ రోజూ మార్పంటూ ఉండదు అన్నీ టైము ప్రకారం జరిగి పోవాల్సిందే! ఆయన ఆఫీసు ముందుగా వదలడం కాని, ఆఫీ సుకి సెలవు పెట్టడంకాని జరుగదు. వంట్లో బాగున్నా, బావుండక పోయినా సాయంత్రం మయ్యే సరికల్లా క్లబ్బులో ఉండాల్సిందే! అందువల్లనే డ్రయివరు యూసఫ్‌కీ, తోటమాలి గంగారామ్‌కీ, రంగడికి ఆయన క్లబ్బుకి వెళ్ళకపోవడం వింతగా తోచింది.

రంగడికి దాదాపు పదిహేనేళ్ళ వయ సుంటుంది. అయిదేళ్ళ క్రితం ఓ రోజు సాయంత్రం గంగూరామ్ రంగడిని వెంట బెటుకుని వచ్చాడు.

''సార్....వీడి తండ్రి 'జూట్' మిల్లులో పని చేసేవాడు సార్ ఈ మధ్య ఏక్సిడెంటులో పోయాడు. తల్లి చిన్న ప్పుడే పోయింది దిక్కులేనివాడు ఏదైనా పని ఇప్పించండి సార్....''

రావుగారు రంగడి వైపు చూశారు. వాడికి మహావుంటే పదేళ్ళ వయసుం టుంది. వాడేం పనిచెయ్య గలడు?

ఈ కుర్రాడు ఏంపని చెయ్య గలడు గంగూరామ్?....''

ఇల్లు కనిపెట్టుకుని ఉంటాడు సార్''

రావు గారు క్లబ్బుకి వెళ్ళే తొందర్లో ''సరే ఉండమను....'' అన్నారు.

రంగడు ఆయింట్లో ప్రవేశించిన క్షణ



మెలాంటిదో కాని కొద్దిరోజుల్లోనే రావు గారికి వాడిపై సదభిప్రాయం కలిగింది. వాడి గుణం మంచిది. చురుకుతనమూ, తెలివి తేటలూ ఉన్నాయి; ఎప్పుడూ శుచిగా ఉంటాడు. ఆయనకు ఏది కావాల్సొచ్చినా 'రంగా' అంటారు. ఆయన నోటంట మాట రావడమే తరువాయి, ఇంట్లో ఎక్కడ వున్నా. 'వస్తున్నాసార్'

అంటూ ఆయన ముందుకి వస్తాడు. ఆ యింట్లో రావు గారితో ధైర్యంతో నర దాగా మాట్లాడ గలవాడు రంగడు మాత్రమే. ఆయన ఏ పూరైనా కంపెనీ పనిమీద వెడితే వాడు కూడా ఉండాల్సిందే 'నువ్వు కూడా ఎందుకురా?' అంటా రాయన రంగడు అమాయకంగా' నేను రాక పోతే ఎలా సార్....అక్కడ మీ పను లెవరు చూస్తారు సార్? అంటాడు. వాడి అమాయకత్వానికి నవ్వి.

"ఒరేయ్ రంగా ఈ లోకం అంతా డబ్బుతో నే ఉందిరా....డబ్బుతో సాధించ లేని దంటూ ఏదీ లేదురా...." అంటా రాయన

రంగడికి ఆయన మాటలు అర్థం కావు.

రంగడు రావుగారి వైపు చూస్తూ నిల బడ్డాడు. 'అయ్యగారు దేని విషయమై అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారో? వాడికి అర్థం కాలేదు. అయ్యగారికి వంట్లో బావుండ లేదేమో?' అని మరోసారి అనుకున్నాడు. ఆ విషయం నిర్ధారణ చేసుకోడానికి "వంట్లో బాగుండ లేదా సార్?... " అన్నాడు.

రావుగారు దీర్ఘమైన నిట్టూర్పు విడుస్తూ

"వంట్లో బాగానే ఉంది రా మనసే బావుండలేదు" అన్నారు.

డాక్టరుకి ఫోను చేసి చెప్పేదా సార్?...."

రావుగారు నవ్వు తెచ్చి పెటుకుని,

"మనసులోని వ్యధను ఏ డాక్టరూ పోగొట్ట లేడురా...." అన్నారు.

"ఇవాళ మీరు రోజులా లేరు సార్..."


రావుగారు నిటూర్చి, అన్నారు.

రంగా...గతం చాలా అందమైందిరా దాని గుణం నుసి బారిన నిప్పులాంటిది గాలివీస్తే నుసి ఎగిరి. నిప్పు ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. అలాగే మనసుకి ఏ చిన్న కుదుపు తగిలినా. మనసును కప్పిన తెరలు విడి. గతం ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. ఆ రోజులూ, ఆ జీవితమూగుర్తు కొస్తాయి అందుకేరా వ్యధ...."

రంగడు ఆయన మాటలు అర్థం చేసు కోడానికి ప్రయత్నించాడు కాని. అర్థ మైనాయి కాదు.

రావుగారు సిగరెట్టు ముట్టించుకుని. 'రూఫ్ గార్డెను'లో పచార్లు చెయ్య సాగారు ఆయన మనసంతా ఆలోచనల్తో నిండి పోయింది.

తెలిసిన వాళ్ళందరూ తనను గురించి అనుకునే మాట 'ఆయనకేమండీ .... అదృష్టవంతుడు. నలభయ్యో పడిలో పడ కుండానే డైరెక్టరయ్యాడు'. వాళ్ళ దృష్టిలో తన హోదా అదృష్టాన్ని తెలుపు




తోంది. పాపం వాళ్ళకేం తెలుసు? ఈ హోదా. ఈ డబ్బూ జీవితంలోని తీపిని మింగి చేదును మిగిల్చాయని?

ఒకప్పుడు తాను చిన్న ఉద్యోగస్థుడిగా వున్న రోజుల్లో ఒక అందమైన కల కనేవాడు అది తాను ఎదురు చూపిన స్వర్గం:... హోదాగల ఉద్యోగం.... చక్కటి బంగాళా 'ఇంపోరెడు' కారు బ్యాంకి బాలెన్సు పారిక్రొటిన్ తన కల విజమయింది. తాను ఎదురుచూపిన స్వర్గంలో అడుగు పెట్టాడు అయితే తాను కన్నకల నిజవడానికి ఎదురు చూచిన స్వర్గం చేరడానికి తాను చేసిందేమిటి? అదే స్వర్గమన్న వెర్రి ఆలోచనలతో నిజమైన స్వర్గాన్ని చేతులారా జార్చుకున్నాడు. ఏది స్వర్గం? ఏది నరకం?

తన జీవితంలో ముఖ్యమైన ఘట్టాలు ఇరవై రెండేళ్ళు రాకుండానే 'ఎమ్మేస్సే' ఫస్టు క్లాసులో పాసయ్యాడు. ఆ వెంటనే ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఇరవై మూడేళ్ళకు గృహస్తుయ్యాడు. పాతికేళ్ళకు ఓ ముద్దులొలికే పాపకు తండ్రయ్యాడు. అంతటితో తన జీవితంలో మొదటి అధ్యాయం పూర్తవుతుంది ఆ తర్వాత రెండో అధ్యాయం ఆరంభమయింది. అదింకా జరుగుతూనే ఉంది. మొదటి అధ్యాయంలా విండు వెన్నెల్ని. పౌర్ణమి నాటి చంద్రుడ్ని.

అమాయకంగా మిణుకులాడు తున్న తారల్నీ నైలాను తెరల్లా కదలపోతున్న తెల్లని మబ్బు తెరల్ని చూశాడు. రాను రాను వెన్నెల తగ్గింది. చంద్రుడు క్షీణించాడు, తెల్లని మబ్బు తెరలు దట్టమైన నల్లని మబ్బు తెరలైనాయి తారలు అదృశ్యమయినాయి. మిగిలింది? అంధకారం అయితే అందరూ అనుకుంటారు. తను స్వర్గంలో ఉన్నాడు; వెన్నెల్లో విహరిస్తున్నాడు! దూరపు కొండలు నునుపంటారు. అందుకే కాబోలు! ఒకే విషయాన్ని ఒకొక్కరు ఒకొక్క కోణంలోంచి చూస్తారు. లోకం బహు విచిత్రమైనది!

తను అదృష్టవంతుడే! 'ఎమ్మెస్సీ' ఫస్టుక్లాసులో పాసయ్యాడు. ఉద్యోగం కోసం కాళ్ళరిగేలా తిరక్కుండానే ఓ ఫారిన్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అందరూ తనంతటి అదృష్టవంతుడు లేడన్నారు!

తండ్రి ఎప్పుడు కళ్ళుమూశాడో తనకు తెలియదు. కనీసం ఆయనరూపం ఛాయామాత్రంగానైనా గుర్తులేదు. ఈలోకంలో తనకోసం తాపత్రయపడేవాళ్ళు....

ఉద్యోగస్థుడవటమే తరువాయి; తల్లి బంధువర్గమూ తనను ఓ ఇంటివాడిని చెయ్యాలని తహతహలాడేరు. ఆడపిల్లల్నికన్న నేరానికి, తండ్రులు తన వెంట పడ్డారు. అందరికీ ఒకటే సమాధానం. ఆఫీసరుగా ప్రమోటయ్యేంతవరకూ తను వివాహం చేసుకోడు! అయితే తన నిర్ణయాన్ని సడలించాల్సింది. దానికి కారకురాలు వసుంధర!

ఒకసారి బంధువులింట్లో పెళ్ళికి రాజమండ్రి వెళ్ళారు. పెళ్ళిలో చలాకీగా తిరుగుతున్న వసుంధర తన కళ్ళలో పడ్డది. ఆమె వయసు సుమారుగా పద్దెనిమిదేళ్ళు. వస్త్రాలంకరణ సాదా చేనేత చీర. ధరించిన ఆభరణాలు- చేతులకు రెండేసి జతల మట్టిగాజులు, మెడలో ఒంటిపేటగొలుసు, చెవులకు జూకాలు, ఆమె అందమైన విగ్రహం ముందు ఆ ఆభరణాలు తీసికట్టే! ఆమెకళ్ళలో అమాయకత్వముంది పెదవులపై చిందులాడే చిరునగవున్నవి. విగ్రహానికి తగిన శ్రావ్యమైన స్వరమున్నది. చూసిన తొలిచూపులోనే 'ఆమె తనదైతే బావుండు' నన్పించింది. తన తల్లి కూడా ఆమెను చూసి ముచ్చటపడ్డది. వసుంధర ఉన్నవాళ్ళింట్లో పుట్టిందికాదు. తండ్రి హైస్కూలు టీచరు. ఆయన పిల్లనిస్తానంటూ వచ్చాడు. తన ఆర్థికపరిస్థితి చెప్పి కట్నం ఇచ్చుకోలేనన్నాడు; పెళ్ళి ఉన్నంతలో ఘనంగా చేస్తానన్నాడు సంబంధం స్థిరపడ్డానికి కట్నం అడ్డు రాలేదు.

వసుంధర తన భార్యకావడానికి అట్టే రోజులు పట్టలేదు. తను ముందు కలకత్తావెళ్ళి 'రాఘబిహారీ ఎవెన్యూ' లో ఓ వాటా అద్దెకు తీసుకున్నాడు. ఆ తర్వాత

వసుంధరను వెంటబెట్టుకుని తల్లివచ్చింది. కొద్దిరోజులుండి తల్లి పల్లెటూరు వెళ్ళిపోయింది. పల్లెటూళ్ళో ఓ యిల్లూ. కొద్దిగా పొలమూ ఉన్నాయి. తండ్రి, పూర్వీకులూ నివసించిన ఊరది. తల్లి ఆ వూరు వదలి వుండలేదు.

వసుంధర కాపురానికి వచ్చాకే స్వర్గ సుఖాలంటే ఏమిటో తనకు తెలిసింది. తమది ఎంత అన్యోన్యమైన దాంపత్యం ఉదయం ఆఫీసుకు వెడుతూంటే కోటు తనే స్వయంగా తొడిగి, "మీరు దొర బాబు"లా ఉన్నారనేది. 'మీకు ఏ మన్మథ రావో అని పెట్టక, ఈ పేరు పెట్టారేమిటండీ మీ పెద్దవాళ్లు?' అనేది. తను వసుంధరను ముందుకు లాక్కునేవాడు. క్షణాలు గడిచేక, 'మీరు రోజు రోజుకి చిన్నపిల్లలయిపోతున్నారు' అంటూ చిరుకోపం ప్రదర్శించేది. 'ఇంట్లో చిన్నపిల్లలొచ్చేంతవరకూ నేను చిన్న వాడ్నే' అంటూ బదులు చెప్పేవాడు తను. పిల్లల మాట వినగానే వసుంధర సిగ్గుపడిపోయేది వసుంధర చిరుకోపం ప్రదర్శించినా, సిగ్గుపడ్డా అందాల భరిణే! ఆఫీసుకు పోయినా తన మనస్సుమాత్రం వసుంధర దగ్గరే ఉండేది. కాలం అతి నెమ్మదిగా జరుగుతున్నట్లు అనిపించేది. 'అయిదెప్పుడవుతుందా? వసుంధర దగ్గిర ఎప్పుడుందామా?' అని తహ తహలాడేవాడు. వసుంధర మాత్రం సాయంత్రం ఇంటికెళ్లేసరికి అపర లక్ష్మీదేవిలా తనకోసం ఎదురుచూస్తూ ఉండేది. ఇంటికి వెళ్ళడం ఆలస్యం అయితే చిరుకోపం ప్రదర్శించేది. తను లాలించేవాడు. ఓ మల్లెచెండు తీసుకువెడితే ఆ కళ్ళల్లో ఎంత తృప్తి!

ఓ సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి-వసుంధర చేస్తున్నపని తనకుఆశ్చర్యాన్ని కలుగజేసింది. ఊలుతో చిన్న పిల్లల మేజోళ్లు అల్లుతోంది. ఇంట్లో చిన్నపిల్లలు లేందే మేజోళ్ళెందుకు? 'తనేచెబుతుంది' అనుకుని అడగలేదు. వసుంధర లోపలకు వెళ్ళి కాఫీ తెచ్చి యిచ్చింది. తను కాఫీ త్రాగడమయ్యాక. ఆ మాటా ఈ మాటా చెబుతూ చెయ్యి ముందుకు చాచి చూపుడువేలూ, మధ్యవేలూ చూపుతూ ఓ వేలు పట్టుకోమంది. ఆ చేతిని అందుకుని సుతారంగా ముద్దుపెట్టుకున్నాడు. కుతూహలంతో చూస్తున్న వసుంధర నిరుత్సాహపడిపోయింది.

"అయితే మీకు అమ్మాయే కావాలన్న మాట....''అన్నది బుంగమూతి పెడుతూ.

అప్పటికికాని తనకు అర్థం కాలేదు-తను తండ్రికాబోతున్నట్లు! ఎంత సంతోషకరమైన విషయమది? ఆ అనుభూతి చెప్పలేనిది! వసుంధరను దగ్గరకు తీసుకుని కురులు సరిదిద్దుతూ-

"నీకు అమ్మాయి వద్దా వసుంధరా?'' అన్నాడు తను.

"నాకు మీ పోలికలతో బాబుకావాలి''

"మరి నాకు మీ లాంటి పాప కావాలి."

"కాదు....నాకు బాబే కావాలి."

"సరే వసుంధరా... మనం ఈ విషయంలో దెబ్బలాడుకోవడమెందుకు? రాజీ పడదాం....ఈ సారికేమో పాప....వచ్చే సారి బాబు....సరేనా?"

వసుంధర ముఖమంతా సిగ్గుతో ఎర్రబడింది. మాడు మాట్లాడక తన గుండెలపై తల వాల్చింది. తను పిచ్చి కాని. అబ్బాయి కావాలంటే అబ్బాయి, అమ్మాయి కావాలంటే అమ్మాయీ కోరుకున్నట్లు పుడతారా? మన చేతుల్లోఏముంది?

వసుంధరకు నెలలు నిండినాయి. కన్న తండ్రి వచ్చి పుట్టింటికి తీసుకు వెళ్ళాడు వసుంధర లేని ఇల్లు....శూన్యమైనమనసు భారంగా కదిలేకాలం విస్పారమైన సాయంత్రాలు... నిద్ర పట్టని రాత్రుళ్లు ఏమిటీ మహిమ? వసుంధర తనలో ఎంత చోటు చేసుకుంది? కొద్దికాలం క్రితం వరకూ వసుంధర ఎవరో తనకు తెలియనే తెలియదే?

రోజులు గడచినాయి. ఓ రోజు ఉదయం టెలిగ్రాము వచ్చింది ఎంత శుభమైన వార్త? తనకు కూతురు పుట్టింది తల్లీ బిడ్డా కులాసాగా ఉన్నారు. వసుంధరనూ, పాపనూ చూడాలన్న ఆత్రుతతో ఆ సాయంత్రమే రాజమండ్రి ప్రయాణమయ్యాడు.

తను వెళ్ళేసరికి వసుంధర మంచం మీద పడుకుని ఉన్నది. ప్రక్కన పసిబిడ్డ వసుంధర ముఖంలో వింత అందం తొణికిసలాడుతున్నది! ఆమె కళ్ళల్లో తృప్తి ఉన్నది. పాప వసుంధర ప్రతిరూపం లాగే ఉన్నది; ఎంతో ముద్దొస్తున్నది.

"పాప మీ పోలికేనండి. ఆ కళ్ళూ ముక్కూ మీవే....చూశారా?" అన్నది వసుంధర.

పాపలో తన కళ్ళకి వసుంధర పోలికలు కన్పించినాయి. వసుంధరకు కళ్ళకితన పోలికలు కన్పిస్తున్నాయి. ఆ సమయాన ఆ గదిలో ఎవ్వరూ లేరు. వసుంధరను కవ్వించడానికి,

"చూశావా వసుంధరా.... నేనే గెలిచాను నేను కోరుకున్నట్లు అమ్మాయే పుట్టింది." అన్నాడు తను.

వసుంధర కళ్ళింతవి చేసుకుని, మూతి ముడుచు వంకర్లూ తిప్పింది.

"మీ బడాయిలకేం కానీ....కూతురు కోసం మనసు పడ్డారని కాదు...కాకపోతే ఆడపిల్లని కోరుకున్నా కాదు."

పాపకి మూడో నెల [illegible] వసుంధరనూ, పాపనూ తీసుకుని [illegible] [illegible] [illegible] [illegible] రోజులు [illegible]

[illegible], వసుంధరా [illegible] తీరకుండా [illegible] ఉదయం [illegible] పైము తెలిసేది కాదు. వసుంధర [illegible]

"మీ కీవాళ ఆఫీసుకు వెళ్ళరా ఏమిటి?' అనేంతవరకూ ఆఫీసు గుర్తువచ్చేదికాదు.

తను అదృష్టవంతుడు. చక్కటి ఉద్యోగం.... సుగుణాలరాసి, సౌందర్య రాశీ అయిన భార్య.... బోసినవ్వులు చిందించే పసిపాప. లోకంలో తనంత సుఖశాంతులు పొందుతున్న వారెవరైనా ఉన్నారా? 'స్వర్గం అంటారు తనున్న దేనే స్వర్గమేమో?'

నెలలు తిరిగినాయి. పాప కాస్త వళ్లు చేసి, రబ్బరు బొమ్మలా తయారైంది. బోర్లాపడ్డది. సరికొత్త నెలలు తిరిగే సరికల్లా వాలుగడుగులూ వేసింది. పసిడి పలుకులూ పలికింది.

పాప పేరు వసంతలక్ష్మి.

సంవత్సరాలు తిరిగాయి తనవయసూ పెరిగింది మనిషికి వయసుతోబాటు కోరికలూ పెరుగుతాయి. ఉన్నదానిలో తృప్తి కన్నా లేనిదానిపై తపన ఎక్కువవుతుంది డబ్బుపై వ్యామోహమూ పెరుగుతుంది.

తనున్నది స్వర్గంలో కాదు, తనకు కావల్సిన స్వర్గం వేరే ఉంది.

రానురాను డబ్బుపై వ్యామోహమూ, హోదాపై మక్కువా కలిగాయి. తను పని చేస్తున్నది ఓ 'ఫారిన్' కంపెనీలో. అక్కడ పైకి రావాలంటే తనూ మారాలి పై వాళ్ళకు నచ్చినట్లు మసలుకోవాలి..... 'సోషల్' గా తిరగడం అలవరచుకోవాలి. భేషజం నేర్చుకోవాలి. హోదాపై మక్కువా, డబ్బుపై వ్యామోహమూ తనను మార్చడానికి ఎక్కువకాలం పట్టలేదు.

తను మారాడు. ఖరీదయిన డ్రస్సు వేసుకోవడమూ, 'స్టయిలిష్' గా ఉండడమూ నేర్చుకున్నాడు క్లబ్బుకి వెళ్ళడం అలవాటు చేసుకున్నాడు.

తనలో ఇలాంటి మార్పు వసుంధరకి ఇష్టంలేదు. మెత్తగా మందలించేది. 'ఈ భేషజాలు మనకొద్దు' అంటూ. తను' క్లబ్బుకి వెడుతుంటే జాలిగా చూసేది. కొత్తల్లో ఆ చూపుకి కరగిపోయేవాడు. రానురాను అలవాటయ్యాడు 'అరగంటలో రామా' అంటూ ఇల్లు వదిలితే తిరిగి ఇంటి గుమ్మం తొక్కేది రాత్రి పది గంటల తర్వాతనే ఒక్కొక్కసారి అర్ధరాత్రయ్యేది. సరదాకి అప్పుడప్పుడు పేకాటఆడేవాడు. స్నేహితులు కంపెనీ ఇవ్వమని 'రిక్వెస్ట్' చేస్తే మత్తు పానీయాలు సేవించేవాడు ఆ రెండూ వ్యసనాలు కావడానికి అట్టే రోజులు పట్టలేదు! త్రాగి వెళ్ళినప్పుడల్లా వసుంధర వెక్కి వెక్కి ఏడిచేది. ఆ ఏడుపు తన మనసును ఏ మాత్రమూ కరిగించలేక పోయేది. అది పాలో ఏవేవో ప్రమాణాలు చేసేవాడు మళ్ళీ సాయంత్రమయ్యే సరికి చేసిన ప్రమాణాలు లెక్కచెయ్యక క్లబ్బుకి దారి తీసేవాడు!

చాలా సార్లు వసుంధరను క్లబ్బుకి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించాడు. వసుంధర లొంగలేదు.




ఆ రోజు రాత్రి....క్లబ్బులో ఏదో పార్టీ....అందరూ భార్యల్ని వెంటబెట్టుకుని వచ్చారు. వసుంధరను తీసుకు వెళ్లాలనుకున్నాడు కాని రానన్నది. బలవంతంగా తీసుకు వెళ్ళడం ఇష్టంలేక ఒంటరిగా వెళ్ళాడు. క్లబ్బులో స్నేహితులూ, వాళ్ళ భార్యలూ అడిగారు. 'మీ మిసెస్ ఏరండీ రావుగారూ?' తను రాలేదని చెప్పాక వాళ్లు వసుంధరను గురించి ఏమనుకున్నది, తన చెవిన పడకపోలేదు. సత్తెకాలం మనిషి కాబోలు....పల్లెటూరి పిల్లయి వుంటుంది....'కల్చర్' తెలిసిన మనిషిలా లేదు.

తనకు తల తీసేసినట్లయింది. వసుంధర మీద ఎక్కడలేని కోపమూ వచ్చింది.

మరొకసారి....క్లబ్బులో పార్టీకి వసుంధర రానంటున్నా వినిపించుకోలేదు; రావల్సిందేనని పట్టుబట్టాడు. ఏమనుకుందో మరి! పాపను పక్కవాటాలో ఉంటున్న ప్రకాశరావు భార్యకు అప్పగించి అయిష్టంతోనే బయలుదేరింది.

క్లబ్బులో ఎంత హడావుడి....బల్లల మీద రంగు రంగుల పానీయాలు తినుబండారాలు అటూ, ఇటూ తిరుగుతున్న ఆడవాళ్ళు....'పాప్ మ్యూజిక్' నవ్వులు....కేరింతలు....కబుర్లు...కేకలు....అరుపులు... ఓ మూల 'మ్యూజిక్'కి అనువుగా డాన్సు చేస్తున్న జంటలు....ఆ జంటల్ని చూసి వసుంధర ఏమనుకుని ఉంటుంది? అమాయకురాలు—భార్యా

భర్తలే అనుకుని ఉంటుంది! తనను మిస్ రీటా వచ్చి లాక్కుని పోయింది. ఇద్దరూ విషా ఎక్కేంత వరకూ త్రాగారు ఆ తర్వాత గాలిలో తేలిపోతూ 'డాన్సు' చెయ్యసాగారు! వసుంధర ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ సోఫాకి అతుక్కుపోయి కూర్చుని ఉంది. ఎవరో వచ్చి వసుంధరను డాన్సుకి రమ్మని పిలిచారు. బెదిరిపోయింది తల అడ్డంగా తిప్పింది. గుస గుసలు బయలుదేరాయి!

'రావ్ మిసెస్ సత్తెకాలం మనిషి'

'కల్చరు తెలియదు.'

వసుంధరను 'డాన్సుకి' రమ్మన్నది కంపెనీలో ఓ సీనియరు ఆఫీసరు మరునాడు ఆయనకు ముఖం ఎలా చూపించ గలడు? వసుంధర కోసం చూడబోతే అక్కడ లేదు. ఎక్కడకు వెళ్ళింది. చూద్దామంటే రీటా తనను వదిలింది కాదు!

ఆ రాత్రి తను ఇల్లు చేరే సరికి ఒంటి గంటయింది! వసుంధర హాల్లో కుర్చీలో కూర్చుని నిద్రపోతోంది! పిచ్చి పిచ్చి నిద్ర పోయినట్లు చెక్కిళ్ళమీద [illegible] చారలు చూసి గ్రహించాడు. తనకు విషా ఇంకా తగ్గలేదు. క్లబ్బులో జరిగిన [illegible] వళ్ళు తెలివిపడి కాదు. దాంపత్య జీవితంలో ప్రప్రథమంగా మానవత్వాన్ని [illegible] పశువులా ప్రవర్తించాడు. [illegible] మొగుడిలా [illegible] వసుంధరపై చెయ్యి చేసుకున్నాడు. నోటి కొచ్చినట్లు తిట్టేడు.

"కట్టుకున్న మొగుడి కన్న గౌరవమైనా లేక పోయింది. క్లబ్బులో నా కెంత అవమానం తెచ్చి పెట్టావు ...పీ పల్లెటూరి బుద్ధులూ నువ్వూ....తక్కిన వాళ్ళ భార్యల్ని చూశావుగా ఎంత కలివిడిగా ఉంటారో!... నిన్ను 'డాన్సుకి' రమ్మన్నది మా కంపెనీలో 'సీనియరు' ఆఫీసరు. ఆయనతో 'డాన్సు' చేస్తే తప్పేముంది? రావ్ మిసెస్ ఉత్తిసత్తికాలం మనిషి, కల్చరు తెలియదు అని ఆయనన్నప్పుడు నాకు తల తీసేసినట్లయింది. నా బాగుకు కోరే దానివైతే నే చెప్పినట్లు వినాలి నువ్వు...."

"మీ బాగును దృష్టిలో పెట్టుకునే చెబుతున్నాను....ఈ మధ్య మీరు చాలా చిక్కి పోయారు. త్రాగడం మానెయ్యండి ఆ 'కల్చరు' మన కొద్దు ఆ భేషజాలు మన కొద్దు మన కున్నది చాలు...."

"నోర్ముయ్ నువ్వు నాకు నీతులేం చెప్పక్కర్లేదు ఏది మంచో ఏది చెడో నాకు తెలుసు నేను పెద్ద ఆఫీసరును కావాలి నువ్వు నా భార్యవి నీ పనలా నేను చెప్పినట్లు వినడం నువ్వు చూడాలి 'సోషల్'గా తిరగాలి నాతో క్లబ్బుకి రావాలి...."

"మీ ఉద్యోగానికీ నాకూ [illegible] సంబంధం [illegible]?...."

"[illegible] వు[illegible]...."

"క్షమించండి నేను పుట్టి పెరిగిన

వాతావరణం వేరు మన కట్టుబాట్లన్నా సంస్కృతన్నా నాకు చాలా ఇష్టం మీరు చెప్పేదే 'కల్చర్'యితే అది నా కొద్దు క్లబ్బుకి రావడమూ, పరాయి మగాడితో డాన్సు చెయ్యడమూ నా వల్ల కాదు''

ఆ మాటలు అనడమే తరువాయి వసుంధరపై మరొక సారి చెయ్యి చేసుకున్నాడు.

''బాగా ఆలోచించు వసుంధరా.... నా భార్యగా నువ్వు నా ఇష్టప్రకారం నడచుకోవాల్సి ఉంటుంది. నువ్వు మారాలి.... నాకు నచ్చిన రీతిలో నువ్వు మారాలి.... నా ఇష్టప్రకారం నువ్వు మారడానికి ఇష్టపడకపోతే మార్గం ఉండనే ఉంది....''

వసుంధర ముఖం మాడిపోయింది. పెదవులు వణుకుతూంటే 'మార్గమా?'' అన్నది.

''అవును. ఆలోచనలూ, ఇష్టాయిష్టాలూ కలవనప్పుడు కలసి జీవించడంలో అర్థంలేదు.... విడిపోదాం... ''

వసుంధర వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

''రేపుసాయంత్రంలోగా ఆలోచించి చెప్పు....''

ఆ మరునాడు సాయంత్రం వసుంధర చెప్పిన మాటనే మళ్ళీ చెప్పింది. తను వాదాన్ని పెంచలేదు.

"రేపు సాయంత్రం నువ్వు మీ ఊరు వెళ్ళిపోతున్నావు ..."

వసుంధర ఆ దోళనవిండిన స్వరంతో "మరి పాప?" అన్నది.

"అది నీ దగ్గిరే ఉంటుంది. తల్లినీ బిడ్డనీ వేరు చేసేంతటి కఠినుణ్ణి కాదు.... నిన్ను పెళ్ళిచేసుకున్నందుకు, పాపకు జన్మనిచ్చినందుకు మీ ఇద్దరి పోషణకూ అవసరమైన డబ్బు పంపటం నా విధి. నెలనెలా మొదటి వారంలో నీకు డబ్బు అందుతుంది! ఒక్కమాట గుర్తుంచుకో వసుంధరా.... నీకు ఏ క్షణాన్నయినా నా ఇష్టప్రకారం మారాలనిపిస్తేవచ్చెయ్యి ఈ ఇంటి తలుపులు నీ కోసం ఎప్పుడూ తెరవబడి ఉంటాయి...."

"ఇంతవరకూ ఎలాగా వచ్చింది.... నాలుగు మాటలు చెప్పాలనివుంది...." అన్నది.

"....  ....  ...."

"ఇంతకాలం మీతో సంసారం చేసి, ఒక్క విషయం గ్రహించలేకపోయాను. మీది విశాల హృదయమని ఇంతకాలమూ ముసిపోయాను. అది కేవలం భ్రమ. మీకు స్త్రీ జాతిపట్ల చాలా చిన్న చూపు వుంది. మీ దృష్టిలో భార్యఅంటే ఆడ మన్నట్లు ఆదే బొమ్మ. ఆ బొమ్మకి ఓ మనసూ. ఓ వ్యక్తిత్వమూ ఉండవు.... ఒక్కవిషయం గుర్తుంచుకోండి.... ఈ వసుంధర ఓ ఆటబొమ్మకాదు. నిర్జీవ రాలుకాదు. ఓ వ్యక్తిత్వమంటూ వుంది. ఈ వసుంధర వ్యక్తిత్వం వసుంధర దేహంతోనే నశిస్తుంది. మీరు మామూలు మనిషి కాగలిగినప్పుడు మాత్రం ఈ వసుంధర మీ దగ్గరకు రావడానికి వెను కంజ వేయదు...."

పర్యవసానం- తమ అన్నమాట నిల బెట్టుకున్నారు. ఆ మరునాడుసాయంత్రం వసుంధరనూ పాపనూ రైలెక్కించారు. రైలు కదలబోతుంటే వసుంధర అంది.

"మీ శ్రేయస్సుకోరి చెపుతున్నాను. రాత్రిళ్లు త్వరగా ఇంటికి వచ్చేస్తుండండి. ఆరోగ్యం జాగ్రత్త. వేళపట్టున భోజనం చెయ్యండి. రోజురోజుకీ మీరు చిక్కిపో తున్నారు. త్రాగడం మానెయ్యండి. వ్యసనాలు ఆదిలోనే తుంచివెయ్యాలి. కాకపోతే ఆ వ్యసనాలే మనిషిని తినే స్తాయి. మీరు మళ్ళీ మామూలు మనిషి కావాలి. ఆ రోజు కోసం నేను ఎదురు చూస్తూ ఉంటాను. నా హృదయంలో ఎప్పటికీ మీరే ఉంటారు...."

రైలు కదలి, క్షణక్షణానికి వేగం పుంజుకుంది. క్షణాల్లో వసుంధరను తీసుకుని కనుమరుగైంది.

అప్పుడు- తాము ఘర్షణ పడ్డారను కున్నారుగాని, శాశ్వతంగా విడిపోయారను కోలేదు. వసుంధర తిరిగి వస్తుందని ఆశతో ఎదురుచూసేవాడు. ఎప్పుడైనా ఉత్తరాలు వచ్చేవి "ఆరోగ్యం జాగ్ర

త్తగా చూసుకో'' మంటూ. ఆ ఉత్తరాల్లో ఎక్కడా తను వస్తునట్లు వుండేది కాదు. వసుంధర అన్నమాట నిలబెట్టుకుంది. తనూ అన్నమాట నిలబెట్టుకున్నాడు. నెలనెలా డబ్బు పంపుతున్నాడు! వసుంధర ఉత్తరాలు కూడా పెట్టెలో పడేస్తూవచ్చాడు.

పదిహేనేళ్లు.... ఉద్యోగంలో ఒక్కో మెట్టే ఎక్కి. రెండేళ్ళక్రితం కంపెనీకి డైరెక్టరయ్యాడు. అప్పటికీ, ఇప్పటికీ ఎంత మార్పు? రోజూ సాయంత్రం అయ్యేసరికల్లా క్లబ్బుకి వెళ్ళాలి. పేకాట ఆడాలి. నిషా ఎక్కేంతవరకూ మత్తుపానీయాలు సేవించాలి. ఆ తర్వాత అందమైన బొమ్మతో డాన్సు చేయాలి.... ఆ మిగిలిన రాత్రి ఆ అందమైన బొమ్మ అందాన్నంతా జుర్రుకోవాలి.

ఆ రోజుల్లో తనకు భార్యే సర్వస్వమూ.... నీతిని తప్పేవాడు కాదు.

ఇప్పుడు? తనకు నీతినియమాలులేవు. అయితేనేం కంపెనీలో తనను చూస్తేనే చాలు గడగడలాడతారు. వంగి వంగి సలాములు పెడతారు.

అందరూ అనుకునే మాట ''రావుగారు భార్యను వదిలేశారు'' అని. పాపం అసలు నిజం వాళ్ళకు తెలియదు. రావుగారినే భార్య వదిలేసిందని!''

కొడుకు సంసారం చితికిపోయిందని కళ్ళనీళ్ళు పెట్టుకునే తల్లి లోకాన్ని వదలి చాలాకాలమైంది. ఇంక తనకుమిగిలింది

ఈ మధ్య తనకు తరచుగా వంట్లో బాగుండడంలేదు. ఆనాడు వసుంధర తన శ్రేయస్సుకు కోరి చెప్పినమాటలు చెవికెక్కలేదు. కంపెనీ డాక్టరు మాటలు గుర్తుకి వచ్చినాయి.

''మీరు త్రాగడం పూర్తిగా మానెయ్యాలి సార్ లివరు దెబ్బతింది మానకపోతే ప్రాణానికే ముప్పు...రెండు మూడు నెలలు విశ్రాంతి అవసరం ఏ పల్లెటూరైనా మీ వాళ్ళ దగ్గరకు వెళ్ళి విశ్రాంతి తీసుకోండి....''

ఆల్ ఇన్ ఒన్

※ జైలర్ : నిన్ను ఈ రోజు విడుదల చేస్తున్నాం.

ఖైదీ : ఎందుకండీ! తిరిగి మళ్ళీ రావలసిందేగా!

జైలర్ : అంటే నువ్వు దొంగతనం మానవన్న మాట.

ఖైదీ : మా ఆవిడా, కొడుకు యిక్కడే వున్నపుడు నేను ఒక్కడిని బయట వుండి ఏం చేయాలని?!

మనసుకు శాంతి శరీరానికి విశ్రాంతి తనవాళ్ళు.

రావుగారు భారమైన నిట్టూర్పు విడి చారు. లోపలకు వెళ్ళి పెట్టెలోని పాత ఉత్తరాల్ని 'కార్పెటు' మీద పోసి. 'కార్పెటు' మీద చతికిల బడ్డారు. ఉత్త రాల్లో కొన్నిరంగులు మాసినాయి: కొన్ని టిని పురుగులు తినేశాయి. మరి కొన్నిటి మీద అక్షరాలు కన్పించడం లేదు రావు గారు ఒక్కొక్క ఉత్తరమే చదవ సాగారు.

''పాప నాన్నగారు ఎప్పుడొస్తారని అడుగుతోంది. ఏమని చెప్పను:....''

"పాపకి పద్నాలుగేళ్లు నిండినై అ కళ్ళు. ముక్కుమీవే ఆదర్శా మీదే అయితే దానికి మీకోపం మాత్రం రాలేదు. దేవుడు కరుణామయుడు''

''పాప ఎస్సెల్సి పాసయింది. వాళ్ళ స్కూలు ఫస్టు అదే కాలేజిలో చేరతానని ముచ్చట పడుతోంది. డబ్బు పంపేది మీరు కాలేజిలో జేర్పించమంటారా? అ ఉత్తరానికి ఏమని సమాధానం వ్రాసింది. గుర్తుంది 'పాపను కాలేజిలో జేర్పించు'

''పాప పి. యు. సి ఫస్టు క్లాసులో పాసయింది. బి. ఏ. చదువుతానంటోంది.

పాపను బి ఏ లో జేర్పించమని వ్రాశాడు. మరొక మూడేళ్ళు గడచినాయి.


''పాప బి. ఎ. ఫస్టు క్లాసులో పాస యింది. యూనివర్సిటీలో జేరాలన్న కోరిక దానికై తే వుందికాని. ఆడపిల్లకి అంతకన్నా చదువు అనవసరం పెళ్ళయి దాని ఇల్లు అది చక్కబెట్టు కుంటే అంతే చాలు నాన్నకి వయసు పైబడింది. ఆయన బెంగల్లా పాప పెళ్ళి గురించే సంబంధాలు చూస్తున్నారు....''

"ఓ సంబంధం స్థిర పరుద్దామను కుంటున్నాము. అబ్బాయి బుద్ధిమంతుడు బి. ఏ పాసయ్యాడు. గవర్నమెంటు ఆఫీ సులో గుమాస్తా మూడువేల కట్నం కావా లంటున్నారు. అంత కట్నం ఇవ్వడానికి మీ కేమైనా అభ్యంతరమా?....''

''పాపకి తండ్రి పేరు మాత్రమే తెలుసు. ఇంకేమీ వివరాలు తెలియవు తండ్రి రూపం దానికి ఛాయా మాత్రంగా నైనా గుర్తులేదు. దానికి తెలుసున్న దల్లా తండ్రి నెలనెలా డబ్బు పంపుతాడనీ. తల్లీని వదిలేశాడనీ మాత్రమే. అదుత్త అమాయకురాలు. ఒకొక్కసారి అమాయ కంగా నన్నడుగు తుంది.

"నువ్వింత అందమైన దానివి.... ఇంత మంచిదానివి నాన్న నిన్నెందుకు దూరం చేసుకున్నాడమ్మా?" అని.

''మిమ్మల్ని ఓ కోరిక కోరుతున్నాను. మన మిద్దరం అగ్ని సాక్షిగా దంపతుల మయ్యాం....పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఒకరి కొకరు దూరమయినాం....పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులం....ఇద్దరమూ బ్రతికి బాగుండగా. ఎవరో పైవాళ్ళువచ్చి పీటల మీద కూర్చుని కన్నెధార పొయ్యడం




నా కిష్టంలేదు. పెళ్ళిలో ఆ కాస్సేపూ పీటల మీద నా ప్రక్కన కూర్చోగలరా? జీవితంలో ఇంతకు మించి మరేమీ కోరను...''

రావుగారి కళ్ళు అశ్రుపూరితాలైనాయి. తను కన్నకల నిజమైంది. ఎదురు చూసిన స్వర్గాన్ని చేరాడు. బంగాళా....హోదాగల ఉద్యోగం ఇంపోర్టెడు కారు ఫారిన్ ట్రిప్పు బ్యాంకిబాలెన్సు తను ఏదయితే స్వర్గమని భ్రమసేదో అది వచ్చింది. అది స్వర్గమా? కానే కాదు. అది ఎండ మావి....దాన్ని అందుకోడానికి తను చెల్లించిన మూల్యం అందమైన సంసారం చితికి పోయింది. అందమైన స్వర్గం స్థానే నరకం వచ్చింది. కూతురికి కన్నతండ్రి తెలియదు. కూతురికి కన్నెధార పొయ్యమని అర్థిస్తున్నది భార్య. ఓ కంపెనీ డైరెక్టరు కూతురు ఓ గుమాస్తాకి భార్యవుతుందా? తను తలచుకుంటే ఓ ఆస్థిపరుడును తేగలడు. అయినా దాని వయస్సెంత? ఇరవయ్యేళ్ళు.... అప్పుడే దాని పెళ్ళికి తొందరేమొచ్చింది? దానికి మనసయినంత కాలమూ చదువుకో వచ్చునే?

''సార్....తొమ్మిదయింది. భోజనం వడ్డించమని చెప్పేదా?''

రావుగారి ఆలోచనలకు అంతరాయం కలిగింది. తలెత్తి చూశారు. రంగడు అమాయకంగా చూస్తున్నాడు.

''సరే పెట్టమను....''

రావుగారు భోజనం చేద్దామని కూర్చున్నారు కాని సహించింది కాదు.

ఆ రాత్రి రావుగారికి చాలా సేపటి వరకూ నిద్ర పట్టింది కాదు. ఆయన మనసులోని ఆలోచనలల్లా-తను ఈ విధమైన జీవితంతో విసిగిపోయాడు. తనకు

ప్రశాంతమైన జీవితం కావాలి. ఓ స్థిరమైన నిర్ణయానికి వచ్చారు. వసుంధర దగ్గరకు వెళ్ళాలి. గతాన్ని మరవమని వేడుకోవాలి. వసుంధర గతాన్ని మరచి తనతో ఎప్పటిలా ఉండగలదా? వసుంధర మనసు తనకు తెలుసు. 'నా హృదయంలో ఎప్పటికీ మీరే ఉంటారని విడిపోయే ఆఖరి క్షణంలో కూడా అన్నది.' నాన్న నిన్నెందుకు దూరం చేసుకున్నాడమ్మా? 'అనే పాపను దగ్గరకు తీసుకుని. 'నేనే నమ్మా నీ తండ్రిని ఇంక మిమ్మల్ని వదలి ఉండనమ్మా' అని చెప్పాలి

ఆ మరునాడు సాయంత్రం రావుగారు ఆఫీసునుండి ఉత్సాహంతో వచ్చారు. రంగడితో అన్నారాయన-

''ఒరేయ్ రంగా.... రేపుసాయంత్రం ఊరు వెడుతున్నానురా...''

''నేనుకూడా వస్తాను సార్.... అక్కడ మీ పనులెవరు చూస్తారుసార్?''

రావుగారు మాట్లాడలేదు. మనసులో అనుకున్నారు. తాను అలసి పోయాడు. తనకు విశ్రాంతి కావాలి: తన మనసుకు శాంతి కావాలి. తను వెడుతుంది స్వర్గానికి. అక్కడో దేవత ఉంది. ఆ దేవత తనను కరుణిస్తుంది. ఆ దేవత హృదయ ద్వారాలు తనకోసం ఎప్పటికీ తెరవబడే ఉంటాయి.

''సార్.... మళ్ళీ ఎప్పుడొస్తారు?''

''ఏమో చెప్పలేనురా—''

''అయితే తప్పకుండా వస్తానుసార్! మిమ్మల్ని వదలి ఉండలేనుసార్! నాకు ఎవరూ లేరు సార్....''

రావుగారు రంగడివైపు చూశారు. వాడి కళ్ళల్లో తను దిక్కులేని వాడయి పోతానేమోనన్న బెంగా. ఆందోళనా కనిపించాయి.

''అలాగే వద్దువుగానిలేరా రంగా.''

రంగడు ఉత్సాహంతో లోపలకు పరుగెట్టాడు. నాయరుని కాఫీ పట్టుకురమ్మని చెప్పడానికి.

రావుగారు టెలిఫోన్ దగ్గిరకు వెళ్ళి ఓ నంబరు 'డయల్' చేసి. రిసీవరు అందుకున్నారు.


''నేనండీ మూర్తిగారూ! భాస్కరరావుని.... రెండు నెలలు సెలవు పెట్టాను రేపు మెయిల్లో రాజమండ్రి వెళ్ళిపోతున్నాను.... మీరుకూడా రేపు మెయిల్లోనే కద వెడుతూంట....?''

'' .... ... .... ''

''హఠాత్తుగా సెలవు పెట్టానంటారా? అరుణమ్మ పెళ్ళంటే మా పాప గుర్తొచ్చింది. మీకు ఎప్పుడూ చెప్పని విషయమొకటుంది. ఇంతకాలమూ అరుణమ్మలా మా పాపని చూసుకున్నాను. నాకు అందమైన సంసారం ఉంది మూర్తిగారూ.... భార్యా. అరుణమ్మ వయసుదే ఓ కూతురూ ఉన్నారు. ఈ విధమయిన జీవితంతో విసుగెత్తిపోయాను. నాకు ప్రశాంతమయిన జీవితం కావాలి. మా వాళ్ళ దగ్గరకు వెళ్ళిపోతున్నాను....''

'' ... ... .... ''

''అరుణమ్మ పెళ్ళికి రమ్మని మీరు మళ్ళీ చెప్పాలికండీ? అన్నట్లు పెళ్ళికి నేనొక్కడ్నే కాదండోయ్ రావడం...మా ఆవిడ్నీ? పాపనూ తీసుకుని పెళ్ళి ఓ వారం రోజులుండగానే వస్తాను...మరిప్పటికి సెలవ్?....



గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

శ్యామలరావు ఇరకాటంలో పడ్డాడు. కుముదిని లేచి నిలబడింది. మంచం దగ్గరికి సమీపించింది. "వీరు. మా పెద నాన్నగారి బుగతగారి అబ్బాయి. శ్యామల రావుగారు." మొగుడితో చెప్పింది,

"ఎంతసేపయిందొచ్చి?" కంఠస్వరం భయంకరంగా, జుగుప్సాకరంగా వుంది. మర్యాదకోసం దండం పెట్టాడు శ్యామల రావ్. ఆ మర్యాద అతనికి తెలిసినట్టే లేదు,

"అతనికి నువ్వేలా తెలుసు?"

"సాహూతో చదువుకున్నారు." కంగారు పడింది,

"ఓహో! మరి సా...." దగ్గు అడ్డింది. గబగబా దగ్గేశాడు. తిరిగి అడి గాడు "మరి సాహూ లేదేం? ఇద్దరే కూచున్నారేం?"

"మీకు ఒంట్లో బాగాలేదని తెలిసి చూడాలని వచ్చానండీ సాహూ, నేను మంచి స్నేహితులం." చెప్పాడు శ్యామల రావే,

"అది సరే. మరి సాహూ లేదేం ఇక్కడ!"

పశువులాగా రంకెవెయ్యగానే శ్యామల రావుకి జుగుప్సతో ఒళ్ళు గగుర్పొడిచింది.

సీరియల్

"ఏదో పని మీద వెళ్ళాడు. నేను మిమ్మల్ని చూడాలని కూచున్నాను. వెళ తాను." లేవబోయాడు.

"అదేంవిటి, నేను లేవగానే ఉడాయిస్తున్నారేం?" కుముదినికి బాధతో, సిగ్గుతో ఒళ్లు చచ్చిపోయింది ఒక పరాయి మనిషి ఎదుట మొగుడి ప్రవర్తనకి. ఆమె ప్రాణాలు పోతున్నాయి.

"చూడాలనొచ్చాను. లేచారుగా? చూశాను. పోతున్నాను." అతకి సమాధానం చెప్పడం శ్యామలరావుకి ఇష్టం లేదు, గానీ కుముదినికి సంజాయిషీ అది. ఆమె బాధ పడకుండా వుండాలని మర్యాదగా జవాబిచ్చాడు.

"కూచో, కూచో" అజ్ఞాపించాడు. "ఏం చదువుకున్నావు?" అడిగాడు.

"బియ్యే పాసయ్యారు, ప్లీడరు పరీక్షకి చదవారు." చెప్పింది కుముదిని.

కుముదిని వైపు ఒకసారి చూశాడతను. తరవాత శ్యామలరావు వైపు తిరిగాడు "మళ్ళా చదువుకున్నవాడివి కూడాను." ఏం అనబోయాడోగానీ మరో మారు దగ్గు అడ్డింది. అలా మాటి మాటికీ అడ్డుతునే వుంటుంది.

చాటుగా శ్యామలరావుని చూసింది కుముదిని. అతను ఏం అనుకుంటున్నాడో అని కంగారుగా వుంది ఆమెకి.

శ్యామలరావు కూడా ఆమె వైపు చూశాడు. ఆమె పడుతూన్న ఇబ్బంది తనకి తెలుసును.

"ఏంవిటిలా మొహాలు చూసుకుంటారు? నువ్వు, నన్ను చూడ్డానికొచ్చానన్నావు గదయ్యా?" దగ్గుని మధ్యలో జయించి ప్రశ్నించాడు.

"మీ పేరేంవిటన్నారు?" సౌమ్యంగా అడిగాడు శ్యామల్రావ్.

"పాల్ చౌదరి: ఏం, ఏం?"

"మీరు ఇంతకాలం ఎక్కడుండేవారు?"

"సీలా బడిలో. సుదర్శన పట్నాయిక్ గారితో వుండే వాడ్ని. అతను చాలా పెద్ద మనిషి ఊళ్ళో వాళ్ళంతా నన్ను తన్నబోయారు. అతను చేరదీశారు. జబ్బుకి మందులు కూడా ఇప్పించారు. గానీ ఇదుగో, ఈ మనిషి ఏం చేస్తుందో చూడాలనిపించి. అతనితో చెప్పకుండా ఒచ్చేశా ఇక్కడికి." గడగడ చెప్పాడు.

ఊర్లో వాళ్ళంతా తన్న బోయారంటే అంతకుముందేదో మరోకథ వుందన్న మాట చౌదరికి. ఐనా తనకి అనవసరం.

"చూడండి. ఇలాంటప్పుడు మీరు మంచి విశ్రాంతి తీసుకోవాలి."

"అంటే ఇప్పుడు నన్ను వెంటనే నిద్రపొమ్మంటావు?" మధ్యలో అడిగాడు చౌదరి.

శ్యామలరావుకి ఏం జవాబు చెప్పడానికీ తోచలేదు. ఇతనితో ఎలా మాట్లాడాలి?

# జరిగిన కథ

శ్యామలరావు కృష్ణమోహన్ స్నేహితులు. లాస్టూడెంట్లు. శ్యామలరావు ఆశయంగొప్పది. కారణం తనతల్లి మూగది. ఆమెఅనేక బాధలకులోనై చనిపోయింది. మానసికంగా బాధపడే అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనే తన నిర్ణయాన్ని తెలుపుతాడు స్నేహితుడు మోహన్‌కు సెలవులకు వెళ్ళిపోతున్న రోజున మోహన్‌తల్లి కామాక్షమ్మ కొడుకు విషయంలో అమిత ప్రేమ చూపుతుంది. కానీ మోహన్ సరోజ వివాహ విషయంలో మాత్రం విముఖత కనబరిచింది. కారణం సరోజకు ఫిట్స్ జబ్బు. శ్యామలరావు స్నానానికి వెళ్ళినప్పుడు ఛాధరాణి విచిత్రంగా కలిసింది. స్నేహితుడు సాహూ శ్యామలరావు రాకను చూసి ఆనంద పడిపోయాడు. ఛాధరాణి భర్త తిరిగి వచ్చాడు. సరోజనికి వేరే పెళ్ళి సంబంధము గురించి సన్నాహాలు జరుగుతున్నాయి. శ్యామలరావు ఛాధరాణి భర్తను చూచివచ్చేందుకు సాహూ యింటికి వెళ్ళాడు.

---

"నన్ను నువ్వు చాలా ప్రశ్నలు వేశావు. ఇప్పుడు నాకు నువ్వు జవాబులు చెప్పు" దగ్గుతునే ఒక్క ప్రశ్న కూడా వేశాడు.

"నీకు కుముదిని ఎంత కాలం నుండీ తెలుసును?"

"ఏం?"

"ఏం కాదు. జవాబు చెప్పు. నేను ఎదురు ప్రశ్నలు వేశానా?"

"నాకు కుముదిని బాగానే తెలుసు." అబద్ధమాడితే మంచిదేమో అనిపించింది గానీ. కుముదిని ఏమనుకుంటుందో తన్ను గూర్చి అన్నస్వార్థంతో చెప్పాడు.

"నీకు బాగా తెలుసు. నాకూ మా కుముదిని బాగా తెలుసు. దాని సంగతి చాలా బాగా తెలుసు చూడు. నేను పిచ్చెత్తి ఊరొదిలి పోయిన్నాటి నుండీ ఇది ఇక్కడే వుంటుంది. అప్పటినుండీ నీకు తెలుసును కదూ?"

తనను వెళ్ళిపోనివ్వడం లేదు చౌదరి. మొండి కెత్తి వెళ్ళిపోతే, తరవాత కుముదినిని అతనెలా సాధిస్తాడో భయం వేసింది. శ్యామలరావుకి! ఓపికగా జవాబు చెప్పాడు.

"తెలీదు. నేను పట్నంలో చదువుకునే వాడ్ని. నిన్ననే వొచ్చాను. ఈ వాళ చూశాను."

"అబద్ధం! చాలా బాగా తెలుసునని ఇప్పుడిప్పుడే చెప్పావ్. ఇంత చదువు కున్నా ఇంకా అబద్ధాలాడడం రాదు నీకు"

"సరేగానీ, పాపం మీ అబ్బాయి కాలి పోయి చచ్చిపోయాడు గదూ? నాకుసాహూ చెప్పాడు." ఆతని స్వంత వ్యవహారాల్లోకి మళ్ళించినా ఆ ధోరణికొంచి తగ్గుముఖం పడుతుందేమోనని ఆశపడ్డాడు శ్యామలరావు.

"ఎవరు? మా అబ్బాయా? నాకొడుకా?" వెర్రిగాడిలాగా నవ్వాడు గోపాల చౌదరి. ఎందుకలా నవ్వుతున్నాడో ఆశ్చర్యం వేసింది శ్యామలరావుకి.

నవ్వు. నవ్వులోంచి దగ్గు, దగ్గు

లోంచి మళ్ళా నవ్వులో కొచ్చి "నా కొడుకేఁవిటి? కాలిపోవడమేంటి? చచ్చిపోవడమేంటి? నన్ను కుముదిని దగా చెయ్యాలనుకుందోయ్! గానీ పాపం దేవుడ్నిదగా చెయ్యలేకపోయింది. వాడ్ని కాల్చి పారేశాడు దేవుడు. ఆ కొడుకు నా కొడుకు కానేకాదయ్యా దేవుడా!" మళ్ళీ నవ్విన అతని కంఠంలోంచి నవ్వు వినిపిస్తోంది. కళ్ళలోంచి క్రౌర్యం కనిపిస్తోంది. ఛాద నివి మింగేసేట్టుగా చూస్తున్నాడు

"పాపిష్టిది! నన్ను మోసం చెయ్యాలనుకుంది. వాడు నా కొడుకు కాదని పుట్టినప్పట్నుండీ మొత్తుకుంటున్నాను' అప్పుడే చెప్పాను. ఏ కాలవలోనో విసిపాడేస్తానేమోర్రో అని విన్నదా?'రి కోపంలో కూడా దగ్గొస్తుందేమో! దగ్గాడు. ఈ మారు విపరీతంగా దగ్గాడు. కడుపులో పేగులు తెగిపోయి, గుండె బద్దలైపోయినట్టు దగ్గాడు. ఆలా దగ్గి దగ్గి సొమ్మసిల్లిపడి పోయాడు మంచం మీద కుముదిని అతని మీద దుప్పటి కప్పింది

## 9

బాబాయి మళ్ళీ ఎలక్షన్లకి నిలబడ్డాడు. ఎన్నిమార్లు డిపాజిట్ పోయినా వాడికి సిగ్గురావడంలేదు" కాఫీ చప్పరిస్తూ మోహన్‌తో చెప్పాడు రాజశేఖరం.

ఈ మధ్య కృష్ణమోహన్ కాస్త మెరుగ్గావున్నాడు. నలుగురితో సంభాషణలో పాల్గొంటున్నాడు. నలుగురిలో మామూలుగా మసలుతున్నాడు. కేవలం సరోజనితోనే పొద్దస్తమానం గడిపేయకుండా ఇంటికొస్తున్నాడు. 'చెస్' ఆడుతున్నాడు తండ్రితో! కాస్తకాస్తగా బుద్ధి తెచ్చుకుంటున్నాడనుకొంది కామాక్షమ్మ.

సరోజనికి ఇంకా నయంకాలేదు. కాస్త మెరుగ్గామాత్రంవుంది అది మరింత ఆశగొలిపింది మోహన్‌కి. ఇక పూర్తిగా నయమైపోతే తమ పెళ్ళి జరిగిపోతుంది. పెళ్ళి జరిగిపోతే హిస్టీరియా మొదలంటా కనిపించడం మానేస్తుంది. చిన్న 'పోజీబిలిటీని' చాలా గట్టి నిజంగా నమ్మేసే బలహీనత కష్టాల్లో ఎంత తెలివైన వాడికయినా తటస్థపడుతుందేమో! గడ్డిపోచలాంటి ఆశని కావిలించుకు వేళ్ళాడే నిస్సహాయుడు. నిజమే. నిస్సహాయుడే! తనకి సరోజని లేకపోతే జీవితమే లేదు.

"చూడు నీ మంత్రి గోవిందా!" ఆలోచనల్లో పడిపోయి ఆట మరచిపోయిన మోహన్ మంత్రిని. రాజశేఖరం చంపేశాడు. మోహన్ నవ్వుతూ మళ్ళీ ఆటలో పడ్డాడు.

"వాడికి కాస్త సాయంగా వుంటావు. వాళ్ళ ఊరు వెళ్ళకూడదూ?"

"నేనా? నేనెందుకు? నేనేం సాయం" ఉలికిపడ్డాడు మోహన్.

తనకి ఎలక్షన్లంటేనే అసహ్యం. కాలేజి ఎలకన్లలోకూడా తను ఏక్టివ్‌గా పాల్గొలేదు. ఒకమారు శ్యామలరావు



బలవంతంమీద జనరల్ సెక్రటరీగా పోటీ చేసినప్పుడు- తనకెవరూ పోటీయే లేకుండా ఎన్నికై పోయాడు. నెలతిరక్క ముందే కుర్రాళ్లు "కాలేజి తెరచి చాలా రోజులయిపోయింది. ఏం తోచడంలేదు. బోరుగావుంది మనం ఏదైనా సమ్మెచేస్తే బావుండు" నని తీర్మానించగానే రాజెత్తి పోయి సెక్రటరీ పోస్టుకి రాజీనామా ఇచ్చేశాడు తను!

"ఎలక్షను గదరా? కుర్రాళ్ళ అవసరం బోలెడంత. అతనెవరో మీ బాబాయికి పోటీగా నిలబడినాయన. ఆ ఊర్లో ఒక కాలేజి కమిటీకి చెయిర్మన్. అంటే ఆ కాలేజి కుర్రబలగమంతా అయుండే గదా? మరి బాబాయి ఒంటివాడై పోతాడు. మరే గూండా సరుకైనా కూడనియ్యడానికి నీలాంటి కుర్రాళ్ళు కావాలిగదా?'

"చెస్' ఆటకంటే ఈ ఆట ఎక్కువ గమ్మత్తుగా వుంది మోహన్‌కి. నవ్వాడు. "ఐతే బాబాయి పోటీ చేసినప్పుడంతా ఇదే తంతా?" ఆశ్చర్యపోయి అడిగాడు.

"ఆహా! విశేషంగా ఇదే! గానీ ఇంత చేసినా ఓడిపోతున్నాడు. పాపం చాలా దీనంగా ఉత్తరం రాశాడు చూడు" జేబులోంచి కవరుతీసి మోహన్ చేతికిచ్చాడు రాజశేఖరం.


నాలుగు పేజీల వుత్తరం.

ఆ వూరి రాజకీయ వాతావరణ మంతా ఆ వుత్తరంలో వుంది. అంత వివరణ చేసి. ఇబ్బందులు విప్పి చెప్పి "నీలు చూసుకొని మోహన్‌ని తప్పకా పంపించు నాకు చేతి సాయం చాలా అవసరం" అని ప్రాధేయ పడ్డాడు. విశ్వనాథం బాబాయి.

"ఎన్నాళ్ల పనుంటుంది?" బాబాయికి సాయం చెయ్యడం కంటే. ఈ ఎన్నికల ఆట చూడాలన్న కుతూహలం ఎక్కువగా కలిగింది కృష్ణమోహన్‌కి.

"మరో పదిహేను రోజుల్లో రానే వచ్చేస్తున్నాయిగా ఎలక్షన్సు?" యదాలాపంగా జవాబు చెప్పాడు రాజశేఖరం. అతనికి మనసులో మహాసంబరంగా వుంది. ఈ ఎలక్షన్ల వ్యవహారం అనుకోకుండా తటస్థ పడింది. సరోజనికి పెళ్ళి జరిపేయడానికి తొందర పడుతున్నారు. సీతాపతి, కాంతమ్మా? నీలకంఠానికి ఊదేసి వదిలిస్తే. ఆ ఉద్దండుడు ఏకంగా పెళ్ళి చూపులకే తీసుకొస్తున్నాడొక సంబంధాన్ని వాళ్లు చెప్పిన ముహూర్తానికే మరో వారం రోజులు కూడా గడువులేదు ఈ గండం ఎలా గడవాలి భగవంతుడా అనుకుంటూంటే విశ్వనాథం రాసిన ఉత్తరం చేతిలో పడింది. అదృష్టం కలిసొచ్చి మోహన్ ఆ వూరు వెళ్ళడానికి కూడా అంగీకరిస్తే నిరభ్యంతరంగా జరిగిపోతాయి పెళ్ళికబుర్లు నిశ్చయమై పోయిన తర్వాత మోహన్‌కి తెలిసినా ఇబ్బంది లేదు. అప్పటికి కొంత సర్దుకుంటాడు. నెమ్మది మీద నచ్చ జెప్పొచ్చును.

మోహన్ ఇంకా ఆలోచిస్తున్నాడు.




పదిహేను రోజులంటే ఫరవాలేదు. సరోజని కోలుకోవడానికి, ఎలాలేదన్నా కనీసమొక పదిహేను రోజులయినా పడుతుంది. అన్నాళ్ళూ తానిక్కడుండి చేసే దేమీ లేదు. అన్ని శ్రద్ధలూ తీసుకుంటున్నాడు మావయ్య. ఒక పక్క తన పెళ్ళి ఏర్పాట్లు కూడా జరిగి పోతున్నాయి. వీలకంతం ఇప్పటి కొక పదిమార్లు సీతాపతిని కలిసి వెళ్ళాడు ఊరెళ్ళి తిరిగి రాగానే తనకి పెళ్ళి జరిగి పోతుంది.

అంతవరకూ తనకి కాలక్షేప మౌతుంది

సరోజని ఆరోగ్యం పుంజు కుంటుంది

హనీమూన్ ఆగ్రా బయల్దేర బోయే నాటికి సరోజని బంతిలాగ తయారై పోవాలి.

“ఏం ఆలోచిస్తున్నావు?” అడిగాడు రాజశేఖరం.

“ఏం లేదు వెళతాను” అన్నాడు. గానీ కనీసం కన్నైనా తెరవకుండా మంచం మీదనే వుంది సరోజని అలా వదిలి వెళ్ళాలంటే మనసు గిలగిల్లాడింది. “సరోజని కాస్త తేరుకోగానే వెళతాను.” అన్నాడు.

ఆ మాటతో మళ్ళా రాజశేఖరం గుండెలో రాయిపడింది.

“తేరుకునే దాకా ఆగితే అవతల ఎలక్షన్లు ఆగుతాయా? వెళ్ళడమంటూ వుంటే వెంటనే నువ్వు బయల్దేరాలి. ఆలస్యంగా నువ్వు వెళ్ళినా ఒకటే, వెళ్ళక పోయినా ఒకటే!”

అది నిజమే! ఉత్తరంలో బాబాయి చాలా కంగారు పడుతున్నాడు త్వరగా వెళ్తే, అతను తృప్తి పడతాడు. పని జరుగుతుంది.

''వెళతాను'' అన్నాడు.

''వెళతాను కాదు. ఈ రోజే సాయంత్రమే బయల్దేరు నేను టెలిగ్రాం ఇస్తున్నాను. స్టేషనుకి రమ్మని కూడా'' పీలై నన్ని క్లచస్‌లో మోహన్‌ని ఇరికించే ప్రయత్నం చేశాడు. రాజశేఖరం.

''అలాగే'' అంటూ లేచి, మేడ మీది కెళ్ళాడు మోహన్. రాజశేఖరం చెస్‌బోర్డు సర్దేసి, టెలిగ్రాఫ్ ఫారమ్ తీసుకున్నాడు.

నీలకంఠ శాస్త్రితో సీతాపతి వచ్చాడు.

''మోహనేడీ?'' సీతాపతి అడిగాడు.

''ఇప్పుడే మేడమీది కెళ్ళాడు.''

సీతాపతి. నీలకంఠం కూర్చున్నారు సోఫాలో. నెమ్మదిగా మాటాడుకోసాగారు. ''మా విశ్వం ఎలక్షన్లలో సాయానికి మోహన్‌ని పంపమని రాశాడు బావా!'' అని ఉత్తరం సీతాపతికి చూపించి. ''వెళ్ళడానికి మోహన్ కూడా ఒప్పుకున్నాడు!'' చెప్పాడు రాజశేఖరం.

''ఒప్పు కున్నాడా?'' చాలా సంబర పడ్డాడు సీతాపతి.

''పదిహేను రోజుల్లో ఎలక్షను పూర్తి కాగానే వచ్చేస్తాడు. ఆ షరతు మీదనే బయలు దేరుతున్నాడు.''

''పదిహేను రోజులల్దాకా యెందుకు? మరో వారం రోజుల్లో పెళ్ళి వాళ్ళు ఒస్తున్నారని గదూ కబురు పెట్టారు?''

''మరేం. పదిహేను రోజులే గదు వుంటే. ఒచ్చే బహుళ పంచమికి ముహూర్తం పెట్టించేద్దాం. పెళ్ళి జరిపించేద్దాం.'' నీలకంఠంశాస్త్రి చెప్పాడు.

ఎంత అసహజమో. అసమంజసమో. అన్యాయమో చేస్తున్నట్టు సీతాపతికి కడుపు దేవేసినట్టయింది. పదిహేను రోజుల్లో హడావుడిగా. అల్లకల్లోలంగా పిల్ల పెళ్ళి జరపడమా ఎంత అన్యాయం! మహా వైభవంగా జరపదలుచుకున్న తనఒక్కగానొక్క కూతురు పెళ్ళి ఇలా దొంగతనంగా కంగారుగా జరిపేయ వలసొస్తుందని అనుకున్నాడాతను? కట్నం ఖర్చు కానీ వుండదు గనుక. ఘనంగా పెళ్ళి జరపడానికి సిద్ధం చేసుకున్న డబ్బు— ఇప్పుడు కట్నానికైనా చాలని దైన్యతతో బాధ పడవలసొస్తుందని కలగన్నాడా?

''ఇంత హుటాహుటి సంబంధాన్నెలా కనుగున్నారు మీరు?'' రాజశేఖరం నీలకంఠాన్ని అడిగాడు కాస్త ఆశ్చర్యపడి.

''అబ్బో! అదొక పెద్ద కథ అన్నగారూ.'' అతనికి అందరూ అన్నగార్లే. భోగం వాళ్ళకి అందరూ బావగార్లైనట్టు! ఎంచేతనంటే 'అన్నగారూ!' అని వరస పెట్టడంతో మరి పెళ్ళి కుదర్చ వలసిన వాళ్ళ పిల్లలు తనకి పిల్లల వరసొస్తారు గాదూ? అంతే కాదు. ఇంకో విచిత్ర మేంవిటంటే. ఈ అన్నగార్ల భార్యలందరూ

అతనికి అక్కగార్లూ. చెల్లెమ్మలూ కూడాను! వాళ్ళతో ప్రసంగించినప్పుడు కూడా పిల్లల పరంగా వరసలు తేడా రాకూడదు.

"అది నీ కూతురా? నా కూతురు అన్నగారూ! అమ్మా చెల్లమ్మా? నీ కూతుర్ని ఈ సంబంధానికి చేసుకోవడ మంటే, నా యింట్లో కోడరికానికి పంపడ మేనమ్మా!" అని ధారాళంగా భరోసా లివ్వడానికి ఈ వరసలు చాలా అవసరం అతనికి.

"జమీందారీ పద్దు. బాగా వున్నవాళ్లు. గొప్ప సాంప్రదాయం గల వాళ్ళు. ఆ యింటికి ఆడపెత్తనమాయిరి. చచ్చిపో యిన అన్న పెళ్ళాంమీద ఏవో కక్షలు. కావేషాలతో ఆ పెత్తందారిణి బతికున్న మేనల్లుడికి పెళ్ళి విషయంలో పెద్ద అన్యాయం చేసెయ్యాలని కుట్రపన్నింది. ఏ కుంటిదాన్నో, గుడ్డిదాన్నో తెచ్చి ఆ కుర్రాడికి కట్టబెట్టేసి- ఆ రకంగా అతని చచ్చిపోయిన తల్లిమీద పగ తీర్చుకోవా లని ఆ ఇల్లాలి పథకం. ఇంతకథ వుండ బట్టే మనకీ సంబంధం దఖలు పడింది గాని. లేకపోతే ఆ కుటుంబం సామాన్య మయిన కుటుంబంకాదు."

ఇంకా చెప్పుకు పోతున్నాడు నీల కంఠం. గానీ సీతాపతికి భయంవేసింది. కుట్రతో చేస్తున్న పెళ్ళి- కాస్తా జరిగాక ఎన్నిగండాలు ఎదుర్కోవాలో పిల్ల!

"మరికాస్త విదానంగా ప్రయత్నిస్తే మరో మంచి సంబంధం దొరక్కపో తుందా?" అనుకున్న సీతాపతి అనేశాడు కూడా!

"అదుగో అన్నగారూ! ఆ సందేహం మీకు వుండక్కర్లేదు. విదానంగా ప్రయ త్నించడం. అదేంవిటి! నేను తెలివి తక్కువగా సంబంధాలు నిశ్చయిస్తానా? మీకు సంబంధంకావాలి. అంతే! అయిదు నిమషాల్లో అమీ. తుమీ తేలిపోతుంది. ఇదిగో నా చిట్టా! పెళ్ళికెదిగిన. ఎదగ వలసిన పిల్లల మొత్తం జాబితా యిది. ఇంక విదానం గిదానం నైజాంతా

హాస్ స్టోరీ

- హిస్టరీ టీచర్ : కోహినూర్ వజ్రంకంటే మిక్కిలి పెద్దదైనదాన్ని మనం యింతవరకూ చూడలేదు.

స్టూడెంటు : నేను చూశానుసార్.

హి. టీ : ఎక్కడ ?

స్టూడెంట్ : నేను పేకాడుతున్నపుడు ఆనుముక్కలో.

మేరేజీ అని డిక్షనరీలో చూడాలంటేఎంత సేపు? విదానంగా కొన్నాళ్ళు ప్రయత్నిస్తే మేరేజికి మరొక అర్థం దొరుకుతుందా? ఇదిగో ఫలానాకృష్ణమోహన్‌కి సంబంధం కావాలి అంటే ఆదిగో ఫలానా మన ''

''సరేసరే!'' సోది ఆపుచేశాడు రాజశేఖరం

''నెమ్మదిగా మాటాడండి. అబ్బాయి వింటాడు.

''ఆదికాదు అన్నయ్యగారూ! నా చిట్టా ఎప్పుడూ తప్పదు. ఇది బ్రహ్మరాతలో 'ఎపెండిక్సు' అని చిట్టామీద ప్రమాణం చేసి చెప్పాడాయన.

''గట్నాలూ కానుకలవిషయం '' కదిపాడు రాజశేఖరం.

''ఔను మరి. అది వాళ్ళ దర్జాకి తగినట్టుగానే వుండాలి. ఆవిడేమీ ఖండితంగా చెప్పలేదుగానీ నేనే అనేశాను 'మీ పాయాకి తగ్గట్టు మేం వ్యవహరిస్తాం' అని. అనాలిగదా?'' ప్రశ్నించాడు నీలకంఠం.

''షాయా అంటే? జమీందార్లతో వియ్యం అంటున్నారు వాళ్ళకి కట్నాలు పొయ్యడం సామాన్యమైన విషయమా?'

'కాదనుకో అన్నగారూ. సామాన్య విషయం కదు. ఆడపిల్లల కట్నాలూ అక్కర్లేన్నట్టు కట్నాలూ కానుకలు మాటాయి. అందులోనూ అతగాడికి అరుగు ప్పవెళ్లే ళ్ళన్నారు మరి!'' వెనక్కి చేరబడ్డాడు 'ఆలోచించుకోండి' అన్నట్లు.

''ఆ సంగతి నేను చూసుకుంటానన్నయ్యా!'' అంది వెనుక విల్చుని అంతా వింటున్న కామాక్షి. ''కట్నాలూ కానుకలూ ఘనంగా యిద్దాం. సరోజని నా కూతురు. దానికి అత్తవారి వంక వేలెత్తి చూపించుకునే అవసరంలేకుండా దర్జాగా జరిపించుదాం పెళ్ళి. నువ్వు ఆ విషయమై బెంగెట్టుకోకు. సరోజనివి మా ఇంటి కోడలిగా చేసుకునే మంచి తనమూ. అదృష్టం ఇవి మాకు లేకపోయినాయిగానీ. మమ్మల్ని కప్పెట్టేసేంత డబ్బు మాత్రం మాకుంది బాధపడుతున్న కామాక్షి సీతాపతికి మాటఇచ్చింది రాజశేఖరంకూడా మనస్సులో అనుకుంటున్నదే అది

సీతాపతి మాటాడకుండా కూచున్నాడు.

మెట్లమీదనుండి నెమ్మదిగా మోహన్ దిగి. వీళ్ళని గమనించకుండా బయటకు వెళ్ళాడు

అటు తదేకంగా చూస్తున్న సీతాపతికి ఆపుకోకుండా కళ్లు చెమ్మగిల్లాయి

''ఛ! ఏంవిటిది?'' చెంగుతో అన్న కళ్లొత్తింది కామాక్షి. తలెత్తి చెల్లెలివైపు చూశాడు కామాక్షి కళ్ళనిండా నీళ్ళు.

(సశేషం)

# పతిత - అంటే ఎవరూ?

(గత సంచిక తరువాయి)

రోసీని గురించిన వివరాలు పూర్తిగా తెలుసుకోవాలన్న ఆత్రుత నాలో బయలుదేరింది మరునటిరోజు ఆమెపిల్లలు వచ్చే సమయానికి నాలుగు పళ్ళు దగ్గ రుంచుకొని తయారుగా వున్నాను మామూలు ప్రకారం రోసీతో పిల్లలు కూడా నా గదిలోకి వచ్చారు. ఆమెను గురించి ఆరాతీయాలని వున్నా ఆప్యా యతతో పిల్లలకు పళ్ళు అందించాను.కానీ ఆశ్చర్యం! వాళ్ళు అవి తీసుకునేందుకు నిరాకరించారు ఒక కట్టుబాటుతో వారు పెరిగే విధానానికి నేను సిగ్గుపడ్డాను రోసీ నా బాధ గ్రహించింది. ఆమె వారికి నచ్చ జెప్పిన తర్వాత పళ్ళు తీసుకున్నారు పిల్లలు.

"మీ పిల్లలా?" మెల్లిగా మాటల్లోకి దింపాను—ఆత్రుతను చంపుకోలేక.

"అవునండీ వీడు మా సుపుత్రుడు రామశర్మ.ఇది నా ముద్దుల కూతురు గౌరి" అంది.

మిస్టరీ మీద మీద మిస్టరీ! అర్థంకాక కళ్ళు తేలేశాను ఉండబట్టలేక అడిగే శాను

"పిల్లలకు మంచి ట్రైనింగ్ ఇచ్చారు కానీ నా చొరవకు అన్యదా భావించు కోకండేం మీ రేమో క్రిస్టియన్స్‌లా వున్నారు మీ పిల్లలనేమో శర్మ. గౌరి అని పేర్లు పెట్టారు. మీ మతం ఒప్పు కుంటుందా?"

రోసీ చిరునవ్వు నవ్వింది. "మీ రూహించింది నిజమే వాళ్ళ నాన్నగారి పేరు గోపీనాథశర్మ వాళ్ళ తాతగారిపేరు కృష్ణశర్మ. వారిది శుద్ధ శ్రోత్రీక వైదిక కుటుంబం. మా వాడు మాంచి జీనియస్ అవుతాడులెండి." కొడుకు తలనిము రుతూ ఆనందంగా అంది రోసీ

వర్ణాంతర వివాహాలు చేసుకొన్న వారితో యింతచనువుగా మాట్లాడటం ఇదే తొలిసారి! వాళ్ళను గురించిన వూహలు నాలో ఎప్పుడూ ఒకమూల దాగివున్నాయి. వాళ్ళు ఎలా వుంటారు? ఎలా సంసార జీవితం గడుపుతారు? జీవితాంతం సఖ్యంగా సంతోషంగా వుంటారా? చివరి దశలో విడిపోరా? ఇత్యాదులు.

రోసీ భర్తను గురించి పేరు ఊరు దగ్గరనుంచి తాత ముత్తాతల వరకు వివ రాలు అడిగాను.

ఆమె విసుక్కోకుండా జవాబు చెప్పింది తనది అనంతపూరు. భర్తది

ఆర్. మాధవీలత

ఏలూరు. ఆయన డాక్టరు. స్వంత ప్రాక్టీస్ పెట్టాలని వున్నారు. ఇంటి పేరు పిల్లల మర్రివారు.

రోసీ మాటలకు విస్తుపోయాను. "మాదీ ఏలూరే! చూశారా! గోపీనాధ్ కూడా ఎప్పుడూ ఈ విషయం చెప్పలేదు. మీ పెళ్ళయి ఎంత కాలమయిందీ?" అన్నాను.

ఏదో ఎవరికీ తెలియని రహస్యాన్ని నేను బయటకు లాగుతున్నట్లు బాధ పడింది రోసీ. "మా పెండ్లి ...ఆదే ఏడేళ్ళవుతోంది. మా బాబుకు ఆరో ఏడు. పాపకు అయిదు...." అతికష్టం మీద చెప్పి పిల్లలతో వెళ్ళిపోయింది. అంత బాధలో కూడా నమ్రత. అతిశాంతంఆమె మాటల్లో స్పష్టీకృతమైనాయి.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత నాలో రకరకాల ఆలోచనలు బయలుదేరాయి. గోపీనాధ్ తండ్రి కృష్ణ శర్మగారు పరమ నిష్ఠాగరిష్టుడు. అటువంటి వారు తనకొడుకు క్రిష్టియన్ అమ్మాయిని ప్రేమించాడనీ. వారి ప్రేమకు సమాధి కట్టకూడదనీ, రెండో కంటికి తెలియకుండా వారిద్దరికీ వివాహంచేసి. వారి మనసులను ఒకటి చేశాడంటే ఆయన ఎంత గొప్పవారూ! అంత ఛాందసుడు కూడా కొడుకుకోసం తన నిష్ఠను వదులుకున్నారంటే ఎంత గొప్పవారూ! ఎంత పూజ్యనీయులూ!!

రెండు రోజుల తర్వాత నన్నుచూచేందుకు వచ్చిన మా అమ్మతో యిదే మాట అన్నాను. రెండు రోజులనుంచి కొంచం దూరదూరంగా తప్పుకు తిరుగుతున్న రోసీని చూసి.

ఏదో కొత్తవార్త వింటున్నట్లు రోసీని నన్ను ఆశ్చర్యంగా చూసింది మా అమ్మ గారు. ఆమెదదోరకం మనస్తత్వం. ఉన్నది వున్నట్లు కుండ బ్రద్దలుకొట్టి చెపుతుంది.

"ఏమిటే పిచ్చిదానా. ఆ అమ్మాయి చెప్పే గోపీనాధ్ ఎవరో. మన గోపీకి పెండ్లయి నెలేగా అయిందీ! నీకూ కార్డు పంపారే! రాజమండ్రి దగ్గర ఎవరో అగ్రహారీకుల అమ్మాయిని చేసుకున్నాడు. యాభై వేల కట్నం యిచ్చారు. ఆస్పత్రి కూడా కట్టించి యిస్తారట. వాళ్ళకా అమ్మాయి ఒక్కగానొక్క కూతురు. ఏడెనిమిది లక్షల ఆస్థి వుంది. ఆదంతా మన గోపీకే వస్తుంది. చాలా అదృష్టవంతుడు. ఆ అమ్మాయి చెప్పేది ఏ గోపీనాధ్ విషయమో!! అయినా మన గోపీ ఎంత బుద్ధిమంతుడు. ఇటువంటి పని చేస్తాడా!" ఎంతోఆనందంగా గోపీని అభినందించిందామె.

తన భర్తను గురించి గొప్పగా చెబుతున్నప్పుడు రోసీ ముఖంలో ఆనందం, గర్వం తొంగిచూశాయి. కానీ ఆమెలో జీవంలేదు. మా సంభాషణ మాన్పడి వింటున్నదల్లా వున్నట్లుండి పిచ్చిదానిలా వెక్కి వెక్కి ఏడవటం ప్రారంభించింది. నేనెంత ఓదార్చినా వినలేదు. "ఇదెలా

షేంతవమండీ! నా గోపీ నాకు అన్యాయం చెయ్యడండీ! కాదు. ఇప్పటికి వారు ఊరు వెళ్ళి మూణ్ణెళ్లు అయింది. ఇన్ని రోజులు ఎప్పుడూ నన్ను వదలి వుండ లేదు. డిస్పెన్సరీ ఓపెన్ చెయ్యడంలో పడి హడావుడిగా వుండి ఉత్తరం రాయ లేదనుకున్నా. కానీ యింతఅన్యాయమా? నా జీవితం ఏం కావాలండీ! పిల్లల భవిష్యత్తు ఏమౌతుందో ఒక్కసారి ఆలోచించండీ!" ఒక్కటే ఏడుపు.

నేను ఏం చెప్పాలో అర్థంకాక సాటి స్త్రీ చెప్పగలిగిన పాత మాటలు నాలుగు చెప్పి ఓదార్చాను.

"నిజంగా ఆయన నాకుఅంతద్రోహం చేస్తాడంటారా?" నమ్మలేకపోతుందిరోసీ. గోపీని గురించి అంత గట్టి నమ్మకం వుందామెకు.

"నేను చెప్పేది నిజమేనమ్మా...." రోసీ బాధచూసి మా అమ్మకూడా కరిగిపోయింది. ఆమె కళ్ళు నీటికుండలవుతున్నాయి. ఇక్కడ కులం కాదు. సాటి స్త్రీ మానసిక ఘోష!

రోసీ ఒక్కక్షణం అక్కడ నిలుచోలేకపోయింది.

నాకు రాత్రంతా నిద్రపట్టలేదు. నా అనారోగ్యానికి నేను ఎక్కువ ఆలోచించకూడదు. టెంపరేచర్ ఎక్కువయింది. నిద్రలో రోసీని కలవరించాను. మగతలో కూడా రోసీ, ఆమె పిల్లలే కనిపించారు. ఏదో దుష్టశక్తి వాళ్ళను ఆహుతి తీసుకోబోతున్నట్లు కల వచ్చింది. నాకు తెలియకుండానే ఏడవసాగాను.

అంత జ్వరంలోనూ 'రోసీ' కావాలన్నాను నాకు ఇంజక్షన్ యిచ్చేందుకు వచ్చిన మరో సిస్టర్‌తో. ఆవిడ సి. ఎల్. మీద ఊరు వెళ్ళిందని సమాధానం యిచ్చిందామె.

రెండురోజులవరకూ రోసీ రాలేదు. నాలో నీరసం ఎక్కువవుతూంది ఆమెను గురించి ఆలోచించి ఆలోచించి.

మూడోరోజు గుమ్మంలో నిలుచుని వున్న రోసీని చూచి గతుక్కుమన్నాను. రోజా పుష్పం వాడిపోయినట్లుంది. ఏడ్చి ఏడ్చి ముఖం బాగా వాచిపోయి వుంది. కాదు. బలమైన చేతులు ఆమె ముఖం మీద విలయతాండవం చేశాయి. వ్రేళ్ళ గుర్తులు బాగా కన్పిస్తున్నాయి. రెండు రోజుల్లో రోసీ అందం పూర్తిగా దెబ్బ తిన్నది. నల్లగా మాడిపోయిందామె శరీరం.

"అక్కయ్యగారూ!" అంటూ వచ్చి నా కాళ్ళమీదపడి వెక్కి వెక్కి ఏడవసాగింది.

ఆమె వీపుమీద నల్లగా కమిలి వున్న వాతను చూచి అదిరిపడ్డాను. కొరడాదెబ్బ. జాకెట్ హుక్స్ విప్పి చూశాను. పాలరాతిమీద నల్లని త్రాచులావుంది. మెల్లగా చెయ్యివేసి నిమిరాను. "అమ్మా...." అంటూ బాధగా మూల్గింది.

"అక్కయ్యగారూ! ఎనిమిదేండ్లు నా సర్వస్వాన్నీ అర్పించి పూజించిన నా దేవుడు నాకు ప్రసాదించిన ప్రతిఫలం" అంది నా కాళ్ళను ఆమె కన్నీళ్ళతో తడుపుతూ. (సశేషం)

# సరాగమాల సినిమా
# పాటల పోటీ 5

## దీపావళికి రూ 1476-00 బహుమతులు

విశ్వజ్యోతి పిక్చర్స్ వారి **మాతృమూర్తి**

| | |
|---|---|
| ఎనిమిది బహుమతులు | 336-00 |

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌వారి **విచిత్రబంధం**

| | |
|---|---|
| పది బహుమతులు | 420-00 |
| అదనంగా రెండు నగదు బహుమతులు | 150-00 |

శ్రీ ఉమా ప్రొడక్షన్స్ వారి **కత్తుల రత్తయ్య**

| | |
|---|---|
| పది బహుమతులు | 420-00 |
| అదనంగా రెండు నగదు బహుమతులు | 150-00 |

## కొత్తనిబంధనలు గమనించి వ్రాయండి.

1. చిత్రాన్ని జాగ్రత్తగా చూచి పూర్తి చిత్రంపై మీ విమర్శ ఇన్ లాండ్ కవరులో ఒకే ప్రక్క వ్రాయలి ఇందులో చిత్రానికి సంబంధించినదే విషయమైనా వ్రాయవచ్చు అన్నిటి గూర్చి వ్రాయాలనే నియమం లేదు. చిత్రం కథ వ్రాయకూడదు


2. ఒక కవరులో ఒక సినిమా విమర్శే వుండాలి కవరు పైన సినిమా పేరు, దిగువ విలాసం ఇంగ్లీషులో, వ్రాయాలి, కవరు వెనుక మీ పూర్తి పేరు, విలాసం వ్రాయాలి

3. ఇన్ లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే కవరు ఒంటి పొరను ఉండగా అడ్రసు వ్రాసే చోటికి యెడమప్రక్క వుండే జాగాలో) మీరు యింతకు ముందు నేను నడిపిన యే యే పోటీలలో గెలుపొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి. ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూసుకో గలను

ముగింపు తేదీ డిసెంబరు అయిదు, ఆ నెల 14 వ తేదీకంతా బహుమతులు (రూ 42-00 లు చేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజేతల కంద గలవు. జనవరి సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

**V A K RANGA RAO**
1, PYCROFTS GARDENS
Madras - 600006

# ఈనెల విడుదలలు



దసరాకు కలకత్తాలో ఫాక్టరీ కొన్ని వారాలపాటు మూసివేస్తారు. ఆ ముందు పంపినవే అందినట్లు. మరి ఆరు వారాలవరకూ సరఫరా వుండదు. కాబట్టి కావాలనుకొన్నవాళ్ళు వెంటనే కొన్నవాళ్ళు అవటం మంచిది సుమతీ!

"కత్తుల రత్తయ్య" లో మూడు రికార్డులు వచ్చినవి. సినిమా చూస్తేగాని అందులో (BOEC 7294-95-96) యేవి బాగుంటాయో చెప్పలేం. అయితే చేసిన వాడు సత్యం చేయించుకొన్నవాడు దాసు కావటం వలన భేషైన ధణధణలు వుండ గలవని హామీ. తాజావార్త. అయిదు పాటలూ బాగున్నవని యిప్పుడే మా గంధర్వకర్ణుని ద్వారా తెలిసింది.

"ఊరికి ఉపకారి" లో మూడు వచ్చాయి. (BOEC 7284-85-99) అందులో మధ్యది చాలా బాగున్నది. "ఎంత మంచి వాడివిరా" (సుశీల) "ఏమయ్యో రామయ్యా" (సు-బాల) చక్కని పాటలు.

"అజన్మ బ్రహ్మచారి" లో వచ్చింది ఒక్కటే అయినా (BOEC 7300) రెండూ హుషారుతో ఉరకలువేస్తూఊరించే పాటలు. "చక్కని సీతమ్మా"(సు-బాల) టైటిల్ సాంగ్ (సు-బాల, పిఠాపురం, పుష్పలత) కోదండపాణికి రోమపోను వయసు తగ్గుతున్నది కాబోలు!

"వినాయక చవితి" లో అత్యంత ప్రజాదరణపొందిన "శుక్లాంబరధరం. వాతాపి. దినకరా" (ఇంకెవ్వరు) ఘంట సాల!) ఎస్. పి. లో (BOE 5360) కొత్తగా వచ్చినవి. అలానే 'మనుషులు మారాలి" లో "దూరపు సిందూరపు. పాపాయి నవ్వాలి"(BOEC 7257).

ఈ మధ్య విడుదలయిన పాటలన్నిటి లోకి నచ్చింది "ప్రజానాయకుడు" లో ఆఖరివిడుదలలో (BOEC 7297) ఉంది. "నువ్వే యేదోలా వున్నావు" ఆత్రేయ-మహాదేవన్ కలిపి అతిఅందమైన శృంగారానికి ఈ విధంగా రూపకల్పన చేస్తే దానికి సుశీల, బాలసుబ్రహ్మణ్యం ప్రాణ ప్రతిష్ఠ చేశారు.

నృత్యప్రియులకూ. కర్ణాటక సంగీత ప్రియులకూ ఎం. ఎల్. వసంతకుమారి సరికొత్త ఎల్. పి. (S/ESCX 6040) వినటం ఆపైన కొనటం తప్పనిసరి అవుతుంది. అన్నీ నాట్యగీతాలే. అలరిప్పు. జతిస్వరం, వర్ణం, అష్టపది జావళి. తిల్లాన వినటానికి కూడ అతి హాయిగా వున్నవి. దండాయుధ పాణీ పిళ్లై నృత్య దర్శకత్వం నెరపారు గావున అభ్యాస కులకు ఉపయోగకరం.

భౌ! మ్యావ్!

# సినిమా

## అన్నపూర్ణ ఆర్ట్స్
## 'విచిత్ర బంధం'

**నవ్వులాటకు అతనిని కవ్వించి కన్నీటి పాలైంది. ఆ కన్నీరు తుడిచి ఆమెను నవ్వించటమే అతని గెలుపయింది.**

తనకుజరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకొనేందుకు సంధ్య తన కాలేజ్ మేట్ అయిన మాధవ్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుంది. అతి చనువుగా అతనితో తిరిగింది. అతని ఇష్టమే తన యిష్టంగా ప్రతి విషయంలో కనబరచింది. కానీ, ఆమెలో పగకు స్థానంతప్ప ప్రేమకు తావులేదు. మాధవ్‌ను నలుగురిలో తాను అవమానించడమే ఆమె ధ్యేయం. నలుగురిలో తనను అవమానించినపుడు ఆమె ఏ విధంగా మానసిక క్షోభకు గురైందో ఆదేవిధంగా మనసు పోగొట్టుకున్నవాడిలా మాధవ్ తిరుగుతూ వుంటే చూచి ఆనందించాలని సంధ్య ధ్యేయం. ఆ ధ్యేయమే మాధవ్‌ను ప్రేమ సామ్రాజ్యపు మహోన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళింది. కానీ, ఉన్నట్లుండి నిబిడాంధకార లోయలోకి త్రోసి వేయబడ్డాడు మాధవ్- సంధ్య నిరాకరణతో. ఆమెలో చల్లారని పగను చూసి గిలగిల కొట్టుకున్నాడు. తన జీవితంలో వెలుగు చూపించుకోవాలనుకున్నాడు. తన జీవితం వెలుగులోకి రావాలంటే ఆ వెలుగును ప్రసాదించేది ఒక సంధ్య మాత్రమే: ఆమె తనకు చేరువయితేనే ఆ వెలుగు దొరుకుతుంది. ఎలా సాధ్యం?! అందుకే సంధ్యకు నచ్చచెప్పబోయి ఉద్రేకంలో ఆమెను బలాత్కరించాడు. ఆతర్వాతే తను



"విచిత్ర బంధం"లో వాణిశ్రీ.

చేసింది తప్పని తెలిసింది మాధవ్‌కు. క్షమార్పణలు చెప్పుకునేందుకు వెళ్ళిన మాధవ్‌కు విరాశ ఎదురయింది.

మరి ఆశ చిగురించేదెప్పుడు?

కవ్వించి కన్నీటిపాలైన సంధ్య జీవితంలో మాధవ్ నవ్వించే రోజువస్తుందా?

ఆమె అహంకారానికి అంతం ఎప్పుడు?

"జ్యోతి" మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడి పాఠకుల ఆదరాభిమానాలు పొందిన శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి "విజేత" నవలను చిత్రీకరించి "విచిత్ర బంధం" పేరుతో విడుదలైన సాంఘిక చిత్రం చూస్తే మీ అనుమానాలు తీరుతాయి.

ఈ చిత్రంలో మాధవ్‌గా అక్కినేని నాగేశ్వరరావు, సంధ్యగా వాణిశ్రీ నటించారు. ఇంకా ఎస్. వి. రంగారావు, గుమ్మడి, సూర్యకాంతం, అంజలీదేవి, పద్మనాభం, రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య, రాధాకుమారి, లీలారాణి మొదలగువారు నటీనటులు.


మాటలు: ఆచార్య ఆత్రేయ; సంగీతం కె. వి. మహదేవన్; కెమేరా సెల్వరాజ్; దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు నిర్వహించారు.

నిర్మాత: దుక్కిపాటి మధుసూధనరావు, బి.ఏ.

అన్నపూర్ణా ఫిలింస్ విడుదల.

## శ్రీ తాపి ధర్మారావు (తాతాజీ) 86 వ జయంతి

మద్రాసు ఆధునిక రచయితల సమాఖ్య వారు సెప్టెంబరు ముప్ఫయ్యో తారీఖున శ్రీ తాపి ధర్మారావుగారి 86 వ జయంతి సందర్భాన్ని పునస్కరించుకొని ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ ఆవరణలో కాన్మాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి మద్రాసు క్రిస్టియన్ కాలేజ్ తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ పి. ఆర్. పి. ఫ్రాన్సిస్ అధ్యక్షత వహించారు. డా॥ పి. వి. రాజమన్నార్,




మమత ప్రొడక్షన్స్ వారి "కాలం మారింది"లో గీతాంజలి, చంద్రమోహన్.

కొడవటిగంటి కుటుంబరావు. రాంభట్ల కృష్ణమూర్తి, గజ్జెల మల్లారెడ్డి తాతాజీ గారిని గురించి ఉపన్యసించారు. ప్రముఖ సినీ నిర్మాత శ్రీ యస్. భావన్నారాయణ గారు తాతాజీకి సన్మానం చేశారు. 'క్రాంతి గీతి' (అభ్యుదయగేయ సంకలనం) కృతి సమర్పించబడింది.

సభానంతరం కీ॥ శే॥ ఆత్మూరి వెన్నెశ్వరరావుగారు రచించిన 'కుసినగరం' నాటిక మద్రాసు ఏ. పి. యూత్ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించబడినది. దర్శకత్వం శ్రీ బీరం మస్తాన్‌రావు వహించారు. ఆ తర్వాత శ్రీ కూనం రచించిన 'లాస్ట్ జర్నీ' నాటికను గుంటూరు ఆర్. టి. ఆర్. సి. డ్రమెటిక్ అసోసియేషన్ వారు ప్రదర్శించారు. శ్రీ వి. రాము దర్శకత్వం వహించారు.

## మా ఇంటి వెలుగు

ధనము, పదవి వ్యామోహాలు ఎంతకైనా దారితీస్తాయి. మనిషిని పశువుగా మార్చి కలుపరాని గడ్డిని కూడా కరిపిస్తాయి. మోహన్ అతని సెక్రెటరీ కలిసి జమీందారీనే వశం చేసుకోవానికి ప్లాన్




"స్తుతమతియైన ఆంధ్రకవి ధూర్జటి పల్కులకేలగల్గెనో అతులిత మాధురీ మహిమ" అని శ్రీ కృష్ణ దేవరాయలు పొగడగా...."హా తెలిసెన్" అని అంటున్నట్టున్నారు తెనాలి రామకృష్ణ కవి. కళా వాహిని వారు విజయదశమి పర్వదినాన ఏర్పాటుచేసిన "భువన విజయము"లోని ఒక రసవత్తర సన్నివేశం.

---

చేసారు. జమీందారు కృష్ణను హతమార్చి రాజమ్మను స్వర్గానికంపి ఏకచ్ఛత్రాధి పత్యం వహించాలని చూచారు. తానొకటి తలిస్తే దైవమొకటి తలచింది. మతి చెలించిన అనుకొన్న కృష్ణ ఎస్టేటు వ్యవహారాలు చూడ్డానికి దిగుబడేరి వచ్చాడు. దానితో మోహన్ ఉగ్రుడై వచ్చినవాడు కృష్ణో! లేక ఇంకెవరేనా! అని సందేహించాడు.

పై సన్నివేశం శ్రీ మహేశ్వరీ మూవీస్ వారి మా ఇంటి వెలుగులోనిది. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని తుది మెరుగులు దిద్దుకుంటూంది. అతి త్వరలో పూర్ణాద్వారా విడుదల కాబో తుంది. ఇందులో కృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. అంజలీదేవి, వెన్నిరాడై నిర్మల, చంద్రకళ, హేమలత, రోజా రమణి రామ్మోహన్, నాగయ్య, సత్య నారాయణ, త్యాగరాజు సాక్షిరంగారావు, వల్లంనరసింహారావు, పెరుమాళ్ళు, బాల కృష్ణ, సి. హెచ్. కృష్ణమూర్తి మరియు



21-9-72 తేదీన విజయా గార్డెన్స్‌లో అమృతా ఫిలింస్ వారి "నేరము - శిక్ష" చిత్రం తాలూకు పాట రికార్డింగ్ ప్రారంభోత్సవము జరిగిన సందర్భంలో—నిర్మాత శ్రీ యం. బాలయ్యకు డైరక్టర్ శ్రీ కె. విశ్వనాథ్ పూలమాలను వేస్తున్నారు.

---

హాలం నటిస్తున్నారు.

రచన: పినిసెట్టి. సంగీతం: సత్యం ఛాయ: ప్రకాష్. కూర్పు: భక్తవత్సలం. నిర్మాత: పైడిమర్రి. దర్శకుడు: విజయ్.

దేవి లలితాంబ

యెందరో తల్లులైరి. మరి యెందరో
తండ్రులు భూమియందునన్.
యెందరో భర్తలైరి. సుతులెందరో
జీవికి జన్మలెన్నియో-
చక్కని దైవికమైన సందేశమిస్తూ, చిక్కని కథతో- భారీ ఎత్తున సెట్టింగులతో అశోక బ్రదర్స్ సమర్పణగా అభిరామి మూవీస్ వారు నిర్మిస్తున్న 'దేవీ లలితాంబ' చిత్ర నిర్మాణం పూర్తికా వచ్చింది.

"మా ఇలవేల్పు" వంటి మహత్తర చిత్రాన్ని నిర్మించిన అశోక్ బ్రదర్స్‌వారే ఈ చిత్రాన్ని నిర్మించడం- ఆ చిత్రంలో కథానాయికగా నటించిన శ్రీమతి కె.ఆర్. విజయ "లలితాంబ" పాత్రను అపూర్వ ప్రతిభావిశేషాలతో నటించడం- దిహుందా



“మరపురాని తల్లి”లో కృష్ణ, వాణిశ్రీ.

ప్రశంసనీయంగా ఉందని రషెస్ చూచిన వారంటున్నారు.

[illegible] ఎస్. వేణుగోపాల్ స్క్రీన్‌ప్లే, సంభాషణలను నెరపిన ఈ సినిమాకి [illegible] చిత్రానికి [illegible] సముద్రాల [illegible] కొన్ని పాటలు రాశారు. మరి కొన్ని పాటలు కె. జి. శర్మ [illegible] జి. కె. వెంకటేష్ స్వరకల్పన చేశారు. వి. ఎస్. రంగస్వామి సహాయ దర్శకత్వం నెరపిన ఈ చిత్రంలో కె. ఆర్. విజయ, జయ, చంద్రమోహన్, రాజ్ బాబు, విజయచంద్ర, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, ముక్కామల, ఛాయా దేవి, హేమలత, సబితా ప్రభృతులు నటించారు.

ఛాయ: పి. భాస్కరరావు, కళ: రామకుమార్, నృత్యం మాధవన్, కూర్పు పి. వి. నారాయణ, ప్రొడక్షన్ జయరామ్, ప్రెసెంటేషన్స్: గోపాల శ్రీరామా రావు.

అతి త్వరలోనే నవయుగ ఫిలింస్ ద్వారా ఈ చిత్రం విడుదల కానున్నది.

## భువన విజయము

విజయ దశమి నాడు (17-10-72) రాజా అన్నామలై హాలు మద్రాసు మహా నగరంలో ఉన్న తెలుగు వారితో నిండి



కె. సుబ్బారెడ్డి సమర్పించు పండరీ ఫిలిమ్స్ "తల్లి-కొడుకు" లో కృష్ణ, [illegible], వాణిశ్రీ। స్క్రీన్‌ప్లే దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి బి. ఏ.

---

పోయింది. వచ్చిన ఆహ్వానితులు అందరికి గంధ పుష్పాలతో స్వాగతం చెప్ప బడింది. దీని కంతటికీ కారణం ఆ సర్వ దినాన కళావాహిని. వారు సమర్పించిన సాహిత్య సాంస్కృతిక కార్యక్రమం (భువన విజయము) కారణం.

ఆనాటి రాయల యుగంలో జరిగిన అష్టదిగ్గజాల కవితా సభలు భువన విజయముగా పేరెన్నిక గాంచినవి. అవే దృశ్యాలు ఈనాడు కళ్ళకు కనపడేటట్లు ఏర్పాటు చేసిన కళావాహిని వారు ప్రశంసా పాత్రులు. అది చూపిన వారు ధన్యులు.

కృష్ణ దేవరాయలుగా, మహామంత్రి తిమ్మరుసుగా [illegible] వారి అష్ట దిగ్గజాలుగా [illegible] ప్రముఖ ప్రసిద్ధ ఆంధ్ర కవులను తీసుకొని వచ్చి భువన విజయము జరిపించడమే కాకుండా ఆయా వంటి పండిత శ్రేష్ఠులను [illegible] వారు సన్మానించిన [illegible]. మనకు కళావాహిని వారికి ధన్యవాదాలు చెప్పక తప్పదు. సుమారు మూడు గంటలపాటు జరిగిన ఈ కవితా గోష్ఠి, [illegible] సమసామాజికానికి [illegible] చమత్కార [illegible]

చూచి ఆనందించ గలిగిన అదృష్టం ఈ నగరంలోని తెలుగు వారికి కలిగినది.

ఈ కార్యక్రమమంతా ఆల్ ఇండియా రేడియో వారు రికార్డు చేసుకొన్నారు. ఇది స్వయముగా చూడలేక పోయిన వారి కొరకు ఇది కొద్ది కాలం తర్వాత ఆల్ ఇండియా వారు రిలే చేసెదరు.

## "మల్లమ్మ కథ"

యువకులు, ఉత్సాహవంతులు శ్రీ ఎల్. వి. భుజంగరావు సమర్పిస్తున్న ఆర్. ఎస్. మూవీస్‌వారి "మల్లమ్మకథ" చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల జరిగిన షూటింగ్‌లో 10 రీళ్ళు అయినవి.

ప్రసాద్ స్టూడియోస్‌లో భారీ ఎత్తున నిర్మించిన కైలాసం సెట్ ఈ చిత్రంలో కళాత్మకమైన మరో హైలైట్. ప్రఖ్యాత నృత్య దర్శకులు వెంపటి సత్యంకూర్చిన అద్భుత నాట్యభంగిమలతో శివతాండవం సన్నివేశం అపూర్వకంగా సెల్యూలాయిడ్‌పై మలచబడింది.

శివుడుగా బాలయ్య. పార్వతిగా లీలారాణి. నారదునిగా పద్మనాభంలతో కొన్ని దృశ్యాల చిత్రీకరణ జరిగింది.

సారదా స్టూడియోస్‌లో రెండు రోజుల పాటు జరిగిన షూటింగ్‌లో హేమారెడ్డి ఇంటిసెట్‌లో నాగయ్య, శారద, కృష్ణ, హేమలత, రాధాకుమారి మొదలగువారితో కొన్ని కుటుంబ సన్నివేశాలను చిత్రీకరించారు.

ప్రకృతి అందాలకు ఆలవాలమైన

---

## జ్యోతి సరాగమాల (3) పోటీ విజేతలు

"నిజం నిరూపిస్తా" 1. కుమారి పద్మజ పిఠాపురం 2. కె. పెంచలయ్య శెట్టి. పెంచలగిరి టౌన్ 3. ఎమ్. గౌరి కుమారి. [illegible] 4. ఎమ్. షణ్ముగం విద్యానగర్ 5. కె. ఎస్. కృష్ణమూర్తి. అనంతపురం 6. జి. ప్రభాకర శాస్త్రి. విశాఖపట్నం.

"[illegible] అమ్మాయిగారు" 1. ఎ. [illegible] మదనపల్లె. 2. ఎస్. కైలాసయ్య. [illegible] 3. డి. సుబ్బారావు. హైదరాబాదు 4. ఎమ్. ప్రసాద్, రేపూడి 5. ఎమ్. ప్రభాకరరావు శ్రీకాకుళం. 6. వి. ఆర్. కౌండిన్య. పిఠాపురం.

"కన్నతల్లి" రూ 100-00 జి. చంద్రమౌళి, కావలి. రూ 50-00 శ్రీమతి కె. ఎస్. శకుంతల. అనంతపురం 1. ఆర్. వేణప్ప. కమ్మూరు 2. టి. నరసింహం నెల్లూరు 3. ఎమ్. సూర్యరాజు. సికింద్రాబాదు 4. కుమారి ఎస్. ప్రసూన. గుడివాడ 5. హెచ్. రంగప్ప. తిరుపతి 6. జి. నాగలింగానారి. తెనాలి.

ఇంకా పాఠకులు నిబంధనలు పూర్తిగా గ్రాహించడం లేదని చెప్పటానికి చింతిస్తున్నాను ఈ సారి అన్ని కొత్త నిబంధనలు. పోటీ పత్రం పోస్టు చేసే ముందు అన్ని పాటించామా లేదా అని మరొకమారు చూసుకొనండి. భైషైన బహుమతులు గెల్చుకొనండి.